RNI No. APTEL/2003/12253

# భావవీణ

కళలు, సాహిత్య సాంస్కృతిక భాషాధ్యయన పత్రిక

# BHAVA VEENA

Journal of Arts, Literary, Culture & Language Study

ज्ञान-विज्ञान विमुक्तये
UGC
University Grants Commission
UGC Care List Group - 1
Journal Sl. No 34 under
Arts and Humanities
Category

Vol : 19 Issue No. 11(1) Monthly November 2022 ISSN No. : 2456-4702 Rs. : 15/-



## ఆచార్య యస్. గంగప్ప




మాతెలుగు తల్లికి మల్లెపూదండ - మాకన్న తల్లికి మంగళారతులు

# BHAVA VEENA (భావ వీణ)

Journal of Arts, Literary, Culture & Language Study

(కళలు - సాహిత్య-సాంస్కృతిక భాషాధ్యయన పత్రిక)

Editor : Kolla Sri Krishnarao
E-mail : parisodhanatelugu@gmail.com

7989781963,
9490847482.
Rohini Towers,
2/11 Brodipet,
GUNTUR-2.

**Vol. 19 - Issue. 11 (1) - November 2022 - ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253 - Rs. : 15/-**



**EDITORIAL BOARD**

*Chief Editor*

**Dr. PITTA SANTHI**

***M.A.(Tel), M.Sc(Psy).,M.Ed.,M.Phil(Edu), Ph.D.,***

**C/o. Dr. Busi Venkataswamy**

Holy Homes Apartment, Postal colony ,
4 Th Line,- 522 002, Guntur Dist., A.P. Cell no : 7386529274, 7989781963.

**ADVISORY COMMITTEE**

1. **Prof. G. Yohan Babu,** M.A., PhD.
Dept. of Telugu,
Andhra University, Visakhapatnam.
2. **Prof. K. Madhu Jyothi,** M.A., PhD.
Dept. of Telugu,
Sri Padmavathi Mahila University,Tirupathi.
3. **Prof. C. Srirama Chandra Murthy,** M.A., PhD.
Dept. of Telugu, Faculty of Arts,
Benaras Hindu University, Varanasi, Utter Pradesh.
4. **Dr. Busi Venkataswamy,** M.A. (Tel)., M.A (San)., M.A (Ling)., PhD.
Associate Professor, Dept. of Telugu &
Chairman, BOS Philothrophy& Religion Studies,
Andhra University, Visakhapatnam.
5. **Dr. Thottempudi Sree Ganesh,** M.A., M.Phil (Computational Linguistics) Ph.D
Research Scientist, Centre for Applied Linguistics and Transalation Studies, Universityof Heidelberg, Germany.
6. **Prof. Darla Venkateswara Rao,** M.A., M.Phil., Ph.D.
HOD, Dept. of Telugu,
Hyderabad Central University, Hyderabad, Telangana.
7. **Prof. T. Ramaprasad Reddy**
Dean, Faculty of Arts & Education,
Yogi Vemana University Kadapa, Andhra Pradesh.
8. **Dr. T. Swaruparani,** M.Sc., M.Ed., M.Phil., Ph.D.
Principal,
St Joseph's College of Education for Women,
Sambasivapet, Guntur, Andhra Pradesh.

**ASSOCIATE EDITORS**

1. **Dr. N. R. SADASIVA REDDY**, M.A.,M.Phil,PhD.
Associate Professor,
Dept. of Telugu & Comparative Literature,
Sri Krishna Deva Raya University,
Ananthapuram, Andhra Pradesh.
2. **Prof. V.SANKARA RAO**, M.A.,M.A.,M.Phil,PhD.
HOD, Dept. of Telugu,
Madras University,
CHENNAI, Tamilnadu.
3. **Dr. D. SESHUBABU**, M.A.,M.Phil,PhD.
Associate Professor, Dept.of Hindi,
Moulana Azad National Urdu University,
HYDERABAD, Telangana.
4. **Dr. K. Lavanya,** M.A., M.Phil., PhD.
HOD, Dept. of Telugu
Telangana University, Dichpally,
Nizamabad, Telangana.

5. Prof. **N.V. KRISHNA RAO,** M.A.,M.Phil,PhD.
Dept. of Telugu & O.L.,
Acharya Nagarjuna University,
Nagarjuna Nagar, Guntur District.

6. **Prof. A. JYOTHI,** M.A.,M.Phil,PhD.
Dept. of Telugu,
Kakatiya University, Warangal District.
Telangana.

7. **Dr. J. VENKATA RAMANA,** M.A.,M.Phil,PhD.
Associate Professor, Dept.of Modern Indian Languages,
Madhurai Kamaraj University, Madhurai,
Tamilnadu.

8. **Dr. N. Eswar Reddy,** M.A., PhD.
Associate Professor, Dept. of Telugu,
Yogi Vemana University, Kadapa.

9. **Prof. P. R. Harinadh,** M.A., M.Ed., M.Phil,PhD.
Dept. of Telugu,
Regional Institute of Education (NCRT)
Manasa Gangothri, Mysore, Karnataka.

10. **Dr. B. Tirupathi,** M.A., PhD.
Associate Professor, Dept. of Telugu,
University of Hyderabad, Gachibowli - 46.
Hyderabad. Telangana.

11. **Dr. T.SATYANARAYANA,** M.A.,M.Phil,PhD.
Asst.Professor, Dept. of Telugu,
Adikavi Nannaya University,
RAJAMUNDRY, East Godavari, A.P.

12. **Mr. D.ESWARA RAO,** M.A.,
Principal,
P.A.S.College, PEDANANDIPADU-522 235,
Guntur, A.P.

13. **Dr. P. VIJAYA KUMAR**, M.A.,M.Phil,PhD.
Vice Principal,
Govt. Degree College, Yemmiganuru.

14. **Dr. K. RAVI**, M.A., M.Phil,PhD.
HOD, Dept. of Telugu,
Govt. Degree College, Narayanapuram.

15. **Dr. Kakani Sudhakar,** M.A., M.Phil., PhD.
Dept. of Telugu,
Govt. Arts College, Rajahmundry.

16. **Dr. P. Srinivasa Rao,** M.A., M.Phil., PhD.
Guest Faculty, Dept. of Telugu,
Potti Sriramulu University, Bommuru.

17. **Dr. Ch. Praveen Kumar,** M.A., M.Phil., PhD.
PDF Scholar, Dept. of Telugu,
Kakatiya University, Warangal.

18. **Dr. N. Rambabu,** M.A., M.Phil., PhD.
Project Senior Fellow, Dept. of Classical
Literature, Nellore.

19. **Dr. G. Sailamma,** M.A., M.Phil., PhD.
Editorial Assistat,
Centre for Publications Dravidian University,
Kuppam, Chittor Dist.

20. **Dr. M. Sangeetha Rao,** M.A., M.Phil., PhD.
Guest Faculty, Dept. of Telugu,
Central University of Andhra Pradesh,
Ananthapuram District. A.P.

21. **Dr. M. Prasad,** M.A., M.A. (San)., PhD. Diploma in Maliyalam.
School Assistant (Telugu)
Govt. High School,
Rapuru, SPSR Nellore.

22. **Dr. Mark Poloneyes,** M.A., M.Phil., PhD.
Principal & HOD,
P.G. Centre, Gadwal,
Palamuru University, Mahabobnagar, Telangana.

**LEGALADVISER**

**Dr. A. GURAVAIAH**, ***M.A., L.L.M., PhD.,***
Principal & Research Guide, Dept., of Law, A. C. Law College, GUNTUR - 522 002, A.P.

**DTP & PRINTING**

**TENALI PRAKASH**, G.L.S. GRAPHICS, LEMALLE, Guntur. 94 94 660 509.

గమనిక : రచయితల అభిప్రాయములతో సంపాదక వర్గమునకు సంబంధం లేదు - **ఎడిటర్.**

Edited, Printed, Published and owned by Kolla Srikrishna Rao, Rohini Towers, 2/11 Brodipet, GUNTUR - 522 002. Andhra Pradesh. Cell : 7386529274, 7989781963.
E-mail : parisodhanatelugu@gmail.com.Printed at : GLS Enterprises, Kavitha Nagar, Guntur - 522 002. Ph. 94 94 660 509.

# ఆచార్య ఎస్. గంగప్ప

శతాధిక గ్రంథకర్త, నిత్య సాహిత్య కృషీవలుడు, సాహితీ పరిశోధకుడు, బహు గ్రంథకర్త ఆచార్య ఎస్. గంగప్ప. వీరు వృత్తిరీత్యా అధ్యాపకులైన ప్రవృత్తి రీత్యాసాహిత్యాభిలాషి. మరుగున పడిపోతున్న నాటక సాహిత్యానికి, జానపద గేయ సాహిత్యానికి విశేషంగా కృషి చేసి, భావి తరాలవారికి వాటి అమృత ఫలాలను అందించారు.

ఎస్. గంగప్ప 1936 సంవత్సరం నవంబర్ 8న అనంతపురం జిల్లా పెనుకొండ తాలూకా నల్లగొండ్రాయనిపల్లి గ్రామంలో వెంకటప్ప, కృష్ణమ్మ దంపతులకు జన్మించారు. వీరి విద్యాభ్యాసం స్వగ్రామంలోనే సాగింది. అనంతపురం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో బి.ఎ. ఆనర్స్, ఆంధ్ర విశ్వకళాపరిషత్‌లో ఎం.ఎ. తెలుగును పూర్తిచేశారు. వీరికి ఎంతో ఇష్టమైన నాటక సాహిత్యాన్నే తన పరిశోధనాంశంగా ఎంచుకుని "కోలాచలం శ్రీనివాసరావు నాటక సాహిత్యం సమాలోచనము" అనే అంశంపై పిహెచ్.డి.ని చేశారు. ఆంధ్రోపన్యాసకులుగా అనేక కళాశాలలో బాధ్యతలు నిర్వర్తించారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఆంధ్రోపన్యాసకుడిగా, రీడర్‌గా, ప్రొఫెసర్‌గాను, తెలుగు ప్రాచ్య భాషా సంఘం అధ్యక్షుడిగాను, స్నాతకోత్తరవిద్య పాఠ్య నిర్ణాయక సంఘం అధ్యక్షుడిగా, శాఖాధ్యక్షులుగా ఉన్నత పదమలను నిర్వర్తిస్తూ 1996 సంవత్సరంలో పదవీ విరమణ చేశారు.

వృత్తిరీత్యా అధ్యాపకులైన నిరంతరం కళాశాలకే పరిమితమవ్వకుండా తెలుగు సాహితీ క్షేత్రాన్ని తన రచనలతో సుసంపన్నం చేశారు. జానపద గేయ సాహిత్యాన్ని సేకరించి గ్రంథస్తం చేసిన మహనీయుడు. అనేక పత్రికలలో వివిధ సాహిత్య అంశాలపై వ్యాసాలను ప్రచురించాడు. దాదాపు 100కు పైగా గ్రంథాలను వ్రాసి ప్రచురించారు. వీరి రచనలలో తెలుగు పద కవిత, సాహిత్య సమాలోచన, తెలుగుదేశపు జానపద గీతాలు, జానపద గేయ రామాయణము, జాతికి ప్రతిబింబం జానపద సాహిత్యం, విశ్వనాథవారి వేయి పడగలు - విశేషణాత్మక విమర్శ, విశ్వనాథ వారి నాటకాలు, విశ్లేషణ, పదకవితా పితామహుడు, నవోదయం, పగటి వేషాలు, ప్రసంగ సాహితి మొదలగు వీరి ప్రసిద్ధ రచనలు. వీరి రచనలపై అనేకమంది పరిశ్ధోధకులు పరిశోధనలు చేసి ఎమ్.ఫిల్., పిహెచ్.డి పట్టాలందుకున్నారు. వీరి సాహిత్య సేవకుగాను ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ అవార్డు, కేంద్ర సాహిత్య ప్రభుత్వ సాంస్కృతిక అవార్డు, కేంద్ర సాహిత్య ప్రభుత్వ సాంస్కృతిక వ్యవహారాల మంత్రిత్వశాఖ సీనియర్ ఫెలోషిప్, తెలుగు విశ్వవిద్యాలయం ఉత్తమ పరిశోదన పురస్కారం, హంస పురస్కారం మొదలగు గౌరవ సత్కారాలను, పురస్కారాలను అందుకున్నారు. అనునిత్యం తెలుగు సాహిత్యానికి సేవచేస్తూ 07-10-2022న పరమపదించారు.

- సంపాదకవర్గం

BHAVAVEENA
Vol. 19, Issue. 11(1), November 2022
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావ వీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

# Contents (విషయ సూచిక)


| | | | |
|---|---|---|---|
| 1. | బోయ జంగయ్య కథల్లో స్త్రీ - చైతన్యం | - బొమ్మెర సతీష్ | 6 |
| 2. | తూర్పుగోదావరి జిల్లాలో భావ కవిత్వపు జిలుగులు | - డా॥. ఎం. హరికృష్ణ &<br>- కె.సి.హెచ్. అప్పారావు | 11 |
| 3. | ఆవంత్స సోమసుందర్ విమర్శ దర్శనం | - డా॥. బోయిన్‌పల్లి ప్రభాకర్ | 15 |
| 4. | కొలకలూరి ఇనాక్ గారి నవలలు - స్త్రీ చైతన్యం | - డా॥. కె. చెన్నకేశవరెడ్డి | 24 |
| 5. | గీతాంజలి గేయం - తెలుగు అనువాదాలు | - డా॥. ఇసరం శ్రీనివాస్ | 27 |
| 6. | పోరాట వీరుడు ఓరుగల్లు అభిమన్యుడు | - గునుగుంట్ల శైలజ | 29 |
| 7. | బంజరాల వివాహ వ్యవస్థ - ఆచార సంప్రదాయాలు | - డా॥. కరంటోటి అరుణా బాయి | 32 |
| 8. | అంటరాని వసంతం నవల - దళిత జీవన చిత్రణ | - డా॥. లోపింటి గిరీష్ కుమార్ | 38 |
| 9. | తెలుగు ప్రాంతాలలో జాతీయ చైతన్యంలో పత్రికల పాత్ర | - డా॥. జి. తిరుమల వాసుదేవరావు | 41 |
| 10. | రాళ్ళపల్లి వారి 'తారాదేవి' - రచనా శిల్పం | - కురుబ సంగాలు | 44 |
| 11. | నిత్య సాహిత్య కృషీవలుడు ఆచార్య సిమ్మన్న | - పొదిలాపు గోపాలనాయుడు | 48 |
| 12. | రావిశాస్త్రి ఇంటర్వ్యూలు - అంతరంగ చిత్రణ | - ఆచార్య ఏటూరు జ్యోతి | 51 |
| 13. | పల్లె బతుకుల నిలువెత్తు సంతకం కె.వి. నరేందర్ 'ఊరు' కథలు | - తాడూరి రవీందర్ | 57 |
| 14. | "శత్రువుతో ప్రయాణం" కవిత్వం - వస్తుస్వభావ చిత్రణ | - తుళ్ళూరు రవి | 62 |
| 15. | Bhakti Radicals in Telugu Region | - Dr. Chandraiah Gopani | 67 |
| 16. | Trade and Commerce in South India with Special Reference to Asaf Jahis (A.D. 1794-1948) | - Dr. M. Srinivasa Rao | 75 |
| 17. | Understanding Ego-centric and Altruistic Marital Attitudes inO. Henry's"The Gift of Magi" and Naveen's "Paradise Lost" | - Dr. Siva Nagaiah Bolleddu &<br>- Dr. Kola Aravind Mudhiraj | 79 |
| 18. | Multilingualism in our Classrooms : A Boon or Bane | - Dr. Sabavath Ravi | 85 |
| 19. | Society and Musical System in Medieval India : A Study | - Dr. Surepalli Venkataratnam | 88 |
| 20. | Kandukuri Veerasalingam : - A Man for Woman's Cause Medieval India with Special Reference to Assam | - Archana S &<br>- S. Jeevanandam | 96 |

| | | | |
|---|---|---|---|
| 21. | Relationship of Attitude towards English, Intelligence and Socio-Economic Status with Achievement in English among minority students at the senior secondary level. | - Dr. Firoz Ahmad | 105 |
| 22. | From feuds to filthiness: Colonial perception of tribal health in Northeast India | - Jangkhomang Guite | 115 |
| 23. | Kalipatanam Rama Rao's *Yagnam*: A Representative Fiction of Humanity | - Rajni Kanwar | 127 |
| 24. | Role of Tribal Unsung heroesin India's Freedom Struggle Movements | - Dr. Ramesh M & - Prof. M.T.V. Nagaraju | 133 |
| 25. | The European Financiers and the Portuguese Indian Endeavour | - Sujamol Joseph & - Dr. James John | 141 |
| 26. | Law Journals in the Telugu Language in Madras Presidency during Colonial Period | - Dr. Seelam Srinivasa Rao & - Dr. Doneti Sivaji | 149 |

# బోయ జంగయ్య కథల్లో స్త్రీ - చైతన్యం

- బొమ్మెర సతీష్, పరిశోధక విద్యార్థి, కాకతీయ విశ్వవిద్యాలయం.

తెలుగు సాహిత్యంలో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని ఏర్పరుచుకుని దళిత, గిరిజన, అట్టడుగు ఉత్పత్తి కులాల జీవితాల వెనకబాటు తనాన్ని, వాళ్ళ పట్ల ఆదిపత్య సమాజం అవలంబించే వివక్ష ధోరణిని, ఆ వివక్షకు ఆధారభూతమైన వర్ణవ్యవస్థను, ఈ సమాజాల్లో ఉండే మూడత్వాన్ని మరీ ముఖ్యంగా స్త్రీ సమస్యలను, స్త్రీలలో ఉన్న ప్రశ్నించే తత్వాన్ని. తిరుగుబాటు తత్వాన్ని అనేక రచనల్లో చిత్రించిన రచయిత బోయ జంగయ్య.

అట్టడుగు వర్గాల యథార్థ జీవితాలను, దళిత, గిరిజన మహిళా జీవితాలను వస్తువులుగా చేసుకుని తన కవితల్లో, కథల్లో, నవలల్లో, నాటకాల్లో ప్రతిబింబించే వారు. ప్రధానంగా తన కథల ద్వారా ఆదిపత్య వర్గాలు చేసే అన్యాయాలను, అత్యాచారాలను, అణచివేత ధోరణులను కళ్ళకు కట్టే విధంగా చూపించేవారు. తన ప్రతి కథలోనూ ప్రజలలో వచ్చే మార్పులను, ప్రశించే తీరును, వాళ్ళలో నిత్యం పురుడు పోసుకుంటున్న సామాజిక, ఆర్థిక, రాజకీయ మరియు సాంస్కృతిక చైతన్యాన్ని ఎంతో స్ఫూర్తి వంతంగా చెప్పేవారు.

1942లో ఎల్లమ్మ, ఎల్లయ్య దంపతులకు జన్మించిన బోయ జంగయ్య జీవితం అంతా కూడా పేదరికం, అస్పృశ్యత, అవమానాల మధ్య గడిచింది. కుటుంబం లోని పేదరికం కారణంగా చిన్నతనంలో ఒక పక్క చదువు, మరో పక్క కూలి పనులకు వెళ్ళేవాడు. ఒక వైపు సామాజిక వివక్ష మరో వైపు కుటుంబ సమస్యలు, ఆర్థిక సమస్యలు లాంటి అనేక అవరోధాలు దాటుకుని ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి డిగ్రీ పూర్తి చేశారు.

బోయ జంగయ్య పదవ తరగతిలోనే 'కష్టాలు-సుఖాలు' అనే నాటకం రాసి పాఠశాల వార్షికోత్సవంలో ప్రదర్శించిన సందర్భంగా పొందిన ప్రశంసలే రచయితగా మారాడానికి, దాదాపు 100 కథలు రాయడానికి స్ఫూర్తిని కలిగించాయి అని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదు.

ఇప్పటి వరకు మూడు నవలలు, నాలుగు కవిత సంపుటిలు రాసిన బోయ జంగయ్య గారి సాహితి ప్రస్థానం "జీవితపు మలుపులు" కథతో మొదలైంది. ఆ తర్వతా తెలుగు సాహిత్యంలో ప్రముఖ కథకుడిగా ఎదిగి దాదాపు 14 కథా సంపుటాలు వెలువరించారు. అందులో 1.లోకం, 2.గొర్రెలు, 3.ఎచ్చరిక, 4.దున్న, 5.రంగులు, 6.చీమలు, 7.తెలంగాణ వెతలు, 8.బోజ కథలు, 9.బొమ్మలు, 10.ఉప్పనీరు, 11.ఇప్పపూలు, 12.ఆమె, 13.అడవి పూలు, 14.బొగ్గులు మొదలగునవి.

డా. సరస్వతి అభిప్రాయం ప్రకారం "బోయ జంగయ్య గారి కథల్లో అజ్ఞానం, అనాగరికత, సంప్రదాయాల మాటున నలిగిపోతున్న బ్రతుకులనే చిత్రించారు. ఆయన కథల్లో వర్ణవ్యవస్థ కింద చితికిపోయిన దళిత వర్గాలే కన్పిస్తాయి అణగారిన అట్టడుగు వర్గ జనం, దగాపడిన జాతుల దీనగాథలు, వీరి కథల్లో దర్శనమిస్తాయి."

బి. ఎస్ రాములు గారు బోయ జంగయ్య గారి కథల గురించి మాట్లాడుతూ ఇలా అన్నాడు "బోయ జంగయ్య గారి జీవితంలాగే కథలు కూడా విశిష్టమైనవి. అతని జీవితమే అతని సాహిత్య పథాన్ని ముందుకు నడిపింది. జీవితానుభవాలే సాహిత్య రూపం సంతరించు కుంటాయనడానికి జంగయ్య చూసిన జీవితమూ. రాసిన సాహిత్యమూ నిలువెత్తు సాక్ష్యం."

బోయ జంగయ్య రాసిన కథల్లో అడవి పూలు ప్రముఖమైనది. ఈ కథలో మోతి అనే పాత్ర ద్వారా గిరిజన సమాజం యొక్క స్థితిని మన కళ్ళ ముందు ఉంచే ప్రయత్నం చేశారు. గిరిజన సమాజంలోని

అజ్ఞానాన్ని, అమాయకత్వాన్ని. నిస్సాహయతను గిరిజనేతరులు, మైదాన వాసులు అవకాశంగా తీసుకుని ఏ విధంగా గిరిజనుల శ్రమను ఎలా దోచుకుంటున్నారో చిత్రించారు. స్వాతంత్రం వచ్చిన ఇన్నేళ్ళ తర్వాత కూడా కనీస ఆహార బద్రత లేని జీవితాలను, వెట్టి చాకిరి చేయించుకుని సరిపడా కూలి డబ్బులను, ఓ బుక్కెడు మెతుకులు కూడా పెట్టని పెత్తందారి వ్యవస్థ, దోపిడీ వ్యవస్థ తీరుకు నిలువుటద్దం అడవి పూలు కథలు.

ఈ కథలో రాంలాల్ మోతి ప్రధాన పాత్రదారులు. రాంలాల్ కు ఇద్దరు కొడుకులు పుట్టి చనిపోతారు. ఆ తర్వాత మోతి పుడుతుంది. బాలింత రోగం కారణంగా రాంలాల్ భార్య కన్ను మూస్తుంది. అనేక కఠిన క్షణాల మద్య నెలల పసి గుడ్డు అయిన మోతిని పెంచి పెద్ద చేస్తాడు రాంలాల్. ఆప్పటి ఆ నెలల పసికందే తండ్రి రాంలాల్ ను కన్న తల్లిగా చూసుకుంటుంది కూతురు మోతి. ఒకరోజు ఒక కాంట్రాక్టర్ వచ్చి పనికి ఆహార పథకం కింద రోడ్డు పని చేయడం కోసం మనుషులు కావాలని, రావాలి అనుకున్న వాళ్లకు అడ్వాన్స్ కింద చేతిలో ఓ యాబై రూపాయలు పెట్టి తీసుకెళ్తాడు. అందులో మోతి కూడా ఉంటుంది. అది చూసి తండ్రి రాంలాల్ దిగులుతో కన్నీళ్లు పెట్టుకుంటాడు. అది చూసిన మోతి తండ్రితో "అయ్యా మనోల్లందరూ ఇక్కన్నే ఉన్నారు కదా ఎందుకు దిగులు." అని అంటుంది. అప్పుడు "దిగులు నా గురించి కాదు బిడ్డా నీ గురించి" అంటాడు తండ్రి రాంలాల్. తన ఊరును, అనారోగ్యంగా ఉన్న తండ్రిని విడిచిపెట్టి వెళ్ళాల్సి వస్తుంది. మోతి తన రెక్కలు ముక్కలు చేసుకుని పని చేసిన కడుపు నిండా తిండి లేక, తండ్రిని చూడాలనే ఆత్రుతతో యాబై మైళ్ళ దూరాన్ని దాటుకుంటూ కాలి నడకన ఊరికి బయలు దేరుతుంది. తీరా ఇంటికి చేరుకోగానే తీవ్రమైన జ్వరంతో మృతి చెందుతుంది. కానీ పాము కాటుకు చని పోయిందన్న బ్రమలో ఉంటుంది. ఈ కథలో మూఢ నమ్మకపు జీవితాలకు, అజ్ఞానం వల్ల దోపిడీకి గురి అవుతున్న విధానానికి ప్రతీక అయినా ఈ కథలో మోతి పాత్ర ద్వారా కూలి నాలి చేసి ఏడూ పదుల వయసు గల తన తండ్రిని, అనారోగ్య బారిన పడిన తండ్రిని కంటికి రెప్పలా చూసుకునే ఒక గిరిజన యువతి పాత్ర మనకు కనపడుతుంది.

మరో కథ నిజంలో గంగులు తన కూతురు దుర్గ పాత్ర ద్వారా గ్రామంలోని రోజువారి కూలీల జీవితాన్ని వర్ణించారు. దాంతో పాటు జమీందారులు, భూస్వాములు చేసేటువంటి దోపిడిని. మహిళా కూలీల మీద చేసే అత్యాచారాలను ఈ కథలో ప్రస్తావించారు. ఇరవై ఏళ్ల దుర్గ ఒకరోజు పనికి వెళ్ళి ఇంటికి వచ్చి మూగబోయి నిల్చుంటుంది. ఉన్నట్టుండి మాట్లాడటం మానేసిన కూతురును చూసి గంగులు గాబరాపడతాడు. ఊర్లో అందరు దుర్గకు ఎవరో చేతబడి చేశారని అందుకే ఇలా అయిపోయింది అని అనుకుంటారు. కాని అసలు విషయం ఏంటి అంటే ఆ ఊరిలో రంగారావు అనే ఒక భూస్వామి దుర్గపై అత్యాచారం చేస్తాడు. దాంతో దుర్గ మనోవేదనకు గురి అయ్యి మౌనం వహిస్తుంది. తనలో ఆవహించిన ఆవేదన, కోపం ఎవరికీ చెప్పుకోలేని నిస్సాహాయతలోకి జారుకుంటుంది. అలా ఒకరోజు మళ్ళీ బలవంతం చేయబోయిన రంగారావును హత మారుస్తుంది దుర్గ. నిజానికి రంగారావు హత్యతో కేవలం దుర్గ పగ మాత్రమే చల్లారలేదు. గ్రామంలోని ప్రజలంతా కూడా రంగారావు చావుతో ఊపిరి పీల్చుకుంటుంది. రంగారావు భార్య అతని శవం ముందు కూర్చొని తన భర్తను ఎవరో చంపారు అని రోదిస్తుంది దాంతో పక్కనే ఉన్నవాళ్ళు "పామును ఎవరు చంపుతారు?" అని మనసులో అనుకుంటారు. రంగారావును పోల్చి చూడడాన్ని బట్టి అతనెంత దుర్మార్గుడో మనం అర్థం చేసుకోవచ్చు. అలాంటి దుర్మార్గున్ని చంపడం ద్వారా ఆ గ్రామంలోని ఆడవాళ్ళకు ఒక విముక్తి ప్రసాదించిన స్త్రీగా ఈ నిజం కథలో మనం దుర్గను చూడవచ్చు.

ఆధునిక సమాజాన్ని పట్టి పీడుస్తున్న అనేక సమస్యల్లో గృహ హింస, వరకట్న వేదింపులు, స్త్రీలపై లైంగిక

దాడులు మొదలైనవి అనేకం ఉన్నాయి. ఈ సమస్యల కారణంగా గృహిణీలు అనేక వేదింపులకు గురవు తుండడం, ఆ వేదింపులు, దాడులు భరించలేక ఆత్మహత్యలు చేసుకోవడం లేదా కొంతమంది అత్తింటి వాళ్ళే హత్య చేసి ఆత్మహత్యగా చిత్రించడం లాంటి అనేక వార్తలు మనం రోజు పేపర్లో, టీవిల్లోను చూస్తూ ఉన్నాము. అలాంటి సమస్యను కథా వస్తువుగా తీసుకుని ఎంతో హృద్యంగా రాసిన ఒక అద్భుతమైన కథ 'వాయిదా పడ్డ కేసు'. ఈ కథలో అరుణ పాత్ర ద్వారా ఈ సమస్యను మనముందు ఉంచారు రచయిత బోయ జంగయ్య. అరుణ తానూ విధ్యార్థిగా ఉన్నప్పుడు సాహిత్యం, సమాజం వేరు, వేరు అని సాహిత్యంలో చెప్పినంత అన్యాయంగా సమాజంలో లేదని, సమాజంలో అనేక మార్పులు వచ్చాయనే భావనలో ఉంటుంది. అప్పుడు ఒక ఉపాధ్యాయురాలు అరుణతో ఇలా అంటుంది. "మనిషి ఎంత స్వార్థపరుడో మీరు నిజ జీవితంలోకి ప్రవేశించాక తెలుస్తుంది." ఈ మాటలు ఎంత సత్యమైనవో అరుణకు తన జీవితంలో ఎదురైనా కఠిన సమయంలో భోదపడుతుంది. అరుణ వరకట్న భాదితు రాలు. గృహ హింస, అత్త, మామ, భర్త చేసిన లైంగిక కారణంగా పాశవికంగా గాయపడిన ఒక బాధితురాలు.

అరుణ ఒక బిఎస్సి చదువుకున్న ఉన్నత విద్యావంతు రాలు. పెళ్లి అయిన కొన్నాళ్ళకే అత్తా మామ మరియు కట్టుకున్న భర్త చిత్ర హింసలు పెడతారు. ఒంటి మీద కిరోసిన్ పోసి నిప్పటించి ఆత్మహత్యగా చిత్రీకరిస్తారు. డబ్బుకు ఆశపడ్డ పోలీసులు కేసును ఆత్మహత్యగా ఆధారాలు సృష్టిస్తారు. ఆ విధంగానే కోర్టును కూడా నమ్మిస్తారు. ఆసుపత్రిలో నిర్జీవంగా, లేచి నడవలేని స్తితిలో ఉన్న అరుణ, మహిళా సంఘం నాయకురాళ్ళ సహాయంతో మళ్ళీ కోర్టు మెట్లు ఎక్కుతుంది. తనకు జరిగిన అన్యాయాన్ని జడ్జి ముందు వాపోతూ "నా నోట్లో గుడ్డలు కుక్కి, నా చేతులకు నా భర్త బిగ్గరగా కదలకుండా పట్టుకున్నాడు. తన కొడుకులాంటి, తన లాంటి మనవళ్ళు, మనవరాళ్ళను కనిపెంచుతుంటే చూసి ఆనందించాల్సిన అత్త అగ్గి పుల్లను గీసి అంటించింది." అంటూ తనకు జరిగిన ఘోరాన్ని వివరిస్తుంది. ఈ కథ దాదాపు మూడున్నర దశాబ్దాల క్రితం నాటి స్త్రీల లైంగిక సమస్యలను కేంద్రంగా చేసుకుని రాసిన కథ అయి నప్పటికీ నేటికి కూడా అత్యంత ప్రాసంగీకతను కలిగి ఉన్న కథ. వర్తమన సమాజంలోనూ ఇటువంటి సంఘటనలు అనేకం జరుగుతూనే ఉన్నాయి. ఈ కథలోని కథానాయిక అరుణ లాగ సమస్య వచ్చినప్పుడు ధైర్యంగా నిలబడి దానికి ఎదురొడ్డి నిలబడటం ఎంతో గొప్ప విషయం. కథకులు బోయ జంగయ్య ఈ కథ ద్వారా స్త్రీ సమాజాన్ని ఒక చైతన్యవంతమైన సమాజం వైపు నడిపించే విధానంగా ప్రేరేపిస్తుంది. నేటి సమాజంలోని స్త్రీలు నిస్సహాయపు స్థితిలో ఉండి తలొంచి తాళి కట్టించు కుని ఒక బానిస సమాజంలోకి వెళ్లి ఆహుతి అవుతున్నారు. అందుకే ఒక సందర్భంలో ఈ కథలోని అరుణ పాత్ర ఇలా అంటుంది "ఆస్తిని, ఉద్యోగాన్ని చూసి పిల్లను ఇస్తామని పిచ్చి తల్లిదండ్రులు అనడం, చేసుకుంటామని అమాయక సోదరీమణులు ఒప్పుకోవడం దురదృష్టకరం."

ఈ వాయిదా పడ్డ కేసు కథలోని అరుణ పాత్రను ఆధునిక మహిళల ప్రతినిధి పాత్రగా మనం చూడవచ్చు. తనకు జరిగిన అన్యాయం ఇంకొకరికి జరగకూడదని అందుకోసం ప్రభుత్వాలు తగిన చర్యలు తీసుకోవాలని కోరుకుంటుంది. నన్ను చంపి ఇంకో పెళ్లి చేసుకోవాలని చూసిన తన భర్తకు ఎటువంటి శిక్ష వేయకుండా జీవితాతంతం ఒంటరిగా ఉండే విధంగా చర్యలు తీసు కోవాలని కోరుతుంది. తానూ బిఎస్సి చదువుకున్న మహిళను అని ఒకరి చెప్పు చేతల్లో ఉంటూ, ఆదిపత్యాన్ని సహించాల్సిన అవసరం తనకు లేదని, నాలాగే ఇతర మహిళలు కూడా ఆత్మస్తైర్యంతో, ఆత్మగౌరవంతో జీవిం చేందుకు ఎంతటి భయంకర పరిస్థితితులను అయినా ఎదుర్కొని నిలబడాలనే సందేశం ఈ కథలో మనకు కనిపస్తుంది.

ఈ సందర్భంగా డా. యం.యం. వినోదిని దళిత కథలలో స్త్రీ పాత్రల గురించి చెప్పిన మాటలను గుర్తు చేసుకోవలసిన అవసరం ఉన్నది. వారు మాట్లాడుతూ ఇలా అన్నారు "దళిత కథా సాహిత్యంలో స్త్రీల పాత్రల ధోరణి మారింది. అణచివేతను, అవమానాన్ని భరించే స్థాయి నుంచి ప్రశ్నించే స్థాయికి, తిరుగుబాటు చేసే స్థాయికి పాత్రలు ఎదుగుతున్నాయి.

స్త్రీ పాత్రను ప్రధాన పాత్రగా మలిచి, సమాజ శ్రేయస్సును కాంక్షించే ఉన్నత విద్యనూ అభ్యసించిన మహిళగా నిరంతరం పాటు పడేలా బోయ జంగయ్య రాసిన మరో కథ 'శాలిని'. ఈ కథలో శాలిని పాత్ర ద్వారా ఒక నిరుద్యోగ స్త్రీ సమస్యలను, బతుకుదెరువు కొరకు పల్లె నుండి వచ్చి హైదరాబాదులాంటి మహానగరంలో ఒక ఒంటరి స్త్రీ ఎదుర్కొనే చీత్కారాలను, అవమానాలను చిత్రించారు. శాలిని బతుకు దెరువు కోసం పట్నం వచ్చి, ఉన్నత చదువులు చదివిన ఏ ప్రభుత్వ ఉద్యోగం రాక మోడలుగా పని చేస్తూ జీవితాన్ని సాగిస్తుంది. పగలంతా ఆఫీసులో పని చేస్తూ, సమాజ సేవగా రాత్రి ఒల్డేజ్ హోం లో పని చేస్తూ ఉంటుంది. కాని తానూ ఉంటున్న బస్తీ వాసులు 'శాలిని' నీ రాత్రి పగలు విచ్చలవిడిగా తిరిగే స్త్రీగా, భావిస్తూ తనవల్ల తమ బస్తీకి, బస్తీ వాసులకు మంచిది కాదు అని తనను అక్కడి నుండి ఇల్లు ఖాళీ చేయిస్తారు. శాలిని కూడా వాళ్లకు సంజాయిషి చెప్పు కోవడం ఇష్టం లేకపోయినప్పటికి అక్కడి నుండి వెళు తూ వెళుతూ ఆ బస్తీ వాసులతో శాలిని" అందరికీ బాగా బతకాలనే వుంటుంది. కాని బతకలేక పోతున్నాం. ఉద్యోగం చేయాలని ఉంటుంది. అది అంత సులభంగా దొరకదే. ఇంకేది చెయ్యాలన్న రక్షణ లేదు. పుట్టింది పల్లెటూరు. నాన్న చిన్నప్పుడే పోయాడు. అన్నలు, తమ్ముల్లు ఎవరూ లేరు. ఒక్క అమ్మ తప్ప ఆమె ఊరు వదలదు. ఊళ్ళో నాకు బతికే అవకాశం లేదు. పెళ్లి సంబంధాలొస్తున్నా ఏమి ఇవ్వలేమని తెలుసుకున్నాక వచ్చిన దారి పడుతున్నారు." అంటూ ఇళ్ళు మారడానికి సిద్దపడుతుంది. కథ చివర్లో శాలిని గురించి తెలుసుకున్న బస్తీ వాసులు మౌనంగా ఉండిపోతారు.

ఈ కథ ద్వారా ఒక స్త్రీని, అది కూడా తన పొట్టకూటి కోసం రాత్రి, పగలు పని చేసుకునే స్త్రీని ఈ సమాజం ఎలా చూస్తుందో ఎలా వేలెత్తి నిందలు వేస్తుందో ఈ కథ ద్వారా మరొక్కసారి రుజువు అయ్యింది. ఒక మహిళా రాత్రి పగలు పని చేసుకుంటున్నంత మాత్రాన దారి తప్పుతున్నట్టు భావించడం ఎంత పొరపాటో ఈ కథ ద్వారా మనం అర్థం చేసుకోవచ్చు.

భారతీయ సమాజం వైదిక కాలంలో స్త్రీని పురుషులతో సమానంగా చూసింది. వాళ్లకు కావలసిన విద్యను, మర్యాదను ఇచ్చింది. సంపదలో, నిర్ణయాల్లో, అధికారాల్లో సమానా అధికారాలను కట్టబెట్టి సమాన గౌరవాన్ని ఇచ్చింది. కాని కాలాంతరంలో ఈ సమానత్వం తగ్గుతూ వచ్చింది. స్త్రీని వస్తువుగా చూడటం మొదలయ్యింది. వాళ్ళను విద్యకు దూరంగా ఉంచి, వంటింటి కుందేలును చేసి, వాళ్ళను స్వేచ్ఛా, స్వాతంత్రాల నుండి, హక్కులు, అధికారాల నుండి దూరం పెడుతూ వచ్చింది ఈ పురుషాదిక్యత సమాజం. ఈ కారణంగానే స్త్రీ పూర్తిగా బానిస సంకెళ్ళతో బంధిచబడింది. పురుషులపై ఆదార పడి జీవించడం తప్పా వేరే మార్గం లేని స్థితిలోకి నెట్ట బడింది. మనువు చెప్పినట్టుగా స్త్రీ బాల్యం తండ్రి ఆధీనంలో, యవ్వనం భర్త ఆధీనంలో మరియు భర్త మరణం అనంతరం కొడుకు సంరక్షణలోనే ఉండాలి." సమాజం కూడా ఇదే సూత్రాన్ని మూఢత్వంతో పాటిస్తూ వచ్చింది. కాని ఇప్పుడు మారాల్సిన అవసరాన్ని బోయ జంగయ్య తన కథల్లో చెప్పడం జరిగింది. భారతీయ సంస్కృతిలో, పురాణాల్లో, వేదాలలో, పాఠ్య పుస్తకాల్లో మహిళలకు ఉన్న గౌరవం వాస్తవ సమాజంలో లేదు. మాటలకు మాత్రమే పరిమితం అయ్యి స్త్రీని ఆట బొమ్మగా చూస్తున్న ఈ వర్తమాన సమాజంలో సమూల మార్పులు జరగాల్సిన ఆవశ్యకత ఎంతో ఉన్నది.

**ముగింపు :**

సమాజాన్ని ప్రభావితం చేసే కథలుగా, సమాజాన్ని

ఒక ఉన్నత దిశా వైపు నడిపించేందుకు హద్దులు లేని, ఆదిపత్య భావనలు, కట్టడి చేసే కంచెలు లేని సమాజాన్ని కోరుకునే కథలుగా బోయ జంగయ్య కథలు మనకు దర్శనమిస్తాయి. బోయ జంగయ్య కథల్లోని స్త్రీ పాత్రలను తిరుబాటు స్వభావాన్ని కలిగి ఉన్న పాత్రలుగా మనం చూడవచ్చు. పేదరికం, ఆకలి, కుల వివక్ష, లైంగిక దాడులు మొదలగు అణచివేతల్లోంచి ఒక తిరుగుబాటు తత్వాన్ని అలవర్చుకున్న స్త్రీలుగా మోతి, దుర్గ, అరుణ, శాలిని ఈ కథల్లో మనకు తారసపడతారు. ఈ కథ లన్నింటిలో భూస్వామ్య వ్యవస్త, పురుషాదిక్యత సమాజం చేసే దాడులను దిక్కరించే మహిళలుగా వీళ్ళు మనకు కనిపిస్తారు.

బోయ జంగయ్య స్త్రీ విద్యకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరిగింది. సమాజంలో స్త్రీ విద్య, స్త్రీ పురుషుల సమానత్వం మీద చర్చించడం జరిగింది. అంతేకాకుండా స్త్రీలను నియత్రించడం కట్టుబాట్ల పేరురుతో స్త్రీ బందించి ఉంచడం లాంటి అంశాలను కూడా ఈ కథలో చర్చకు పెట్టారు. ఈ కథల యొక్క ముఖ్య ఉదేశ్యం స్త్రీ తన అధికారాల నుండి, విద్య నుండి, స్వేఛ్ఛా, స్వాతంత్రం నుండి, వంచనకు గురి అవుతున్నది. లైంగిక దాడులకు గురి అవుతున్నది. ఈ సమస్యల నుండి బయట పడాలి అంటే తిరుగుబాటు చేసి, చైతన్యవంతమైన సమాజం వైపు మొత్తం మహిళా సమాజాన్ని, మహిళలే ముందుండి నడిపించాల్సిన అవసరాన్ని రచయిత మనకు అవగతం చేస్తున్నాడు.

## పాద సూచికలు :

1. దున్న - బోయ జంగయ్య - 1990
2. అడవి పూలు - బోయ జంగయ్య -2005
3. బోజ కథలు - బోయ జంగయ్య - 2000
4. తెలుగు కథ దళిత, మైనారిటీ, గిరిజన, బహుజన జీవితం - సంపాదకత్వం డా. వి.ఆర్. రాసాని - 2012.

★★★

BHAVAVEENA
Vol. 19, Issue. 11(1), November 2022
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావ వీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

# తూర్పుగోదావరి జిల్లాలో భావ కవిత్వపు జిలుగులు

- డా॥. ఎం. హరికృష్ణ
అసిస్టెంట్ ప్రొఫెసర్,
ద్రావిడ విశ్వవిద్యాలయం, కుప్పం.

- కె.సి.హెచ్. అప్పారావు
తెలుగు పరిశోధక విద్యార్థి,
ద్రావిడ విశ్వవిద్యాలయం, కుప్పం.

వెటకారానికి, హాస్యానికి పేరుగాంచిన గోదావరి జిల్లాలు కవిత్వానికి పెట్టింది పేరు. దీనిలో తూర్పు గోదావరి జిల్లా మరింత ప్రత్యేకం. ఇక్కడి ప్రజలకు భావుకత సహజ ఆభరణం. అందుకే ఇక్కడ వున్నంత మంది కవులు మరెక్కడా లేరనడం అతిశయోక్తి ఎంత మాత్రమూ కాదు. ఈ ప్రాంతపు కవులు భావ కవిత్వానికే పెద్దపీట వేశారు. అసలు భావ కవిత్వం అంటే ఏమిటి అంటే...!

మన ఊహలు రెక్కలు విప్పుకుని పదాలై, వాక్యాలై, చరణాలై.. పద్యాలుగా, పాటలుగా, కవితలుగా రూపాంతరం చెందడమే భావకవిత్వం. ఇలా రూపుదాల్చుకున్న కవిత్వాన్నే భావకవిత అంటాం. భావకవిత్వం సౌకుమార్యంతో ముడిపడి వుంటుంది. ప్రేమ, సున్నితత్వమూ, సౌకుమార్యమూ, అమలిన శృంగారం ఇందులో ప్రధానంగా వుంటాయి.

ప్రబంధ కవిత్వం తర్వాత 1910నుంచి 1935వ సంవత్సరం వరకూ భావకవిత్వం ప్రపంచాన్ని ఉర్రూతలూగించింది.

ప్రబంధ కవిత్వం లైంగికత, శారీరక వర్ణనలకు ప్రాధాన్యం ఇస్తే భావకవిత హృదయానుభూతికి ప్రాధాన్యతను ఇచ్చింది.

తెలుగులో ప్రధానమైన భావకవుల విషయానికి వస్తే అందరిలోకీ అగ్రగణ్యుడు దేవులపల్లి కృష్ణశాస్త్రి. ఆయన తూర్పుగోదావరి జిల్లాకు చెందినవారే. ఆయన రాసిన 'ఊర్వశి' భావకవితా శిఖరాగ్రాన నిలిచింది.

అయితే తెలుగులో భావకవితా పితామహుడుగా గాడిచర్ల హరిసర్వోత్తరావునే పేర్కొంటారు. గాడిచర్ల హరిసర్వోత్తమరావే మొదట 'భావకవిత' అనే పదాన్ని ప్రయోగించారు.

దీనిని ముందుకు తీసుకెళ్లింది మాత్రం రాయప్రోలు సుబ్బారావు. రాయప్రోలు సుబ్బారావు తెలుగులో ఆధునిక కవిత్వానికి ఆద్యుడుగా నిలిచారు. ఆయన 1913లో రాసిన 'తృణకంకణం'తో తెలుగు కవిత్వాన్ని కొత్తబాట పట్టించారు. మరో కవి నండూరి సుబ్బారావు రాసిన 'ఎంకిపాటలు' భావకవితా నైపుణ్యానికి ఒక మచ్చుతునక. అలాగే జంధ్యాల పాపయ్యశాస్త్రి రాసిన 'పుష్పవిలాపం' నేటికీ జనుల నోళ్లల్లో నానుతూనే వుంది. భావకవిత్వాన్ని అనేకమంది అనేక విధాలుగా నిర్వచించారు.

"ఇది కవి యొక్క ఒక అవిస్పష్ట వాంఛాంకురము. ఒక అంతర్నిగూఢ తాపము అన్న విశ్వనాధ నిర్వచనాన్ని బట్టి అస్పష్టత కావ్యగుణంగా గలది భావకవిత్వం. భావ కవిత్వంలో కొంత అయోమయం అర్థంకాని తత్వం వుండడం వల్ల అది ప్రజలకు చేరువ కాలేకపోయింది."

విశ్వనాధ సత్యనారాయణ సహజంగా భావుకుడు. ఆయన నోటివెంటే భావకవిత అస్పష్టమైనదని రావడం ఒక విచిత్రంగా మనం చెప్పుకోవచ్చు.

"భావకవిత్వం చేసిన ముఖ్యమైన పని ఇంకొకటి వుంది. అది దేశంలో ఒక మధ్యతరగతిని తయారుచేసి వాళ్ల ఊహలద్వారా ఒక భారత జాతీయతని నిర్మించడం. ఈ జాతీయత ఇవాళ సర్వసాధారణంగా రుజువు చేయక్కరలేని ఒక సహజ లక్షణంగా మనకి కనిపిస్తుంది గాని భావకవిత్వ యుగానికి పూర్వం మనదంతా ఒక సమైక్య దేశమని, భారతీయులంతా ఒక జాతి అని, ఈ జాతికి ఒక ప్రాచీనకాలం నుండి ఆధునిక కాలం వరకు-

కనీసం బ్రిటిష్ వాళ్లు రాకముందువరకూ ఒక మహోజ్వల మైన చరిత్ర, సంస్కృతి వున్నాయని - ఇలాంటి భావాలు వుండేవికావు"[2] అంటారు పరుచూరి నారాయణరావు ఒక వ్యాసంలో..

భారతజాతిని స్వాతంత్ర్య సంగ్రామసమయంలో ఏకతాటి మీదకు తెచ్చినది భావకవిత్వమే అన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తారు వేల్చేరు నారాయణరావు. ఇలా భావకవిత్వం మీద రకరకాల అభిప్రాయాలు మేధో వర్గాలనుంచి ఎదురయ్యాయి.

తూర్పుగోదావరి జిల్లా కవులు తమ సహజసిద్ధమైన భావుకతను తమ రచనల్లో, కవితల్లో బయట పెట్టారు. వాటిలో కొన్నింటిని పరిశీలిద్దాం.

అల్లూరి (పెన్మెత్స) గౌరీలక్ష్మి 'నిలువుటద్దం' కవితా సంపుటిలో మహిళల జీవన చిత్రాన్ని నిలువెత్తు అద్దంలో చూపుతారు. 'స్మృతులు' కవితలో..

"హృదయపు గోడలనిండా జ్ఞాపకాల మీటలు
మూడొంతులు మనసును మెలిదిప్పేవే
సైకియాట్రిస్టులు సెలవిస్తుంటారు
మధుర జ్ఞాపకాల్నే మననం చెయ్యండీ
.............
ఎప్పుడు ఏ తలపు, ఏ పిలుపు
ఏ ఆర్తి, ఏ స్ఫూర్తి
గతం కాలింగ్‌బెల్ నొక్కి
ఏ అనుభవాన్ని గిర్రున రీలులా తిప్పుతుందో"[3] అంటారామె.

పురుషాధిక్యతతో కూడిన మన సమాజంలో మహిళల జీవితాలు వారి చేతుల్లో వుండవు. నిత్య జీవితంలో ఎన్నో చేదు ఘటనలను వారు ఎదుర్కొనవలసి వుంటుంది. వాటి మధ్యన మధురస్మృతులు మాయమై.. ఒక్కోసారి వెతుక్కోవలసిన అగత్యం ఏర్పడుతుంది. ఈ విషయాన్నే చెబుతారు గౌరీలక్ష్మి.

మాకినీడి సూర్యభాస్కర్ 'కలల పెదవుల నవ్వుల్లోకి' సంపుటిలో రాసిన 'లోకపుటింటి కసవు ఊడ్చడానికి' కవితలో..

"రోజంతటి శ్రమ అలసటనీ
నిద్రగూట్లో భద్రంగా దాచేసి
లేచిందామె ఆవులిస్తూ!
కప్పుకున్న చీకటి దుప్పట్లను
ఒబ్బిడిగా మడతలేసేసి
మగతరెప్పల బీరువాలో దాచేసి
..................
తూరుపు కొండంచుల కనుబొమల మధ్య
అందంగా కుంకుమబొట్టు దిద్ది
బయలుదేరిందామె
వెలుతురు చీపురుతో లోకపుటింటి కసవు ఊడ్చ డానికి!"[4] అంటారు.

ప్రపంచం చీకట్లో ముసుగు కప్పుకుని నిద్రపోతున్న పుడు మూసిన కనురెప్పలను బలవంతంగా తెరచి, చీరకొంగు నడుముచుట్టూ బిగించి పనిలోకి ఉరుకు తుంది మహిళ. ప్రతియిల్లూ ఈ నిశ్శబ్ద యుద్ధానికి సాక్షే. ఈ విషయాన్నే తెలుపుతారు రచయిత ఈ కవితలో.

మరో కవి ర్యాలి శ్రీనివాసు భావుకత్వంలో మరొక అడుగు ముందుకేశారు. ఆయన 'చైతన్యర్షి -గోదావరి కవితా సంపుటిలోని 'కొత్త జంట' కవితలో..

"గంపెడాశల్ని నెత్తినెట్టుకొని
గట్టుమీంచి వస్తున్న ఆ ఇంటామెకు
దగ్గరౌతున్న బంధంలా
ఏటిపడవ కనబడింది.
..........
బతుకు పడవకు
అత్తమావల నడత చుక్కాని
కట్టిన ఆ పడతి
పరువంపు సామాన్లు ప్రేమగంపలో సర్దుకుని
మరువలేని జ్ఞాపకాలతో
ప్రియుడి పంచనుండి
ఇంటిముఖం పడుతుంది."[5]

అసలే కొత్త జంట.. పడవమీద చేపల వేటకు వెళ్లిన భర్తకోసం అన్నం తీసుకొచ్చిన పడుచుకు భర్త వస్తున్న పడవ ఆత్మబంధువులా కనిపించక మరేమవుతుంది. భర్తతోనే వుండాలన్న ఆమె కోరికకు అత్తామామల పట్ల తనకున్న బాధ్యత అడ్డుకట్ట వేస్తోంది. ఈ విషయాన్నే చెబుతున్నారు ర్యాలి శ్రీనివాసు.

తూర్పుగోదావరికి చెందిన కవి జోరాశర్మ తీరు వేరు. ఆయన కవితతో పాటు కాస్య వ్యంగ్యాన్ని, మరికొంత హాస్యాన్ని, చెమక్కులను, తళుక్కులను కలిపి మన మీదకు విసురుతారు. 'సిరిసంపదలు' కవితలో

"నేను కారంకారంగా
గరమ్ గరమ్‌గా మాట్లాడతాను
నాకు బి.పి-
ఆయనకేం ఆయన
తియ్యగా మాట్లాడతారు"
అయనకు షుగరు-" [6] అని చమత్కరిస్తారు.

'పుంభావం' అనే మరో కవితలో
"నా అహంకారమంతా
మా అవిడమీదే
చాలా మంచిది గనుక!!"[7] అని మరో వ్యంగ్యబాణం విసురుతారు.

గోదావరి జిల్లాల వెటకారం, కొంటెతనం అంతా జోరాశర్మ కవితల్లో మనకు కనిపిస్తుంది. పురుషుల అహంకారమంతా ఇంట్లోని భార్యమీదే చూపుతారు. మరొకరిమీద చూపిస్తే వారు సహించరు కదా. ఎంత దౌష్ట్యమైనా భరించేది భార్యలే కదా.. ఈ విషయాన్నే కవి గమ్మత్తుగా చెబుతారు కవితలో..

మల్లెమొగ్గల గోపాలరావు 'మల్లెమొగ్గలు' కవితా సంపుటిలోని 'చిత్రకారుని చతురిమ ఆ దృశ్యం' కవితలో..

"అలారం అంతగా అవసరం ఉండదు
ఉదయం చిన్నిచిన్ని పక్షుల
కలకల ధ్వనులు నిద్రలేపుతాయి!
....................
పక్షుల భాష తెలిస్తే
మనసు ప్రక్షాళనమవుతుందేమో!
......................
మునిలా జీవిత సాఫల్యతకు
మూల కూర్చోకూడదు
మయూఖంలా జీవిత
జవనాశ్వాన్ని ముందుకురికించాలి!" 8

ప్రకృతి ఎప్పుడూ మనిషికి కొత్త విషయాలను నేర్పుతూనే వుంటుంది. ఇది నిరంతర ప్రక్రియ. ప్రకృతిని నిశితంగా పరిశీలిస్తే జీవితాన్ని నిత్యయవ్వనమయంగా తీర్చిదిద్దుకోవచ్చు. ఈ విషయాన్నే చెబుతారు రచయిత తన కవితలో..

ప్రముఖ రచయిత్రి శరత్ జ్యోత్స్నారాణి 'వలస కోకిల' సంపుటిలోని 'మధురస్మృతి' కవితలో..

"నేను ఒంటరినే
నా గదిలో నేను ఒంటరినే
అవతల శూన్యం నా నేస్తం
..................
బాల్యంలో అమ్మ పొత్తిళ్లలో
అమృతానందాన్ని గ్రోలిన
నేను ఒంటరినే!
...........
నవ్వుతూ, తుళ్లుతూ,
కాలాన్ని ప్రేమిస్తూ సాగే
జీవనయాత్రలో నేను ఒంటరినే!
ఒంటరి బతుకులో
ఓ స్నేహమయి పికిలిపిట్ట"[9] అంటారు.

ఆధునిక కాలంలో ఎవరి జీవనయానంలో వారిది ఒంటరి ప్రయాణమే. అమ్మ పొత్తిళ్లలో, అమ్మ సమక్షంలో వున్నంత భద్రత మరెక్కడా దొరకదు. అమ్మ ఒడి తర్వాత అంత భద్రమైన జీవితాన్ని అనుభవించేది ప్రకృతి ఒడిలోనే.. ఈ విషయాన్నే చెబుతారు శరత్‌జ్యోత్స్న.

పిట్టలూ, చెట్లూ, వాగులూ, వంకలూ మనసును సేద తీర్చినట్లు ఇక ఎవరూ సేదతీర్చలేంటారామె ఈ కవితలో.

వీరే కాదు. ఇంకా అనేకమంది తూర్పుగోదావరి జిల్లా రచయితలు భావకవితలను మనసుకు ఇంపుగా, ఆహ్లాదాన్ని కలిగించేలా రాశారు. భావకవితకు ఈ జిల్లా వాసులు పట్టం కట్టారన్న విషయాన్ని ఈ కవితలను పరిశీలించే పాఠకులకు స్పష్టంగా అర్థం అవుతుంది. బాధైనా, వేదనైనా, సంతోషమైనా, ప్రేమైనా ఇంకా ఏ భావాన్నైనా సరే ఈ జిల్లా కవులు తమ కవిత్వం ద్వారా పాఠకులకు చేరువ చేశారు.

## ఆధార గ్రంథాలు :

1. ఆధునిక సాహిత్యం, ధోరణుల, ఉద్యమాలు, జానపద సాహిత్యం, ఈనాడు, ప్రతిభ, అర్హత పరీక్షలు 22-9-2020
2. భావకవిత్వంలో జానపదం, జానపదంలో భావకవిత్వం-1, వేల్చేరు నారాయణరావు, పరుచూరి శ్రీనివాస్, సెప్టెంబర్ 2006, ఈమాట, తెలుగు వెబ్ పత్రిక
3. 'స్మృతులు' కవిత, 'నిలువుటద్దం' కవితా సంపుటి, అల్లూరి (పెన్మత్స) గౌరీలక్ష్మి, నవోదయ బుక్ హౌస్, పుట :26, సెప్టెంబర్ 2008
4. 'లోకపుటింటి కసవు ఊడ్చడానికి' కవిత, 'కలల పెదవుల నవ్వుల్లోకి' కవితా సంపుటి, మాకినీడి సూర్యభాస్కర్, సౌమ్య పబ్లికేషన్స్, కాకినాడ, పుట :131, జనవరి 2008
5. 'కొత్తజంట' కవిత, 'చైతన్యఝరి- గోదావరి' కవితా సంపుటి, ర్యాలి శ్రీనివాసు, పామర్రు, పుట :28, జులై 14 2015
6. 'సిరిసంపదలు' కవిత, 'నూటపదహార్లు' కవితా సంపుటి, జోరాశర్మ, రోహిణీ పబ్లికేషన్స్, విజయవాడ పుట :28, డిసెంబర్ 2012
7. 'పుంభావం' కవిత, 'నూటపదహార్లు' కవితా సంపుటి, జోరాశర్మ, రోహిణీ పబ్లికేషన్స్, విజయవాడ పుట :28, డిసెంబర్ 2012
8. 'చిత్రకారుని చతురిమ ఆ దృశ్యం' కవిత, మలెమొగ్గలు' కవితా సంపుటి, మల్లెమొగ్గల గోపాలరావు, రాజమండ్రి, పుట :26, 2012
9. 'మధురస్మృతి' కవిత, 'వలసకోకిల' కవితా సంపుటి, శరత్ జ్యోత్స్నారాణి జ్యోత్స్న కళాపీఠం, హైదరాబాదు పుట :18, సెప్టెంబర్ 2010

★★★

BHAVAVEENA
Vol. 19, Issue. 11(1), November 2022
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావ వీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

# ఆవంత్స సోమసుందర్ విమర్శ దర్శనం

– డా॥. బోయినేపల్లి ప్రభాకర్, తెలుగు అసిస్టెంట్ ప్రొఫెసర్, గిరిరాజ్ ప్రభుత్వ కళాశాల (స్వ), నిజామాబాద్.

కవిత్వాన్ని పీడిత మానవుల పక్షాన నిలిపి, వారి జీవన్మరణ పోరాట పటిమకు ఉత్ప్రేరణ కలిగించి తీరాలన్న ప్రమేయాన్ని ప్రదర్శించిన ప్రముఖ అభ్యుదయ వాది, తెలుగు కవి, విమర్శకుడు, రచయిత ఆవంత్స సోమసుందర్ గారు. "సమకాలిక సాంఘిక బాహ్యస్థితి గతులే సమకాలిక కవి చైతన్యాన్ని ప్రకోపింపచేసి అతనికి గల కావ్యపరిమితిలో సుప్రయోజనాన్ని సాధింపజేస్తాయి; పద్యంలో కొత్త పలుకుబడి అవకాశం లేనంతగా పీచు పీచుగా పోయింది. గణ పూరణం ప్రధానమైన భావం వక్రమార్గం పడుతుంది పద్యంలో. నవీన భావనకు పనికిరాదు; పార్టిజాన్ కవిత్వం పార్టీకి పక్కశ్రుతి. అంతగా మరీ కండిషనింగ్ కవిత్వానికి అవసరం లేదు" అనే అభిప్రాయాలతో ఆధునిక కవిత్వ రచనలో తనదైన విశిష్టతను చాటుకున్న సోమసుందర్ గారు సామ్యవాది. కమ్యూనిస్టుగా అభ్యుదయ ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నారు. ఏడు దశాబ్దాల పాటు సాహితీ వ్యాసంగాన్ని కొనసాగించిన సోమసుందర్ గారు తెలుగు సాహిత్య క్షేత్రంలో సుప్రసిద్ధుడు. వారు ఎన్నో రచనలు చేసినా అందరికీ వెంటనే గుర్తుకు వచ్చేది, కలకాలం గుర్తుండేది, తెలంగాణా పోరాటానికి స్పందించి రాసిన 'వజ్రాయుధం' (1949).

ఆవంత్స సోమసుందర్ గారు తూర్పు గోదావరి జిల్లా అన్నవరం సమీపంలో ఉన్న శంఖవరం అనే గ్రామంలో కాళ్ళూరి సూర్యప్రకాశరావు, వెంకాయమ్మ దంపతులకు నవంబర్ 18 వ తేదీ, 1924 వ సంవత్సరంలో ఎనిమిదవ సంతానంగా జన్మించారు. తన పినతల్లి ఆవంత్స వెంకాయమ్మకు సంతానం లేకపోవడం వల్ల చిన్నతనం లోనే సోమసుందర్ వారింటికి దత్తుకు వెళ్ళారు. ఆవిధంగా కాళ్ళూరి అనే ఇంటిపేరు ఆవంత్సగా మారింది. దత్తత తీసుకున్నవారికి మెండైన సాహిత్యాభిలాష కలిగి ఉండడం వల్ల, బాల్యం నుండే సంస్కృత కావ్యాలు, శతకాలు, అమరకోశం మొదలైన గ్రంథాలను అధ్యయనం చేసే అవకాశం వారికి కలిగింది. కాని విధివశాత్తు సోమసుందర్ దత్తత తల్లిదండ్రులు ఆయనకు పదేళ్ళ వయసుండగానే చనిపోయారు. అయినప్పటికీ బాల సోమసుందర్ మనసుపై ఆ పుణ్యదంపతులు వేసిన సాహిత్య ముద్ర అలాగే నిలిచిపోయింది. వారి ప్రాథమిక విద్యాభ్యాస మంతా పిఠాపురంలో కొనసాగింది. 1943 లో కాకినాడ పి.ఆర్. కళాశాలలో ఉన్నత విద్యను అభ్యసించారు.

ఆవంత్స సోమసుందర్ గారి రచనా వ్యాసంగం ప్రధానంగా కవిత్వం, విమర్శ, కథలు, ఖండకావ్యం, వ్యాసం, జీవితచరిత్ర, నాటకం, అనువాదం మొదలైన ప్రక్రియల్లో కొనసాగింది. వజ్రాయుధం, గోదావరి జలప్రళయం, రక్తాక్షి, సోమరసం - సుందరకాండ, మేఘరంజని, అక్షయ తరంగిణి, మా ఊరుమారింది, తురాయిపూలు, రాలిన ముత్యాలు, వెన్నెల పడవలు - మెరుపు దివిటీలు, ఆగతానికి శుభారంభం, బృహత్కావ్యాలు (అక్షయ తరంగిణి, కాలం వీలునామా, ముక్తచ్ఛాయ, అరిచే లోయలు), ఒక్క కొండలో వేయి శిల్పాలు, ఆంగ్ల సీమలో ఆమని వీణలు, మిణుగురులు, అయిదు దీర్ఘకావ్యాలు, చేతావనీ, గంధ మాదనం, దోనాపాలా, రక్తరేఖ, అనల కిరీటం (ఖండకావ్య సంపుటి), హృదయంలో హిరోషిమా, ధూపచ్ఛాయ, జీవనలిపి, అక్షరనాదం, సీకింగ్ మై బ్రోకెన్ వింగ్, ఆమ్రపర్ణి, చిన్మయ లహరి, మనస్సంగీతం (పాటల సంపుటి) మొదలైన కావ్యాలు; శేషేంద్రజాలం, రుధిరజ్యోతిర్దర్శనం, కృష్ణశాస్త్రి కవితాత్మ / శ్రీకృష్ణ సాక్షాత్కారం, పురిపండా ఎత్తిన పులిపంజా, సాహిత్యంలో సంశయ కల్లోలం, కవిత్వం

కాలాతీత కాంతిరేఖ, అమృత వర్షిణి, కృష్ణశాస్త్రి వెలిగించిన కార్తీక దీపాలు, ధర్మనిధి ఉపన్యాసాలు, కాళిదాసు రామకథ, జాతికి జ్ఞాననేత్రం, నారాయణచక్రం, గోపుర దీపాలు, గురజాడ గురుత్వాకర్షణ, ఉర్దూ సాహిత్యంలో ఉన్నత శిఖరాలు, కవితా కల్పవల్లి, అగ్నివీణ ఆలాపించిన అణు సంగీతం మొదలైన విమర్శ రచనలు; బానిసల దండయాత్ర, కాహళి, వెన్నెలలో కోనసీమ, మందీ మనిషి మొదలైన గేయ సంపుటాలు; బానిసల దేశం, సోమ సుందర్ కథలు మొదలైన కథల సంపుటాలు; బుద్ధదేవ బోస్, లియొనార్డో డావిన్సీ, హంసధ్వని, కాజీనజ్రుల్ ఇస్లాం మొదలైన జీవిత చరిత్రలు; ఆధునిక కవిత్వం, కవిత్వమూ - మార్క్సిజమూ, నూరు శరత్తులు, ఆ తరం కవితా తరంగాలు, శరచ్చంద్రిక, ఆగామి శతాబ్దానికి ఆహ్వానం, చరమదశాబ్ది, మనిషి మొదలైన వ్యాస సంపుటులు; ఆధునిక కావ్య ప్రకాశిక (పీఠికా విమర్శ) అనే సంకలన గ్రంథం; విషవలయం అనే నాటకం; సోమసుందర్ లేఖలు; వాహిని, మోనాలీసా, అక్షర సుమార్చన, పసిడి రథం, అభివ్యక్తి, భారతదేశపతనానికి పదకొండు కారణాలు, యగపురుషుడు - ఆయన శిష్యుడు, రవీంద్రలోచనం, కాలానికి కవిత్వం కాపలా దీపం మొదలైన రచనలను వెలయించారు. మూర్తీభ వించిన సాహిత్యం, నిత్యోత్సాహి, నిష్కర్షకవి, సాహిత్య కృషీవలుడు ఆవంత్స సోమసుందర్.

తెలుగు సాహిత్యంలో సోమసుందర్ గారు చేసిన కృషికి ఆయనను ఎన్నో అవార్డులు వరించాయి. 1979లో అత్యంత ప్రతిష్టాత్మకమైన 'సోవియట్ ల్యాండ్ నెహ్రూ బహుమతి', రాజాలక్ష్మి ఫౌండేషన్ అవార్డు, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ప్రతిభా పురస్కారం, గౌరవ డాక్టరేట్, 2008 సంవత్సరపు యన్.టి.ఆర్ జాతీయ సాహితీ పురస్కారం మొదలైన అవార్డులు సోమసుందర్ గారిని అలంకరించి, వాటికవే మరెంతో శోభను అద్దుకున్నాయి.

ఆవంత్స సోమసుందర్ గారి రచనా వ్యాసంగంలో భాగంగా ఆధునిక తెలుగు కవిత్వం - పరిశోధన ప్రత్యేకించి వారి విమర్శ చెప్పుకోదగినది. శేషేంద్ర జాలం, రుధిరజ్యోతిర్దర్శనం, శ్రీకృష్ణ సాక్షాత్కారం / కృష్ణశాస్త్రి కవితాత్మ, పురిపండా ఎత్తిన పులిపంజా, సాహిత్యంలో సంశయ కల్లోలం, కవిత్వం కాలాతీత కాంతిరేఖ, అమృత వర్షిణి, కృష్ణశాస్త్రి వెలిగించిన కార్తీకదీపాలు, ధర్మనిధి ఉపన్యాసాలు మొదలైన పరిశోధనాత్మక విమర్శ గ్రంథాల్లో సోమసుందర్ గారి విమర్శక ప్రతిభను పరిశీ లిద్దాం.

**శేషేంద్రజాలం :**

వర్తమాన సాహిత్యాన్ని సవిమర్శకంగా పరిశీలించడం ఒక అవసరంగా భావించిన సోమసుందర్ గారు 1970లో 'వర్తమాన సాహిత్యంలో వక్రరేఖలు' అనే వ్యాసం ద్వారా ఆ ప్రయత్నానికి నాంది పలికారు. తెలుగు సాహిత్య చరిత్రలో అప్పటికే కవులుగా లబ్ధప్రతిష్టులైన గురజాడ, దువ్వూరి, విశ్వనాథ, కృష్ణశాస్త్రి, శ్రీశ్రీ మొదలైనవారు విమర్శ మార్గంలో కూడ విశేషంగా రాణించడాన్ని గమనించిన సోమసుందర్ గారు తన ' కళాకేళి' పత్రిక ద్వారా ఉపేక్షితులు, తిరస్కృతులు అయిన సత్కవుల, రచయితల రచనల మీద తన దృష్టిని ప్రసరింపచేసి వాటికి వెలుగులను అద్దారు. అదే సమయంలో పద్యకవిత్వాన్ని వదిలిపెట్టి వచనాన్ని తలకెత్తుకొని; ప్రతీక, పదచిత్ర, అభివ్యక్తి వాదాలనే పాశ్చాత్య సంవిధానాలను సరళీ కరించుకొని; తెలుగులో ఒక మౌలిక ధోరణిలో మార్క్సిస్టు దృక్పథంతో 'మండే సూర్యుడు' రూపంలో వచన కవిత్వాన్ని ప్రబలంగా వినిపించినవారు గుంటూరు శేషేంద్ర శర్మ. 'మండే సూర్యుడి'ని సూక్ష్మాతి సూక్ష్మంగా పరిశీలించిన సోమసుందర్ గారు శేషజ్యోత్స్న నుండి మండే సూర్యుడిగా శేషేంద్రశర్మ పరిణమించిన విధా నాన్ని 'శేషేంద్రజాలం' పేరుతో ఒక ప్రామాణిక విమర్శ గ్రంథాన్ని వెలయించారు. ఆర్చిబాల్డ్- మెక్లీష్, సి.యం. బౌరా, స్టీఫెన్ స్పెండర్, ఎలజబెత్ డ్రూ, టి.ఎస్.

ఇలియట్, జీన్ పాల్ సార్త్రే, గెధే, రాబర్ట్ ఫ్రాస్ట్, మలార్మే, ఆడెన్, పాల్‌వేలరీ హెవలాక్ ఎల్లిస్, క్రిస్టఫర్ కాల్డ్‌వెల్, డిలాన్ థామస్, కాలరిడ్జ్, సిసిల్ డెలెవిస్, మయాకోవస్కీ, ఎజ్రాపౌండ్, పాబ్లోనెరుడా లాంటి ప్రపంచ ప్రఖ్యాత విమర్శకులందరినీ 'శేషేంద్రజాలం'లో ప్రస్తావిస్తూ, వారి విమర్శ మార్గాలను శేషేంద్ర శర్మ కవిత్వానికి సమన్వయం చేయడం సోమసుందర్ గారి విమర్శక ప్రతిభకు గొప్ప తార్కాణంగా నిలుస్తుంది.

## రుధిర జ్యోతిర్దర్శనం :

1970 లో శ్రీశ్రీ షష్టి పూర్తి సందర్భంగా సృజన పత్రిక శ్రీశ్రీతో జరిపిన ఇంటర్వ్యూలో శ్రీశ్రీ శ్రీరంగం నారాయణ బాబును అనుకర్త అనీ, అరాచకవాది అనీ, అవకాశవాది అనీ అసూయతో నిందించిన సందర్భాన్ని చూసి సోమ సుందర్ గారెంతో బాధపడ్డారు. నారాయణబాబుకు శ్రీశ్రీకి వచ్చినంత పేరు ప్రతిష్టలు రాకపోవడానికి గల కారణా లను ఊహించి నారాయణబాబు రుధిరజ్యోతిని అధ్యయనం చేసి వివిధ కోణాల్లో ఏడు విమర్శాత్మక వ్యాసాల్ని రచించి ఆంధ్రప్రభ, విశాలాంధ్ర, స్రవంతి పత్రికల్లో 1972 - 1980 ల మధ్య ప్రచురించారు. వాటికి పుస్తక రూపమే సోమసుందర్ గారి 'రుధిరజ్యోతిర్దర్శనం'. ఇందులోని వ్యాసాలన్నీ నారాయణబాబు కవిత్వ, వ్యక్తిత్వాలను ఎంతో స్పష్టంగా వ్యక్తీకరించాయి. నారాయణ బాబు నజురుల్ ఇస్లాం ప్రభావంతో కదన కుతూహలం అనే కవితను రాశాడని, పదచిత్ర రచనలో కూడ ఆయన ఆరితేరినాడని జ్వలనాగీతంను సోమసుందర్ గారు ప్రస్తావించారు. మరొక వ్యాసంలో శ్రీశ్రీ, నారాయణ బాబుల సమైక్య సాహిత్య కృషిని, వారి అభివృద్ధిని తెలుపుతూ నారాయణబాబు శ్రీశ్రీని అనుకరించలేదని, నారాయణబాబుకే శ్రీశ్రీ రుణపడి ఉండాల్సినంత సాక్ష్యం 'రుధిరజ్యోతి' అంకిత గేయంలో ఉందని విశ్లేషించారు. ఇంకొక వ్యాసంలో నారాయణబాబు దళితవర్గాల విప్లవ చైతన్యానికి అంకురాలు వేశాడని ప్రతిపాదించి 'గడ్డిపరక' కావ్యం ద్వారా ఋజువు చేశారు. ఇలాంటి వర్గ దృష్టి సహిత చైతన్యం ఉన్న నారాయణబాబును సోమసుందర్ గారు జాతీయకవిగా ప్రతిష్టిస్తారు. 'కపాలమోక్షం' కావ్యాన్ని విశ్లేషించిన సోమమందర్ గారు అందులో నారాయణ బాబు వాడిన పురాణ ప్రతీకలను గతితర్కంతో ఎంతో ప్రతిభావంతంగా వివరించారు ఒక వ్యాసంలో, మరొక వ్యాసంలో నారాయణబాబు జీవితంలో కవిత్వమే ప్రథమ ధ్యేయమని, సంగీతం ద్వితీయ ధ్యేయమని చెప్తుతూ ఆ రెండింటినీ ముచ్చటగా ముడివేసిన కవిత 'దరిద్ర సంగీతం' గా రుధిరజ్యోతిలో ప్రధానస్థానాన్ని ఆక్రమిస్తుం దని సమీక్షాత్మక విమర్శను వెలయించారు.

## కృష్ణశాస్త్రి కవితాత్మ / శ్రీకృష్ణ సాక్షాత్కారం :

సోమసుందర్ గారి గురువైన కృష్ణశాస్త్రిగారే తన సాహిత్యంపై పరిచయ గ్రంథం రాయాల్సిందిగా ఒక మహాసభలో అడిగిన దరిమిలా సోమసుందర్ గారి ద్వారా తెలుగు సాహితీ క్షేత్రంలోకి చక్కని సమీక్షాత్మక విమర్శ రూపంలో సాక్షాత్కారం పొందిన గ్రంథం 'కృష్ణశాస్త్రి కవితాత్మ'. వెనువెంటనే ఆ రచనకు రాజాలక్ష్మీ ఫౌండేషన్ అవార్డు కూడ లభించడం విశేషం. సోమసుందర్ గారు సుకవి విమర్శకులు కాబట్టి భావకవిత్వానికే పట్టు గొమ్మలాంటి కృష్ణశాస్త్రి అవతరణ, పరిణామ, వికాస దశలను విమర్శాత్మకంగా సాధికారికంగా ప్రకటించిన గ్రంథమిది. 1925లో వెలువడిన 'కృష్ణపక్షం' కృష్ణశాస్త్రిని సుమారు 50 ఏళ్ళ పాటు కవికుల గురువుగా ఎలా నిలిపిందో సోమసుందర్ గారు విశ్లేషిస్తూ భావవిప్లవ భాషావిప్లవ సంధ్యావందనాలను, బ్రహ్మసమాజ మహిమను భావ కవిత్వ నేపథ్యంగా ప్రతిష్టిస్తారు. పూర్వ కవులపైన ఉన్న అవగాహనతో కృష్ణశాస్త్రి తనను తాను మలచుకుని భావకవిత్వాన్ని వెలయించిన విధానాన్ని సోమసుందర్ గారు స్పష్టంగా తెలియజేశారు. పిఠాపురం సాహిత్య ప్రాంగణానికే తలమానికమైన కృష్ణశాస్త్రి తన 25వ ఏట ఏకాంతసేవ లాంటి గొప్ప కావ్యానికి పీఠిక రాయడంతో అది భావకవిత్వానికే పీఠికలాగా భాసిల్లిందని సోమసుందర్ విశ్లేషిస్తారు. 'ఇరవయ్యో శతాబ్దికి

కలికితురాయి' అనే ప్రకరణంలో దాస్యపు సంకెళ్ళనుండి విముక్తి కోరుతూ కృష్ణశాస్త్రి చేసిన 'స్వేచ్ఛాగానం' రొమాంటిక్ ధోరణి ఆలోచనల్లోనిదే అని సోమసుందర్ గారు నిరూపిస్తూ కృష్ణశాస్త్రి ఎకానమీ ఆఫ్ వర్డ్స్ అండ్ థాట్స్‌కు ఉదాహరణగా చూపిస్తూ భాషను ఆధునీకరించడం ద్వారా కవిత్వాన్ని మార్చగలిగారని నిరూపించారు.

కృష్ణశాస్త్రి కవితాహృదయం అనే ప్రకరణంలో బ్రహ్మసమాజం; వ్యక్తి స్వేచ్ఛ, ఆత్మాశ్రయ ప్రేమ కవిత్వం; లోకవృత్త ప్రదర్శనంలో అభ్యుదయ దర్శనం అనే మూడు పాయల్లో కృష్ణశాస్త్రి కవితా ప్రవాహం సాగిందని సోమసుందర్ విశ్లేషించారు. కాల్పనిక సాహిత్యానికి స్వాతంత్ర్యం, సమభావం, సౌభ్రాతృత్వం మొదలైన వాటిని మూల ధాతువులుగా చెప్తూతూ అవి ప్రపంచంలో ఎండమావులవుతున్న దశలో వచ్చిందే కృష్ణశాస్త్రి కవిత్వం అనీ అందువల్ల ఆ కవిత్వంలో దుఃఖ వర్షం ఎక్కువగా కురిసిందని వివరిస్తారు. భావకవిత్వం వల్ల దేశ సంస్కృతి, సాహిత్య గతానుగతిక ధోరణులెలా మారిపోయాయో మరొకప్రకరణంలో సోమసుందర్ గారు గతితర్క అవగాహనతో వివరించారు. కృష్ణశాస్త్రిది లిరికల్‌ప్రోజ్ అని, గాన సౌందర్యరోచిస్సులతో సాగే వచనంగా వర్ణిస్తూ, పదాలను కృష్ణశాస్త్రి గవాక్షాల్లాగా, వెన్నెల తునకల్లాగా వాడగలరని కితాబు కూడ ఇచ్చారు. మొత్తం మీద కృష్ణశాస్త్రిని, వారి సాహిత్యాన్ని చదవడానికి సహకరించే రచనల్లో సోమసుందర్ గారి రచన అగ్రభాగాన నిలబడుతుంది.

## పురిపండా ఎత్తిన పులిపంజా :

సాహిత్య చరిత్రలో పురిపండా అప్పలస్వామికి రావాల్సిన పేరు ప్రతిష్టలను 'పురిపండా ఎత్తిన పులిపంజా' అనే విమర్శక రచన రూపంలో ఎలుగెత్తి చాటడం ద్వారా సోమసుందర్ గారు తెలుగు సాహితీరంగానికెంతో మేలు చేశారు. భావకవిత్వం ఊరేగుతున్న కాలంలో కవిత్వంలో కొత్త ప్రయోగాలను చేపట్టిన వారిని సోమసుందర్ గుర్తించి వారిని పంచపాండవులుగా (పురిపండా- ధర్మరాజు, నారాయణబాబు - భీముడు, శ్రీశ్రీ - అర్జునుడు, శిష్టా - నకులుడు, పఠాభి -సహదేవుడు) అభివర్ణించడంతో ఈ రచన కూడా కొత్తదనాన్ని ఆపాదించుకుంది. ఈ ఐదుగురు అభ్యుదయ కవితా కురుక్షేత్రంలో పీడిత పక్షంవైపు నిలబడితే వారికి పురిపండా ధర్మరాజులా భాసిల్లాడని సోమసుందర్ గారు సరికొత్త నిర్వచనాన్ని ఇచ్చారు. పురిపండా 1920ల నుండే కవిత్వం రాస్తూ వచ్చినా చాల కాలం తర్వాత 'పులిపంజా' కావ్యసంపుటి రూపంలో 1979లో అచ్చయింది. సహజంగా భూస్వామ్య సామ్రాజ్య వాదాలంటే సహించని పురిపండా 1930లోనే 'పులిపంజా' అనే అభ్యుదయ గీతం రచించి శ్రీశ్రీ కన్నా ముందే అభ్యుదయ కవితా మార్గంలో పయనించాడంటారు సోమసుందర్. సర్రియలిజంను శ్రీశ్రీ నారాయణబాబులు పరిచయం చేయగా, పురిపండా దాన్ని అందిపుచ్చుకొని ఆ ధోరణిలో కవిత్వాన్ని ప్రజ్ఞాస్ఫోరకంగా రచించారు.

జానపద సాహిత్య ధోరణులను బాగా అధ్యయనం చేసి, వాటి లయా విశేషాలను గ్రహించి ప్రజ్ఞతో పురిపండా ఎన్నో గీతాలు రచించారని సోమసుందర్ ప్రతిపాదించారు. శ్రీశ్రీని భవిష్యత్కలగా గుర్తించిన పురిపండా శ్రీశ్రీ మీద తనకు గల ఇష్టాన్ని 'ఇన్‌కిలాబ్' కవిత ద్వారా ప్రకటించి, శ్రీశ్రీని అందులో రెండువైపులా వెలుగుతున్న కొవ్వొత్తితో పోల్చడాన్ని సోమసుందర్ గారు ప్రత్యేకంగా ప్రస్తావిస్తారు. గురజాడ మొదలు పెట్టిన ముత్యాలసరం మీద ప్రయోగ ప్రజ్ఞను 1928 నాటికే పురిపండా సాధించారని 'పూసలు' కవితను ఉదాహరణగా చూపిస్తారు. కవితాసత్యం - జీవనసత్యంలకు గల తారతమ్యాన్ని సోమసుందర్ పురిపండా వారి 'భైరవి' కావ్య విమర్శ సందర్భంలో చేసిన వివరణ గొప్ప సాహిత్య పాఠంగా నిలిచింది. సోమసుందర్ గారు పురిపండాను పాబ్లోనెరుడాతో, మయకోవస్కి, గోర్కీలతో పోల్చారు.

## సాహిత్యంలో సంశయ కల్లోలం :

సాహిత్య రంగంలో ఎన్నో కల్లోలాలు కాల ప్రభావం వల్లనే వచ్చాయనీ, ప్రతి యువ కవీ- కళాకారుడూ తన

సంశయాలను ఈ దశలో తొలగించుకునే ప్రయత్నంలో ఉండడమనేది సాహిత్య సభల్లో తనకు ప్రత్యక్షానుభవంగా ఉండేదని సోమసుందర్ గారు చెప్తారు. అలాగే విశాలాంధ్ర, ఆంధ్రపత్రిక, ఆంధ్రజ్యోతి, స్రవంతి లాంటి పత్రికల్లో కూడ వారి సంశయాలకు సమాధానాలిచ్చేవారు. వాటన్నిటి ప్రతిరూపమే సోమసుందర్ ప్రకటించిన 'సాహిత్యంలో సంశయ కల్లోలం'.

ఉత్తమ కవితను నిర్ణయించుకోవడమెలా? అనే సంశయానికి... చదవగానే ఆకర్షించే ఓజస్సుతో కనిపించి, మననం చేసిన కొద్దీ కొత్తరుచులను కలిగించగలిగేదే ఉత్తమ కవిత అని సోమసుందర్ గారు సమాధానమిస్తారు. కవిత్వంలో దిగంబర కవిత్వం లాంటి జుగుప్సాకర ధోరణులను ఖండిస్తూ భావ పరిమళం, సంవిధానం, సౌందర్యం లాంటివి కవిత్వానికి ప్రాథమిక అవసరాలుగా భావిస్తారు. సమాజాన్ని తక్షణం మార్చే శక్తి విప్లవ కవిత్వానికుంటుందా? అనే ప్రశ్నకు అనేక మంది ఆలోచనా విధానాలు మారితే గాని సమాజంలో పూర్తి మార్పు రాదనీ, అవగాహన పెంచనిదే సమాజంలో విప్లవశక్తులు మేలుకోవనీ సోమసుందర్ గారు వివరించారు. ఒకానొక సందర్భంలో... వైవిధ్యం, సంప్రదాయాల అంధానుకరణను మానివేయడం, ప్రయోగశీలం, సామాన్యుల సాన్నిహిత్యం, యువత చైతన్యం లాంటి ఐదు కారణాలను చూపించి సోమసుందర్ గారు ఆధునికయుగాన్ని స్వర్ణయుగం అంటారు. భౌతిక వాదానికీ, హేతువాదానికి సంబంధించినదంతా ఆధునికమే! పీడిత వర్గాల్ని పట్టించుకునేది మాత్రమే అభ్యుదయ కవిత్వం అనే వివేచన అవసరమంటారు. అలాగే ఆధునికమంతా అభ్యుదయం కాదంటారు. గుప్తత కవిత్వ లక్షణంగా ఎంగెల్సు, గోర్కీ వంటి వారు ప్రతిపాదించడం సమ్మతమే కాని, వేగుంట మోహన ప్రసాద్ కవిత్వంలో ఉన్నది గుప్తత కాదనీ ఐకాంతిక ప్రతీక బంధురత్వమనీ కవిత్వానికి అది దోషకారణమవుతుందనీ సోమసుందర్ వివరించారు.

బూర్జువా నాగరికత ప్రసాదించిన నవలా ప్రక్రియను ఫ్యూడల్ సమాజోద్ధరణ కోసం వాడుకోవడం వల్ల విశ్వనాథ ఆధునికుడు కాడని, ఆయన కంటే వేమన్నే ఆధునికుడంటారు. హేతువాదం, ప్రగతివాదం ఆధునికతకు ప్రధాన లక్షణాలుగా ప్రతిపాదిస్తారు. సోమసుందర్ గారు దిగంబర కవిత్వం గురించి 20 వ్యాసాలు రాశారు. దిగంబరులకు శ్రామిక వర్గ చైతన్యం గురించి ఏమీ తెలియదన్నారు. పెటీ బూర్జువా తత్వము అరాచక దుస్సాహసము వారి కవిత్వంలో పొగచూరాయంటారు. ప్రజల నిమగ్నత బలంగా ఉండడాన్ని సోమసుందర్ తాను తెలంగాణా పోరాటాన్ని బలపరచడానికి కారణంగా చెప్పారు. అలాగే కవిత్వ భవిష్యద్రేఖలు రాబోయే కాలంలోని రసజ్ఞుల స్వభావాలను బట్టి నిర్ణయించాల్సిందే తప్ప ప్రాచీనతా నవీనతలను బట్టి కాదంటారు. ఇతివృత్తమా? సంవిధానమా? కవిత్వంలో ఏది ముఖ్యమనే సమస్యకు రెండూ కూడ ముఖ్యమంటారు. అవి రెండూ రెండు కొనలంటారు. సంప్రదాయమూ, సనాతనత్వమూ అనే రెండు పరిభాషలను కలగాపులగం చేయవద్దంటారు సోమసుందర్. సంప్రదాయం మారుతూ ఉంటుంది కాని కవులకు సనాతనత్వం మారదు. ఛందస్సులు సంప్రదాయంలోనివంటారు. కవులకు అది ఒక మాధ్యమంగా పనికివస్తుందంటారు. భావకవిత్వానికి ఆద్యులుగా వేంకట పార్వతీశ్వర కవులను పేర్కొంటూ తర్వాత క్రమంగా రాయప్రోలు, అబ్బూరి రంగావతరణం చేశారని సోమసుందర్ గారు స్పష్టం చేశారు. ఆధునిక కవికి చైతన్యం ఆధునికంగా ఉండాలని, ఆధునిక జీవితంలో వర్గ చైతన్యం ముఖ్యమంటారు. నేటి సమాజంలో చాల మంది శ్రమైకజీవనులు, నిర్ధనులు, పీడితులున్నారని వారి కోసమే తన కవిత్వం నిలబడుతుందంటారు.

### కవిత్వం కాలాతీత కాంతిరేఖ :

విమర్శకునిగా సోమసుందర్ తనను తాను నిరూపించుకున్న గొప్ప రచన 'కవిత్వం కాలాతీత కాంతిరేఖ'.

సాహిత్య రంగంలో అంతర్గతంగా సాగే సంఘర్షణను కనుక్కొని చరిత్ర ఏ దిశగా నడుస్తుందో పసిగట్టగలవాడే మార్క్సిస్టు విమర్శకుడు. సోమసుందర్ మార్క్సిస్టు విమర్శకుడనడానికి ఈ రచన సాక్ష్యంగా నిలుస్తుంది. 1970-80 మధ్యకాలాన్ని కొందరు రచయితలు కల్లోల యుగంగా పేర్కొనగా ఆ కల్లోలాల నిజస్వరూపాన్ని సోమసుందర్ గారు పత్రికలు, ఆకాశవాణి, సాహిత్య సభలద్వారా విశ్లేషించి 18 వ్యాసాల్లో తిరుగులేని చరిత్రను అక్షరబద్ధం చేశారు. సామాజిక జీవనమే ఆధునికంగా రాయడానికి కవులను ప్రేరేపిస్తుందని, అలాంటి కవిత్వమే సమాజాన్ని ముందుకు నడిపిస్తుందనీ సమాజమంటే స్థూలంగా వ్యక్తుల సమూహమే అని ప్రతిపాదిస్తూ మొదటి వ్యాసాన్ని 'కవిత్వం కాలాతీత కాంతిరేఖ' శీర్షికతో ముందు కెళ్ళారు. సంవిధానమంటే ఏంటో? అదెలా రూపొందు తుందో? కవి కళాకారుడనిపించుకోవాల్సిన అవసర మేంటో? కవికి ప్రవక్తకు తేడా ఏంటో? ఈ ప్రశ్నలన్నీ పాతవే అయినా కొత్తగా వివరణ ఇచ్చారు సోమసుందర్ గారు. కవి ఏ విధంగా సాధన కొనసాగించాలో, సహృదయుడు ఏ విధంగా ప్రయత్నించాలో వివరించిన తర్వాత సాంప్రదాయకంగా చెప్పుకుంటున్న భావయిత్రి, కారయిత్రి, శక్తిద్వయాన్ని నూతన పరిస్థితులకెలా అన్వయించాలో వివరించారు కూడా. తనకాలం నాటి సామాజిక వ్యవస్థలో ప్రజల మధ్య ఉండే సంబంధాల్ని కనిపెట్టి, వాటిని ప్రగతి శీలంగా మార్చి ముందుకు నడిపించడానికే ఆధునిక కవి సంకల్పించాడని 'కవిత్వం ఒక జీవనది' అనే వ్యాసంలో సోమసుందర్ గారు తెలియజేస్తారు. ఆధునిక కవిత్వంలో 'నేను' ను కవి కూడా సామాజికుడై చెప్పుతున్న నేనుగా భావించడం సము చితంగా ఉంటుందంటారు. 'విశ్వశ్రేయః కావ్యమ్' అనే నన్నయ సూక్తికి అసలు అర్థాన్ని వివరిస్తూనే మారిన నేటి కాలానికీ, సమాజానికీ దానిని ఏవిధంగా అన్వయించు కోవాల్సి ఉంటుందో లోనారసి వర్గదృష్టితో చర్చించారు. బహుజన శ్రేయస్సు కోరేవాడే ఆధునిక కవి అని, అతనికి యోచన (Thinking), విశ్వాసం (Confidence), దర్శనం (Vision), ప్రదర్శనం (Expression), సృజనం (Creation) మొదలైన ఐదు లక్షణాలు ఉండాలంటారు. సోమసుందర్ గారు ఒక వ్యాసంలో ఆధునిక కవిత్వ తత్వం గురించి చర్చించారు. విజ్ఞానశాస్త్రం, హేతువాదం, గతి తర్కాలను ఆధునికత లక్షణాలుగా చెప్పుతారు. రచయిత లలో ఉండే వివిధ మనస్తత్వాల వారిని గురించి 'నూత్న రుచిర కావ్యరత్న వీధి' అనే వ్యాసంలో విశ్లేషించారు. రచయితగా తన స్థితిని, గతి వాస్తవాన్ని, లక్షణాన్ని లక్ష్య రూపాలను నిరూపించుకుంటూ రాశారు. 'కవిత్వంలో నవత్వం' అనే మరో వ్యాసంలో నవత్వం అంటే ఏమిటి? నవత్వం దేనికి? కళాకారుడు నవ్యతను ఎలా సృష్టించ గలడు? సంప్రదాయాన్ని గుడ్డిగా అనుసరిస్తూ పోతే చివరికేం జరుగుతుంది? లాంటి ప్రశ్నలకు చక్కని సమాధానాలిచ్చారు. సమకాలిక తాత్వికావగాహనతో సంప్రదాయాన్ని సమీక్షించుకోవాలంటారు. అనుకరణ మాని అభినవంగా రచిస్తే నవత్వం ఉట్టి పడుతుందని, మౌలికతకు ప్రతిభ ఒక్కటే కారణంగా చెప్పుతారు. ఛందస్సు యొక్క నవీన పరిణామం 'ముక్తఛందస్సు'. అలాంటి స్వతంత్ర మార్పుకు గల చారిత్రక కారణాలు, గతితర్క హేతువులు ఏమిటో, ముక్తఛంద కవితలోని మౌలిక సమస్యలను సోమసుందర్ గారు స్థూలంగా చర్చించారు. ఇందులో ఛందస్సును ఒక మాధ్యమంగా మాత్రమే పేర్కొంటూ రసాన్ని కావ్యాత్మగా ప్రతిష్ఠిస్తారు. వర్గ సమాజంలో పీడిత వర్గాభిమానులమని చెప్పు కుంటున్న రచయితలు కూడ తలా ఒకదారిలో నడుస్తూ చీలిపోయిన నేపథ్యంగా సోమసుందర్ 'సమాజ పరిణామంపై సాహిత్యం ప్రభావం' అనే వ్యాసం రాశారు. సమాజ పరివర్తనలో భాగస్వామి కాదల్చిన రచయితకు ఉత్తమమైన దర్శనం ఏర్పడాలని, ప్రజలంటే ప్రేమాభి మానాలు పెంచుకోవాలంటారు. గురజాడ తండ్రిగా వెలుగుతున్న ఆధునిక సాహిత్యం ఇంకో 20 ఏళ్ళలోనే మరో శతాబ్దంలోకి సాగిపోతుంది, ఇప్పుడు మాత్రం అది

సంధి యుగంలోనే ఉండిపోయిందని, ఈ వారసత్వాన్ని ఆగామి తరాలకు అందించాలనే స్పృహను కలిగించాలని సోమసుందర్ 'ఆగామి శతాబ్దానికి సాహిత్య పురోగమనం' అనే విమర్శక వ్యాసాన్ని రాశారు. సమకాలిక కవితా ధోరణులను 'కాలాదోషాల నుంచి కవిత్వాన్ని కాపాడండి' అనే వ్యాసంలో సవిమర్శకంగా విశ్లేషించారు. జాతితో సమాజంతో యుగంతో కవిత్వానికి సంబంధముంటుంది. కవిత్వంలో అవి ప్రతిబింబిస్తాయి. అయితే కవిత్వం భావ అనుభవ- అనుభూతి సంబంధమే కల్గి ఉంటుందని ఈ వ్యాసంలో ప్రధానంగా ప్రతిపాదించారు. కవి విమర్శకుడు ఒకరి స్థానాన్ని మరొకరు పొందడం వల్ల నష్టమేమీ జరగదని, మంచి విమర్శకునికి కాకి చూపు పనికి రాదని, అతడు కవిని పాఠకుల సమక్షానికి తీసుకురావాలని సోమసుందర్ గారు 'కవీ విమర్శకుడు' అనే వ్యాసంలో వివరించారు. 1978లో 8వ అరసం సభల్లో చేసిన ప్రసంగమే 'అభ్యుదయ కవిత్వం - ప్రపంచ స్పృహ' అనే వ్యాసంగా రూపుదిద్దుకొంది. వెయ్యేండ్ల సాహిత్య చరిత్రను అమాంతంగా మార్చేసిన అభ్యుదయ సాహిత్య శక్తిని ఈ వ్యాసంలో చక్కగా విశ్లేషించారు. సాహిత్యంలో ఆధునికత ఏవిధంగా ప్రవేశించిందో అది ప్రాచీనతతో ఎలా సంఘర్షించి, జయించి వికసిస్తున్నదో 'తెలుగు కవిత్వంలో ఆధునికత' అనే వ్యాసంలో చిత్రించారు. 1910 సంవత్సరం ఆధునిక చైతన్యానికి పునాది. తెలుగులోనే కాదు ప్రపంచం మొత్తానికి ఇది వర్తిస్తుందనడానికి సోమసుందర్ గారు వర్జీనియా వుల్ఫ్ మాటలను ఆధారంగా తీసుకున్నాడు. సూడో రీసెర్చిని గురించి రాసిన మరో వ్యాసం 'కవి ప్రాముఖ్యత - కవితాశక్తి'. సమకాలీన కవిత్వ మార్గాల విమర్శ కోసం 'కవిత్వమొక నిరంతర సాధన' అనే వ్యాసాన్ని రచించారు. ఉత్తమ కవిత్వ నిర్మాణ రహస్యాలను యువతకు ప్రబోధించడానికి 'కవిత్వంలో పరిపక్వత' అనే వ్యాసాన్ని రాశారు. ప్రతికవీ తన రచనల్లో గుణదోషాలను బేరీజు వేస్కోవడానికి సంకోచించరాదు. పునః పునః పరిశీలనలోనే ఏ కవితైనా స్వచ్ఛరూపాన్ని పొందుతుందని సోమసుందర్ విశ్వాసం. సామాజిక ప్రయోజనం నిర్దిష్ట గమ్యంగా స్వీకరిస్తూనే భావితరాల కోసం మార్గదర్శకమైన సాహిత్యాన్ని సృష్టించాల్సిన బాధ్యత అందరి మీద ఉందని 'నవసమాజ నిర్మాణంలో రచయిత బాధ్యత' అనే వ్యాసంలో విశ్లేషించారు. ఈ విధంగా సమకాలీన తెలుగు సాహిత్య రంగంలోని కాలుష్యాలను దృష్టిలో ఉంచుకొని, వాటిని క్షాళనం చేయడానికి వ్యాసాల ద్వారా సోమ సుందర్ గారు తనవంతు ప్రయత్నం తాను చేశాడు.

**అమృత వర్షిణి :**

తనకంటె నాలుగేళ్ళు పెద్దవాడైన బాలగంగాధర్ తిలక్‌ను విద్యార్థి దశ నుండే చూసి వారి కవితా పఠనం విని, ముగ్ధుడై స్నిగ్ధుడై ఆదర్శంగా మనసులో నిల్పుకొని ఆరాధిస్తూ వచ్చిన, సన్నిహితంగా హితంగా సంచరిస్తూ అనుసరిస్తూ వచ్చిన సోమసుందర్ 1966లో తిలక్ మరణవార్త విని ఎంతో దుఃఖించారు. సోమసుందర్‌కు తిలక్‌తో గల సాన్నిహిత్యం ఎంతో గాఢమైనది. తిలక్ బ్రతికి ఉంటే అసలు మన సాహిత్యరంగమే మరోలా మెరిసి పోయేదని, డెబ్భై ఏళ్ళకు పైగా బ్రతికి కూడా ఇతరులు చేయజాలనంత గుణవంతమైన గరిష్ఠ కవిత్వాన్ని ఉత్పాదన చేసి 44 ఏళ్ళకే తిలక్ సాధించగలిగాడంటారు. అయితే తిలక్‌కు రావాల్సిన సాహిత్య ప్రతిష్ట ఆయన చనిపోయిన నాటికి అంతగా రాలేదు. అలాంటి పరిస్థితుల్లో సోమసుందర్ తిలక్ కవితాసమాలోచన చేయాలని సంకల్పించాడు. 1. ఆరు వారాల పాటు సోమసుందర్ గారు తిలక్ కవితలను సమాలోచిస్తూ, అందులోని ఆణిముత్యాలను వ్యాఖ్యానిస్తూ రాస్తూ పోయిన 11 భాగాల వ్యాసాలు విశాలాంధ్రలో ప్రచురితమై తిలక్‌ను కీర్తిశేషున్ని, అఖండ కీర్తిమంతున్ని చేశాయి. 2. ఆ సమయంలో తిలక్ మీద కువ్యాఖ్య సహిత విమర్శను చేసిన టి. ఎల్. కాంతారావును పత్రిక ద్వారానే సోమ సుందర్ సతార్కికంగా ఖండించారు. 3. ప్రచురణగా వచ్చిన 'అమృతం కురిసిన రాత్రి' లో తిలక్ కవితలన్నీ చేరకపోవడాన్ని గ్రహించి, వాటిలో కొన్నింటినైనా

పరిచయం చేయాలనే ఉద్దేశంతో 'తిలక్ మధుర కావ్యం వర్షహేల' అనే శీర్షికతో సోమసుందర్ ఒక విస్తృతమైన వ్యాసాన్ని రాశారు. ఈ మూడు భాగాలకు విస్తృత పీఠికను కలిపి అచ్చువేయించిన పుస్తకమే సోమసుందర్ గారి 'అమృత వర్షిణి'.

## కృష్ణశాస్త్రి వెలిగించిన కార్తీక దీపాలు :

కృష్ణశాస్త్రి గారిని తన గురుదేవులుగా భావించి, వారి జీవనరేఖలన్నింటిని ఆకళించుకొన్న సోమసుందర్, కృష్ణశాస్త్రి గురించి అందరికీ తెలియని సంగతులెన్నింటినో కృష్ణశాస్త్రి మరణానంతరం స్మృతులుగా అనుసంధించి రచించిన 8 వ్యాసాల / దీపాల సమాహారమే 'కృష్ణశాస్త్రి వెలిగించిన కార్తీక దీపాలు'. 'మతం వద్దు గితం వద్దు మారణ హెూమం వద్దు' అనే వ్యాసంలో కృష్ణశాస్త్రి మానవతా దృక్పథాన్ని చక్కగా విశ్లేషించారు. ఇంకొక వ్యాసంలో కృష్ణశాస్త్రి 'పల్లకి' లోని వస్తు సంవిధానాలను పరిశీలించిన సోమసుందర్ గారు భూస్వామ్యవ్యవస్థ నుండి కృష్ణశాస్త్రి కవిత్వం తప్పుకున్నదన్న సత్య స్థాపనకు ప్రయత్నించారు. 'కృష్ణశాస్త్రి వెలిగించిన కార్తీక దీపాలు'; అన్వేషణ కవిత గురించి; అంటరానితనంపై కృష్ణశాస్త్రి పోరాటం అనే వ్యాసాలు సోమసుందర్ గారి సునిశిత పరిశీలనాదృష్టిని తెలియజేస్తాయి. చలం రచనల్లో కృష్ణశాస్త్రి గురించిన ప్రస్తావనలను పరిశీలించిన సోమసుందర్ గారు 'చలం దృష్టిలో కృష్ణశాస్త్రి' అనే వ్యాసం రాశారు. దేవులపల్లి వారి వంశ చరిత్రను అంతా ప్రస్తావిస్తూ 'పాడుకొన్నారు మా కులస్వాములెల్ల' అనే వ్యాసాన్ని రాశారు. కృష్ణశాస్త్రి నిర్యాణ గాథను సోమసుందర్ తన జ్ఞాపకాల్లోకి అనుభూతుల్లోకి వెళ్ళి ఒక అద్భుత స్మృతి గీత లాగా వెలయించిన వ్యాసమే 'ఆపుకోలేక పొరలు సంతాపమెల్ల'. కృష్ణశాస్త్రి గురించి తనకు గల జ్ఞాపకాలన్ని కథన సంవిధానంతో సోమసుందర్ గారు ఈ వ్యాసంలో వర్ణించారు.

## ధర్మనిధి ఉపన్యాసాలు :

న్యూయార్క్‌లోని తెలుగు సారస్వత సాంస్కృతిక సంఘంవారు ధర్మనిధిని పంపించి ఆధునికాంధ్ర సాహిత్యంపై ఉపన్యాసాలు ఏర్పాటు చేయించమని శ్రీ వేంకటేశ్వర యూనివర్సిటీని అర్థించగా, వారు సోర్స్ పర్సన్‌గా సోమసుందర్ గారి చేత ఇప్పించిన రెండు ఉపన్యాసాల ప్రతిరూపమే 'ధర్మనిధి ఉపన్యాసాలు' పుస్తకం. అందులో మొదటిదైన 'ఆధునిక కవితావిర్భావం' గతి తార్కిక రీతిలోనే సాగింది. ఆధునిక కవిత కాలవాచి కన్నా గుణవాచిగానే చెప్పడానికి సోమసుందర్ గారు ఇష్టపడతారు. 19వ శతాబ్ది మధ్య భాగంలో తొలి స్వాతంత్ర్య పోరాటం (1857) వల్లనే ఎన్నో మార్పులు వచ్చాయి. నూతన ప్రయాణ సౌకర్యాలు, ఆంగ్ల విద్యాభ్యాసం ఆ మార్పులకు మూలాలుగా చెప్తుతారు. త్యాగయ్య నిర్యాణం, వీరేశలింగం జననం ఒకే సంవత్సరంలో జరగడం యాదృచ్ఛికమైనా అది చారిత్రక సంధిని సూచిస్తుందన్నారు సోమసుందర్. వీరేశలింగంతోనే హేతువాదారంభం అనీ; వీరేశలింగం సమాజం కోసం సాహిత్యాన్ని సృష్టిస్తే, గురజాడ సాహిత్యంలో సమాజాన్ని ప్రతిఫలింపజేశారని చెప్తుతూ, గురజాడను ఆధునిక భావజాలాన్ని పరిచయం చేసిన మహాపురుషునిగా నిలబెడతారు. భావ కవిత్వపుదారి నుండి అభ్యుదయం వైపు కవిత్వాన్ని మళ్ళించిన ఘనత శ్రీశ్రీ, నారాయణ బాబు, పురిపండా ముగ్గురికీ చెందుతుందంటారు. హేతువాదం లేనిదేదీ ఆధునికం కాజాలదని, అదే ప్రయోగాలకు మూలమౌతుందంటారు. మూఢ నమ్మకాలను బద్దలు కొట్టడంలోను ఆలోచనా ధోరణులను మార్చడంలోను సాహితీవేత్తలు ప్రయోగాలు చేస్తారన్నారు. కానీ గతాను గతికంగా రాసే రచనలు ఆధునికాలు కాజాలవని, విశ్వనాథకన్నా వేమన ఆధునికుడని సోమసుందర్ గారు నిర్ణయించారు. అలాగే శిష్టా, ఇంద్రగంటి, గణపతి శాస్త్రి, పఠాభి, తిలక్, సింగరాచార్యులు, మల్లవరపు మొదలైన వారినీ ఈ సందర్భంలో ప్రస్తావించిన సోమసుందర్, 1910 నుండే ఆధునిక కవిత ఆరంభమైందంటారు.

సోమసుందర్ గారు ఇచ్చిన రెండవ ఉపన్యాసం 'అభ్యుదయోద్యమ శీలి హృదయకవి అనిసెట్టి'.

నయాగరా కవులకు మార్గదర్శిగా, నవ్యకళాపరిషత్తు స్థాపకునిగా అనిసెట్టి సుబ్బారావు వ్యక్తిగత విషాద గాథను ఈ ఉపన్యాసంలో ప్రస్తావించి, అనిసెట్టిని కారుణ్య వాదిగా, అభ్యుదయ వాదిగా ప్రతిష్ఠిస్తారు. 1940లలో 'బిచ్చగాని పదాల' ద్వారా ప్రారంభమైన అనిసెట్టి కవిత్వానికి మార్క్సిజం ఏ విధంగా ఆధారభూమిక అయిందో సోమసుందర్ గారు ఎంతో స్పష్టంగా విశ్లేషించారు. అనిసెట్టి ప్రయత్నంలోనే అభ్యుదయ కవుల సంకలన గ్రంథం 'కల్పన' వెలువడిందన్న సత్యాన్ని స్థాపిస్తూ అందులో అనిసెట్టి రాసిన పీఠిక ఆధునికాంధ్ర కవితా పరిణామ చరిత్రకు నాందీ ప్రస్తావనలాంటిదని సోమసుందర్ గారు ఎంతో ప్రశంసించారు.

పై విధంగా ఆవంత్స సోమసుందర్ గారి రచనా వ్యాసంగంలో... ఆధునిక తెలుగు కవిత్వంలో పరిశోధన ప్రత్యేకించి వారి విమర్శక ప్రతిభ చెప్పుకోదగినది. నిర్భయత్వం, ధీరత్వం మూర్తీభవించిన విమర్శకుడు; నిర్మొహమాటానికి, అభ్యుదయ సాహిత్యానికి సోమసుందర్ గారు నిలువెత్తు నిదర్శనంగా నిలుస్తారు.

★★★

BHAVAVEENA
Vol. 19, Issue. 11(1), November 2022
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావ వీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

# కొలకలూరి ఇనాక్ గారి నవలలు - స్త్రీ చైతన్యం

- డా॥. కె. చెన్నకేశవరెడ్డి , ఆంధ్రోపన్యాసకులు, ప్రభుత్వ పురుషుల కళాశాల, కడప.

కథారచయితగా, నాటకకర్తగా,నవలా రచయితగా, విమర్శకుడిగా, బహుముఖ ప్రజ్ఞావంతుడిగా ప్రసిద్ధులైన కొలకలూరి ఇనాక్ గారు గణనీయమైన సంఖ్యలో నవలలు కూడా రాశారు. ఇనాక్‌గారు ఆధునిక సాహిత్య ప్రక్రియలలో అన్ని రుచులనూ చవిచూచిన నేర్పరి. ఇనాక్‌గారు రాసిన నవలల్లో చైతన్యవంతమైన స్త్రీపాత్రలు చాలా కనిపిస్తాయి. సిద్ధాంతాలు చదివి చైతన్యం తెచ్చుకోవడం ఒకరకమైతే, పరిస్థితులే కొంతమంది వ్యక్తులను చైతన్యవంతులుగా మార్చడం ఇంకొరకం. ఇనాక్‌గారి నవలల్లోని స్త్రీపాత్రలు పరిస్థితుల ప్రభావం వల్ల చైతన్యవంతులుగా మారినట్లు తెలుస్తుంది.

ఇనాక్ గారు 1960లో రాసిన నవల "అనాథ". ఈ నవలలో నలుగురు అనాథ స్త్రీల జీవితాలు ఎగుడు దిగుడుగా నడవడాన్ని చిత్రించాడు రచయిత. ఇందులో కనిపించే అనాథ స్త్రీలు పోలి, పోలితల్లి (పోలికుమార్తె) హేమలత, వసంత. మొదటి పాత్ర పోలి అనాథే అయినా ఒక శక్తివంతమైన ఊరి నాయకుడిని పెళ్ళి చేసుకోవడం వల్ల సనాథ అవుతుంది. తర్వాత ఒకే సమయంలో భర్తను పోగొట్టుకొని ఒక కురూపి కుమార్తెకు జన్మనిచ్చి మళ్ళీ అనాథగా మిగులుతుంది. ఈమె జీవితంలో నిలకడ లేకుండా గాలివాటుకు కొట్టుకు పోయినట్లుగా జీవిస్తుంది. ఒక దశలో తన కూతురు (పోలితల్లిని) అనాథ అనిచెప్పి అనాథాశ్రమంలో చేరిపిస్తుంది. ఈమెకు ఆడడం, సమాజాన్ని ఎదుర్కొని నిలబడడం చేతగాక కష్టాలు పడుతుంది.

పోలి కూతురు పోలితల్లి కూడా అనాథగా మిగిలినా, కురూపి అయినా జీవితాన్ని క్రమ మార్గంలో నడిపించుకొని కుదురుగా బ్రతకడం నేర్చుకొంది.అనాథ ఆశ్రమంలో డిగ్రీ వరకు చదివి ఉపాధ్యాయురాలుగా జీవితాన్ని మొదలు పెట్టింది. తను ఇష్టపడిన వ్యక్తితో పెళ్లి అవుతుందో లేదో అన్న మీమాంసలో ఉండిపోకుండా తనలాంటి ఒక అనాథకు బ్రతుకు నివ్వాలని నిశ్చయించుకొని ఒక పిల్లవాణ్ణి పెంచుకుంటుంది. చివరకు తను ఇష్టపడిన వ్యక్తే పోలితల్లిని జీవిత భాగస్వామిగా స్వీకరిస్తాడు.

'వసంత' అనాథ నవలలో మరొక పాత్ర ఈమె కూడా అనాథే. ఆర్థికంగా ఎదగాలనుకొనే పేద, దళిత అనాథ స్త్రీ ఎదిగే దశలో ఎన్ని అవస్థలు, అవమానాలు ఎదుర్కొన్నదో వసంత పాత్ర ద్వారా చిత్రించాడు రచయిత. ఈ పాత్ర శీలంపోగొట్టుకున్నట్లు సమాజం దృష్టిలో మోసపోయి బిడ్డను కని అనాథను చేస్తుంది. వసంత తన జీవితంలో ఎదుగుదల కోసం చేసే పోరాటంలో స్త్రీ కావడంవల్ల అదనపు సమస్యలను ఎదుర్కొంటుంది. అనాథ అయిన వసంత తను కోరుకున్నది దక్కించుకునేలోపు జీవితంలో ఎన్నో ఎదురు దెబ్బలు తింటుంది. అయితే తనకు సరైన ఆలంబన దొరికిన వెంటనే అనాథగా మిగిల్చి వచ్చిన తనబిడ్డను చేరాలనుకోవడం గర్వించదగ్గ అంశం.

అనాథలయిన స్త్రీలు సమాజంలో ఒంటరిగా జీవించడానికి ఎదుర్కొనే బాధలన్నీ ఈ నవలలో మనకు ప్రత్యక్షమవుతాయి. సమాజం నుంచి చీత్కారాలూ, అవహేళనలలూ, అవమానాలలూ, వంచనలూ భరించిన స్త్రీగా పోలి నిలుస్తుంది. ఆర్థికంగా స్వతంత్రం లేని స్త్రీగా, మూఢనమ్మకాలకు బలైన స్త్రీగా పోలి చిత్రణ జరిగింది. ఒంటరిదీ, అందమైనదీ అయిన స్త్రీ వితంతువైతే తప్పుచేయకుండా జీవించినా సమాజం శంకిస్తుందనడానికి పోలిజీవితం నిదర్శనం.

ఇనాక్ గారు 1961 లో రాసిన మరో నవల 'సమత'. ఈ నవలలో సంధ్య పాత్రను చైతన్యవంతమైన స్త్రీ

పాత్రగా గుర్తించవచ్చు.నవలా నాయకుడు రాజారావు డిగ్రీ చదువుకున్న దళిత యువకుడు.సమాజంలో సమత' సాధించడానికి ఏంచేయాలో ఆలోచిస్తూ, ఆచరణలో పెడుతూ ఇతరులకు కూడా బోధిస్తుంటాడు. రాజారావు వర్గ,వర్ణ,మత రహిత సమాజాన్ని కాక్షించే ఆదర్శ యువకుడు.ఇతనికి మెడిసిన్ చదువుతున్నసంధ్యతో పరిచయం ప్రేమవరకు వెళుతుంది. సంధ్య పేదింటి పిల్ల. ఆర్థిక బాధలను తట్టుకొని చదువు పూర్తి చేసింది. అప్పులు తీర్చడానికి ఆస్తులమ్మి, వృద్ధులైన తన తల్లిదండ్రులను తనతో తీసుకువెళ్లి ఉద్యోగం చేస్తూ జీవిస్తుంటుంది. సంధ్యను ఇష్టపడుతున్న రాజారావు మనసు మార్చడానికి అతని బంధువులు, మిత్రులు సంధ్య గురించి చెడుగా చెప్పడమేకాక ఆమె నీకు తగదని చెబుతారు. చివరకు తనకు రాజారావుకు మధ్యస్పర్థలు కలిగించాలనుకున్న వారి హృదయాలను గెలుస్తుంది సంధ్య. ప్రేమించిన లీలా దక్కక, మేనమామ కూతుర్ని ఆదర్శాలకు పోయి చేసుకోలేక,తనకు దగ్గరైన సంధ్య దక్కుతుందో లేదోనన్న ఆందోళనతో రాజారావు మానసికంగా క్రుంగిపోతాడు. రాజారావు ప్రాణాపాయ స్థితిలో ఉన్నదశలో సంధ్యే అతనికి వైద్యంచేసి కాపాడడం జరుగుతుంది. చివరకు అందరి మనసులు గెలిచి సంధ్య రాజారావును పెళ్ళి చేసుకుంటుంది.

సంధ్య చైతన్య వంతురాలైన స్త్రీ కాబట్టి జీవితంలో వచ్చిన సమస్యలను ఎక్కడికక్కడ చక్కదిద్దుకుంటూ తనను ఉద్ధరించుకొని తనచుట్టూ ఉన్న వాళ్ళను కూడా చైతన్య పరిచింది.

ఇనాక్ గారు 1969లో రాసిన నవల 'ఎక్కడుంది ప్రశాంతి'. ఈ నవలలో కథానాయకుడు రామయ్య (తర్వాత రామ్మూర్తిగా పిలవబడుతాడు) జీవితంలో ఎదురైన, జీవితంలోనికి ప్రవేశించిన స్త్రీలు నలుగురు. 1.సీత(సుందరి అక్క) 2.సరోజ (టీచర్) వీరిద్దరూ భిన్న పరిస్థితులలో రామ్మూర్తి వివాహం చేసుకున్న స్త్రీలు. 3.సరళ( డాక్టర్). ఈమె రామ్మూర్తిని ఇష్టపడినా స్నేహంగా మాత్రమే ఉంటుంది. 4.సుందరి. ఈ నలుగురిలో పేదరికానికి బలైపోయిన స్త్రీ సీత. సరోజ చదువుకున్న స్త్రీ కాబట్టి భర్త వదిలేసినా ఆర్థికంగా నిలదొక్కుకోగల్గిన ధీరురాలు. భర్త వదిలేసినా, అతడు మనసు మార్చుకొని మళ్ళీ రమ్మని పిలిచినా రానని నిక్కచ్చిగా చెప్పిన ధైర్య వంతురాలు. ఈమె సాధారణ స్త్రీ లాగా క్రుంగిపోకుండా పరిస్థితులకు తట్టుకొని జీవించే చైతన్యవంతమైన స్త్రీగా సరోజ పాత్ర చిత్రించబడింది. కష్టానష్టాలకు కుంగిపోయి జీవితాలను అంతం చేసుకోనే స్త్రీలకు ఈ నవలలోని సరోజ పాత్ర ఒక కనువిప్పు. ఈ నవలలో సరోజ పాత్ర నిర్ణయాలు మార్చుకోని దృఢచిత్తురాలుగా కనిపిస్తుంది.

ఈ నవలలో సుందరి పాత్ర ప్రేమకు సాక్ష్యంగా కనబడుతుంది. తనను ప్రేమించిన, తాను ప్రేమించిన రామ్మూర్తి కోసం చివరివరకూ ఎదురుచూస్తుంది. పల్లెలో శీలాన్ని కాపాడుకోలేక ఒంటరిస్త్రీగా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నా కోరుకున్న వాడికోసమే బ్రతుకుతుంటుంది. తనశీలాన్ని కాపాడుకోలేని రోజంటూ వస్తే నీదగ్గరికే వస్తాననీ రామ్మూర్తికి చెప్పి వెళుతుంది. అలాగే జీవిస్తుంది. చదువుకోలేక పోయినా ఆత్మస్థైర్యం కల్గిన స్త్రీ సుందరి. సరళ (డాక్టర్) రామ్మూర్తి ఆకర్షణలో పడినా తననుతాను సరిదిద్దుకొని, తనను ప్రేమించే శ్రీధర్‌ని వివాహం చేసు కుంటుంది. ఈ నవలలో ఆర్థికంగా నిలదొక్కుకున్న సమయస్ఫూర్తిగల స్త్రీగా సరళ కనిపిస్తుంది.

ఇనాక్ గారు రాసిన మరో నవల "ఇరులలో విరులు" నవలలో ఇద్దరు దళిత యువతులు, ఒక దళిత, ఒక దళితేతర కులాలకు చెందిన ఇద్దరు యువకుల మధ్య నడిచిన ప్రేమకథ ఇతివృత్తం. ఈనవలలో మూడు ప్రధానమైన స్త్రీ పాత్రలు కనిపిస్తాయి. రమ, జానకి దళిత కులానికి చెందిన విద్యార్థినులు. రాజేశ్వరి అదే కళాశాలలో లెక్చరర్. రమకు తండ్రి లేడు. పేదింటి పిల్ల. కష్టాలో రాటుదేలిన మనిషి. జీవితం పట్ల అవగాహన ఉన్న జాగృత్తయిన అమ్మాయి. తనకేం కావాలో తెలిసి నడుచుకునే అమ్మాయి. అంతేకాదు ఉన్న కొద్దిపాటి పొలం అమ్మగా వచ్చిన డబ్బుతో చదువు సాగిస్తుంది. చాలీచాలని ప్రభుత్వ ఉపకారవేతనంతో, పస్తులతో

చదువు ముగిస్తుంది. సమస్యలతో పెరిగిన 'రమ' జీవితంలో తప్పటడుగులు వేయకుండా ఆర్థిక స్వాతంత్ర్యాన్ని పొందడమే కాకుండా కోరుకున్న వ్యక్తితో జీవితాన్ని పంచుకుంటుంది. తన స్నేహితురాలు జానకి ఎదుర్కొనే సమస్యలను అర్థం చేసుకొని ఆమెకు అండగా నిలుస్తుంది. ఈ నవలలో రమ చైతన్యవంతురాలైన పాత్రగా చిత్రించారు రచయిత.

ఈ నవలలో మరో స్త్రీ పాత్ర లెక్చరర్ రాజేశ్వరి. ఇంటర్ చదివే వయసులోనే ప్రేమకి, ఆకర్షణకి తేడా తెలియకుండానే జగన్నాధరావును పెళ్లి చేసుకుంటుంది. తల్లిదండ్రులను ఒప్పించి చదువు కొనసాగించడానికి నిర్ణయించుకుంటుంది. ఆమె చదవడం భర్త జగన్నాధ రావుకు ఇష్టముండదు. చదువు సాకుతో స్నేహితులతో తిరుగుతుందని అవమానిస్తాడు. భర్త సతాయిస్తున్నా ఆమె లెక్కపెట్టదు. భర్త పైచదువులకు అంగీకరించలేదనీ, మానసిక వేదనకు గురిచేస్తున్నాడనీ ఇంకొక వివాహితు డైన రామచంద్రమూర్తి ఆకర్షణలో పడుతుంది. చివరకు రామచంద్రమూర్తి మోసాన్ని గుర్తిస్తుంది. అప్పటినుండి స్పృహతో, చైతన్యంతో జీవిస్తుంది. రాజేశ్వరి చిన్న వయస్సు లోనే కొన్ని తప్పటడుగులు వేసిన తర్వాత సవరించుకొని నిలబడగలిగింది.

ఇనాక్‌గారు రాసిన చైతన్య స్ఫూర్తిగల మరో నవల "సౌందర్యవతి" ఈనవలలో 'అనంత' చక్కని అందగత్తె. చురుకైన అమ్మాయి. కలుపుగోలుగా ఉంటుంది. ఒక్క సారిగా పదిమందికైనా సమాధానం చెప్పే నేర్పు, చలాకి తనం ఈమెలో ఉన్నాయి. ఆమె నవ్వితే ఎంతటి అంద గాడైనా ఆమె కొంగుచుట్టూ తిరగాల్సిందే. చదువులోనే కాదు అన్నింటిలోనూ ఈమె నేర్పరి. ఇది రచయిత అనంత పాత్రను తీర్చిదిద్దిన తీరు. అనంత అక్క శమంత. ఈమెకూడా అందమైనదే కానీ చెల్లి అనంతతో పోలికకు నిలవదు. అనంత తండ్రి తన స్నేహితుడి కుమారుడు, కళాశాలలో లెక్చరర్‌గా పనిచేస్తున్న 'రామం'ను తన ఇంటికి పెళ్ళి చూపులకు పిలిపిస్తాడు. స్నేహం వల్ల వచ్చిన చనువుతో తనకున్న ఇద్దరు కూతుర్లను చూపించి, నచ్చిన అమ్మాయిని పెళ్ళి చేసుకొమ్మంటాడు అనంత తండ్రి. అనంత అందంలోనూ, చురుకుదనంలోనూ తనకంటే మిన్నగా ఉందనీ, తను ఆమెకు తగనని భావించిన రామం శమంత నచ్చిందని చెప్పి పెళ్ళి చేసుకుంటాడు.

అనంత తను రామానికి నచ్చలేదన్న విషయాన్ని జీర్ణించుకోలేకపోతుంది. అంతేకాదు ఎందుకు నచ్చలేదన్న ప్రశ్నతో కుంగిపోయిన అనంత అహం దెబ్బతింటుంది. చదువు వద్దన్న అనంతను బలవంతంగా కాలేజిలో చేర్పించడమేకాక ఆమెకు పెళ్ళి ఇష్టం లేకపోయిన బలవంతంగా ఒప్పించి ఇంజనీరు వేణుతో పెళ్ళి జరిపిస్తాడు రామం. వేణును పెళ్ళిచేసుకొన్నా అతనితో కాపురం చేయలేక రకరకాలుగా దిగజారుతూ చివరకు పిచ్చిదవుతుంది అనంత. చైతన్యంతో కాకుండా భావోద్వే గాలతో ప్రవర్తిస్తే జీవితాలు నరకప్రాయమవుతాయని ఈ పాత్ర ద్వారా రచయిత సందేశమిచ్చాడు. అన్ని అర్హతలు, తెలివితేటలు ఉన్న అనంత సక్రమంగా జీవించలేక పోవడానికి కారణం ఆమెలో జీవితం పట్ల చైతన్య పూరిత మైన అవగాహన లేకపోవడమే.

కొలకలూరి ఇనాక్ గారి రచనల్లో అభ్యుదయ భావాలు,పీడితుల కష్టాలు కనిపిస్తాయి. సమకాలీన సమాజంపై సమగ్ర అధ్యయనం ఇనాక్ రచనల్లో ప్రస్ఫుటమవుతుంది.

**ఆధార గ్రంథాలు :**

1. డా॥ మధుజ్యోతి కొలకలూరి - ఆచార్య కొలకలూరి ఇనాక్ సాహిత్యం పై విమర్శనం
2. డా॥ఎస్వీ. సత్యనారాయణ - స్త్రీ వాద వివాదాలు
3. కె. లక్ష్మీనారాయణ - 1980 తర్వాత తెలుగు స్త్రీవాద నవల (వ్యాస సంకలనం)
4. డా॥ అప్పిరెడ్డి గారి భారతమ్మ - కొలకలూరి ఇనాక్ సాహిత్యం స్త్రీవాద దృక్పథం

★

# గీతాంజలి గేయం - తెలుగు అనువాదాలు

- డా॥. ఇసరం శ్రీనివాస్, తెలుగు విశ్వవిద్యాలయం, హైదరాబాద్.

The day is no more, the shadow is upon the earth. It is time that I go to the scream to fillmy pitcher.

The evening air is eager with the sad music of the water. Ah, it calls me out into the dusk.

In the lonely lane there is no passer by, the wind is up, the ripples are rampant in the river.

I know not if I shall come back home. I know not whom I shall chance to meet.

There at the fording in the little boat the unknown man plays upon his **lute.**

ప్రభువును కలుసుకోవడానికి భక్తుడు చేసే సన్నాహాలు ఈ గేయంలో కన్పిస్తాయి. ఈ గేయ మూలంలో చివరగా the unknown man plays upon his lute. అని ఉంటుంది.

ఈ గేయం మూలంలో చివరి వాక్యంగా There at the fording in the little boat the unknown man plays upon his lute.అని ఉంది. రేవులోని చిన్న పడవలో తెలియని వ్యక్తెవరో lute పరికరాన్ని వాయిస్తున్నాడని అర్థం. అయితే ఒక భారతీయ కవి lute అని తన కావ్యంలో వాడకపోవచ్చు. ఎందుకంటే భారతీయ సంగీత పరికరాల్లో lute లేదు. ఏ కవియైనా తన చుట్టూ ఉన్న సాంస్కృతిక నేపథ్య పరిధి నుంచే రాయడం జరుగుతుంది. ఒకవేళ కథా రచయిత అయితే అమెరికాలో గానీ, న్యూయార్క్ లో గానీ, ఒక సంఘటన జరిగింది అంటూ అక్కడున్న పరికరాలను రాయొచ్చు కానీ ఠాగూర్ తన వంగ గీతాంజలిని భారతీయ నేపథ్యం నుండే రాయడం జరిగింది. బహుశా ఠాగూర్ ఆంగ్లానువాదంలో Flute అని ఉంటే గీతాంజలికి ముందుమాట రాసిన విలియం బట్లర్ యేట్స్ బహుశా దానిని luteగా మార్పించెయొచ్చు. ఎందుకంటే భారతీయులకు lute పరిచయం లేనట్లుగానే ఆంగ్లేయులకు Flute పరిచయం లేదు. Fluteని నది తీర ప్రాంతంలో వాయించుకునే సంస్కృతి భారతీయు లకు ఉంది. అలాగే lute ను వాయించుకునే సంస్కృతి పాశ్చాత్యులకు కలదు. దీనంతటికి మూలంలో ఉన్న lute అనే పదానికి "1852లో వచ్చిన బ్రౌన్ ఇంగ్లీషు తెలుగు నిఘంటువులో, ఆంగ్ల నిఘంటువులో వీణ లాంటి ఒక వాయిద్య పరికం అని కనిపించడం" ఒక కారణం. కాని వీణ కాదని అర్థం. వీణకు Lyre అని మరో ఆంగ్ల పదం కలదు. పైగా ఒక చిన్న పడవలో వీణను వాయించడానికి అవకాశం లేదు. ఇక తెలుగు అనువాదకుల విషయానికి వస్తే చలం దీనికి అనువాద వాక్యంగా 'రేవులో చిన్న పడవలో నవ్యపురుషుడు ఎవరో వీణ వాయిస్తున్నాడు' అన్నారు. ఇక్కడ వీణ అన్న పదాన్ని వాడడం వల్ల చలం పై ఆధారపడ్డ తరువాతి అను వాదకులు కూడా అదే పదాన్ని వాడడం మరో కారణంగా కనిపిస్తుంది. ఎందుకంటే గీతాంజలి అనువాదకుల్లో ఠాగూర్ తత్వాన్ని అందుకున్న వారిగా చలం ముందు వరుసలో ఉంటారని అంతపెద్ద సాహితీ వేత్త వాడిన పదాన్ని కాదని కొత్తగా ఎవరు ప్రయత్నించలేదు. దీనికి కారణం అనువాదకుల మనసులో ముందుగానే చలం గీతాంజలికి అగ్ర స్థానం ఇవ్వడమే.

Lute అనే మూల పదానికి తెలుగు అనువాదంగా చాలా మంది వీణ అని వాడారు. కొందరు అదే అర్థాన్ని వచ్చే వేరే పదాలను వాడిన వారు కూడా ఉన్నారు. వారిలో ముఖ్యంగా కేతవరపు రామకోటిశాస్త్రి 'ఆ రేవున నెవడాతడు, కూర్చొని యొక చిరుపోతము నందున వల్లకి మీటును ? " అని తెలుగు చేశారు. ఇక్కడ 'వల్లకి' అన్న సంస్కృత విశేషణ పదానికి వీణ, విపంచి అని అర్థాలు కలవు. అలాగే కనకపల్లి రత్న కుమారి 'వీణా, నాదం'

అన్నారు. నాదం అంటే ధ్వని అని అర్థం. ఇంకా కాస్త భిన్నగా "మదురౌండ శ్రీబ్వని సారంగిని"అని చెప్పారు. సారంగి అనే దేశ్య పదానికి ఒక వాద్య విశేషము అని అర్థం. ఇలా lute పదాన్ని రకరకాలుగా అనువదించిన వారు ఉన్నారు. అసలు ఆ పదానికి తెలుగు అనువాదం చేయని వారు కూడా ఉన్నారు. వారిలో ముఖ్యంగా కమలేఖర్ రామ్ చందర్ జీ రావు, శివరామకృష్ణ, నాగరాజు రామస్వామి మొదలైన వారు కనిపిస్తారు. తెలుగు గీతాంజలి అనువాదాల లోపాలను ఎత్తి చూపి తాను నష్టనివారణ చర్యకు పూనుకోదలచిన యండమూరి సత్య నారాయణరావు (శ్రీవాత్సవ) కూడా 'వీణ' అనే పదాన్నే వాడారు. ఇలా lute అనే పదానికి ఎక్కువ మంది అనువాదకులు వీణ అని చెప్పినా కొందరు మూలానికి దగ్గరగా తెలుగు వారి సాంస్కృతిక పదాన్ని వాడిన వారు కూడా ఉన్నారు. వారిలో ముఖ్యులు డి. హనుమంతరావు, జె. భాగ్యలక్ష్మి, విజయ లక్ష్మి పండిట్. యం.వి.యల్. ఎన్. మూర్తి, భూషి కృష్ణదాసు, బెందాళం కృష్ణరావు, వెల్చాల కొండలరావు మొదలైన వారు ఉన్నారు. వీరు తెలుగు వారికి దగ్గరగా ఉన్నటువంటి సాంస్కృతిక పదమైన వేణువు, వేణుగానం, మురళీరావం, మురళీ, అన్న పదాలు వాడారు. ఇక్కడ వేణువు అనే అర్థంలో తెలుగు అనువాదం చేసినవారు ఠాగూర్ భావానికి దగ్గరగా కొంత స్వేచ్ఛను తీసుకొని చెప్పారు అని భావించవచ్చు. Luteకి వీణ అని చెప్పిన వారు ఆ పదాన్ని మక్కికి మక్కి తీసుకొని నిఘంటువుల ప్రకారం గీతాంజలిని అనువాదం చేసినట్లు గమనించవచ్చు. ఇలా ఠాగూర్ మూలంలోని lute పదానికి తెలుగు సాంస్కృతిక పదాలకు భేధ సారూప్యత కన్పిస్తుంది.

**ఆధార గ్రంథాలు :**

1. Rabindranath tagoor. Gitanjali. Rupa publications 2002.
2. చలం. విశ్వకవి రవీంద్రుల గీతాంజలి. మైత్రి గ్రంథమాల. విజయవాడ. 1958.
3. కేతవరపు వేంకట రామాకోటిశాస్త్రి . గీతాంజలి . అశోక్ కృష్ణ ఆఫ్ సెట్ ప్రింటర్స్ వరంగల్ .1963.
4. కనకపల్లి రత్న కుమారి . గీతాంజలి . సాయిరాం ప్రింటర్స్ హైదరాబాద్ .2016 .
5. మధు రౌండా . గీతాంజలి . విశాలాంధ్ర పబ్లికేషన్స్ హైదరాబాద్ . 2012
6. బ్రౌన్ . ఇంగ్లీష్ - తెలుగు నిఘంటువు 1852.

★★★

# పోరాట వీరుడు ఓరుగల్లు అభిమన్యుడు

- గునుగుంట్ల శైలజ, తెలుగు అధ్యాపకురాలు, మాతృశ్రీ డిగ్రీ కళాశాల, కాకతీయ విశ్వవిద్యాలయం, హనుమకొండ.

దేశమంతా బ్రిటీష్ పాలనలో ఉంటే తెలంగాణ మాత్రం నిజాం పాలనలో ఉన్నది. నిజాం నిరంకుశ ప్రభుత్వంలో ఇక్కడి ప్రజలు దోపిడీ, పీడన, బానిసత్వంలో మగ్గిపోయారు. ఈ క్రమంలో 1945-46 ప్రాంతంలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం నిజాం వెన్నులో వణుకు పుట్టించింది. కమ్యూనిస్టు ఉద్యమాలు, ప్రజా ఉద్యమాలు భూస్వామ్య వ్యవస్థ అంతానికి పూనుకున్నాయి. దీంతో నిజాం పాలకులు రజాకార్ల సైన్యాన్ని రంగంలోకి దించారు. రజాకారులు గ్రామాలపై పడి హింసకు పాల్పడుతున్న తరుణంలో ఖాసిం షరీఫ్ సైన్యంతో వీరోచిత పోరాటం చేసిన వరంగల్ పోరు బిడ్డ బత్తిని మొగిలయ్య గౌడ్. బత్తిని మొగిలయ్య గౌడ్ వరంగల్ తూర్పు కోటలో 1919లో చెన్నమ్మ మల్లయ్య దంపతులకు ఐదవ సంతానంగా జన్మించాడు. బత్తిని మొగిలయ్య గౌడ్ అన్న బత్తిని రామస్వామి గౌడ్. ఈ కాలపు దీరుడిగా ఖిల్లా ఓరుగల్లులో పాఠాలు నేర్చుకున్నాడు. రేక్కాడితే కానీ డొక్కాడని కుటుంబంలో పుట్టిన మొగిలయ్య కోటలోని పాఠశాలలో 4వ తరగతి వరకు చదివాడు. బత్తిని మొగిలయ్య గౌడ్, బత్తిని రామస్వామి గౌడ్ లిద్దరు ఆర్యసమాజ్ కార్య కలాపాలలో చురుకుగా పాల్గొనేవారు. మొగిలయ్య ఆజానుబాహుడు బలమైన దేహంతో పాటు దేశభక్తిని మదినిండా నింపుకున్న యువకుడు. అన్యాయాన్ని ఆధిపత్యాన్ని సహించలేనివాడు, గౌడ కులవృత్తిని చేపట్టి ఆర్య సమాజ కార్యకలాపాలలో భాగస్వామ్యుడయ్యాడు. జాతి విముక్తికై నెత్తురు చింతించిన అమరులకు నివాళు లు అర్పిద్దాం. జాతీయ జెండా ఎత్తడంపై నీలి నీడలు నిషేధాజ్ఞలు కొనసాగుతున్న నిజాం నిరంకుశ పాలనలో ప్రాణాలకు తెగించి జాతీయ జెండా ఎత్తిన దేశభక్తులను కాపాడడానికి 200 మంది కరడు కట్టిన రజాకార్లతో అత్యంత ధైర్యసహసాలతో వీరోచితంగా పోరాడి అమరుడయ్యాడు బత్తిని మొగలయ్య. అతని అమ రత్వమే నాలుగు కోటలున్న ఓరుగల్లుకు పెట్టని ఐదవకోట.

తెలంగాణ అంటేనే ఒక నిరంతర పోరాటాల గడ్డ. తెలంగాణ చరిత్ర అంతా అసంఖ్యాక బహుజనల అసమాన త్యాగాల ఫలితమే. ఈ గడ్డమీద జరిగిన ఆదిపత్య వ్యతిరేక పోరాటాలలో అసువులు బాసిన అమరులంతా... ఈ గడ్డమీద మరణం కూడా ఒక మధుర జ్ఞాపకమని వాళ్ళ త్యాగాలు అమరత్వపు స్మృతులను మనకు అందించారు. ఏడవ నిజాం మీరు ఉస్మాన్ అలీ ఖాన్ పాలనలో తెలంగాణలో భూస్వామ్య విధానం వేళ్లానుకపోయింది. ఓరుగల్లు మొదటి నుండి చైతన్య వంతమైన ప్రాంతం ఇక్కడ స్వతంత్ర కాంక్ష భావజాల అభివృద్ధిలో భాగంగా 1929లో మేలుగు భూమయ్యతో ఆర్య సమాజ కార్యక్రమాలు మొదలయ్యాయి. క్రమంగా అది స్వతంత్రకాంక్ష ఉద్దీపనగా, అదొక ఉద్యమ వృక్షమై విరబూసింది. దేశభక్తి కలిగిన యువతీ యువకులు చైతన్యవంతులను చేసే నిజాం పాలను ఎదిరించే నైతిక స్థైర్యాన్ని ఇచ్చింది. ఓరుగల్లు కోటలో బోలుగొడ్డు ఆచారి అనే ఆర్య సమాజ కార్యకర్త యువకులను చేరదీసి ఆసనాలు, సాముగారడీలు, దేశభక్తికి సంబంధించిన వివిధ సాంస్కృతిక ప్రక్రియలను నేర్పించడం మొదలుపెట్టాడు. క్రమంగా ఆర్య సమాజ కార్య కలాపాలలో కాళోజీ, హైగ్రీవ చారి, చందాకాంతయ్య, మడూరు శంకర్ లింగం, బుర్ర కృష్ణ స్వామి, దేవరకొండ చంద్రమౌళి, వేముల వెంకట్రామయ్య, ఇటకాల మధు సూదన్ రావు అతని శ్రీమతి అనసూయాదేవి, బత్తిని

మొగలయ్యా ఆర్య సమాజ కార్యకలాపాల ద్వారా వరంగల్ రాజకీయాలను చైతన్యవంతం చేశారు. ఆ తరువాత 1944 నుండి ఆర్య సమాజ ఆధ్వర్యంలో రాత్రి బడులు మొదలయ్యాయి. ఈ క్రమం వరంగల్ కోట నుండి హనుమకొండ కొత్తకొండ మానుకోట పరకాల జనగాం హుజురాబాద్ వరకు విస్తరించింది.

1946 ఫిబ్రవరి 5న మహాత్మా గాంధీ మద్రాసు నుండి బయలుదేరి అహ్మదాబాద్ కు వెళ్తూ వరంగల్ రైల్వే స్టేషన్లో ఆగి ఇక్కడి ప్రజలను ఉద్దేశించి పదినిమిషాల పాటు మాట్లాడారు. ఈ సంఘటన తర్వాత ప్రజలలో స్వతంత్రకాంక్ష పెరిగి క్రమంగా ఆర్య సమాజ్ కాంగ్రెస్ రాజకీయ కార్యకలాపాలు తిరిగి అవి ప్రజా బహుళయం లోకి విస్తరించడం మొదలుపెట్టినాయి. ఈ క్రమంలోని 1946 ఫిబ్రవరి రెండో వారంలో హైదరాబాద్ కాంగ్రెస్ కమిటీ ఒక రహస్య సర్క్యులర్ని జారీ చేసింది. పట్టణాలలో గ్రామాలలో కాంగ్రెస్ సేవాదళ్ కార్యకర్తలంతా రహస్యంగా నైనా త్రివర్ణ పతాకాల ఎగరవేయాలని జాతీయ గీతాన్ని ఆలపించాలని దాని సారాంశం. బత్తిని మొగలయ్యా అన్న రామస్వామి అంకితభావం కలిగిన కాంగ్రెస్ కార్యకర్త వీరిద్దరి కారణంగా వరంగల్ కోటలో రాజకీయ చైతన్యం క్రమక్రమంగా పెరగసాగింది. ఈ అన్నదమ్ముల ఇండ్లు తూర్పుకోటల పరిసర ప్రాంతాలలో ఉండడం వలన స్వతంత్ర ఉద్యమ కాలంలో చైతన్య వేదికలుగా మారాయి. నిజాం రాజు అధికారికంగా త్రివర్ణ ప్రతాకా విష్కరణను నిషేధించాడు జెండా ఎత్తడం అంటే చివరకు మరణానికి కూడా వెరవకుండా చేసే సహాసోపేత కార్యమే. కోటలో నిజాం అనుయాయులు ఉన్నప్పటికీ మొగిలియ్యా రామ స్వాముల ఆధ్వర్యంలో రహస్యంగా జెండా ఎత్తడం మొదలుపెట్టారు. ఒక నిర్బంధ ఉద్విగ్న వాతావరణంలో స్వతంత్ర నినాదాల మధ్య జై కొడుతూ ఆనందం ఆవేశం కలగలిపిన ఉద్వేగ ఉత్సాహపూరిత ఆనందాన్ని అనుభవించేవారు. ఈ చైతన్యమే క్రమంగా ఆ తర్వాత కాలంలో నిజాం సంస్థానమంతా విస్తరించింది.

ఆరోజు 11- 08- 1946 ఆదివారం సరిగ్గా ఉదయం ఏడున్నర గంటలకు తూర్పుకోట ముఖద్వారం దగ్గర జెండా ఎగరవేయాలని, ఈ కార్యక్రమంలో కోటలో ఉన్న వాళ్లందరికీ భాగస్వాములను చేయాలని నిర్ణయించు కున్నారు. అప్పుడు హయగ్రీవచారి కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులుగా భూపతి కృష్ణమూర్తి కోశాధికారిగా ఉన్నారు. వీళ్ళతో పాటుగా ఆర్య సమాజ కార్యకర్తలు కాంగ్రెస్ వాలంటీర్స్ తో పాటు కోటలోని ప్రజలు సుమారు 6000 మందితో పాటుగా సమ్మయ్య, వెంకట్రామ్ నర్సయ్య, మడూరి రాజలింగం, కెప్టెన్ మల్లయ్య, వైస్ కెప్టెన్ ఆర్ ఎల్ బుచ్చయ్య మొదలైన నాయకులంతా కలిసి జండా ఆవిష్కరణ చేశారు. పిల్లలు పెద్దలు దేశభక్తి గీతాల నాలపించారు, నింగిలో గౌరవంగా జాతీయ జెండా రెపరెపలాడింది. అప్పుడే సుమారు 200 మంది రజాకార్లు వారి అనుమాయుల మరణాయుధాలతో కాశీం షరీఫ్ అనే రజాకార్ల నాయకుని ఆధ్వర్యంలో జండా ఎత్తిన నాయకులను చంపడానికి నిజాం అనుకూల నినాదాలు చేస్తూ జండా ఎత్తిన ప్రాంతానికి చేరుకున్నారు. ఎగిరిన జెండాను చూసిన రజాకార్లు కోపం కట్టలు తెంచుకుంది. జెండాను దించి కాళ్లతో తొక్కి తగలబెట్టి అంతా కలిసి బత్తిని రామస్వామి ఇంటి వైపు అరుస్తూ తిడుతూ వచ్చారు. జెండా ఎత్తిన ప్రధాన నాయకులైన భూపతి కృష్ణమూర్తి, హయగ్రీవ చారి, పంచాయతీ ఇన్స్పెక్టర్ కె. సమ్మయ్య, వెంకట రామ నరసయ్య, ఎమ్మెన్ రాజలింగం, రామస్వామి ఇంట్లో చాయ్ తాగుతూ భవిష్యత్తు జండా వందన కాంగ్రెస్ కార్యక్రమాల గూర్చి చర్చించు కుంటున్నారు. అప్పుడు ఆ ఇంటి చుట్టూ మోహరించిన రజాకార్లు ఇంట్లోకి వెళ్లి వాళ్లను చంపే ప్రయత్నం చేశారు. లోపల ఉన్న కృష్ణమూర్తి కాంపౌండ్ కు గొళ్లెం పెట్టాడు. రజాకారుల రాళ్లతో ఇంట్లో వాళ్ల మీద దాడి మొదలు పెట్టారు. ఏ క్షణమైనా తలుపులు బద్దలు కొట్టి జెండా ఎత్తిన నాయకులందరినీ మట్టుబెట్టాలని చూశారు. జెండా వందన కార్యక్రమంలో పాల్గొన్న మొగిలయ్య

అనంతరం తన కులవృత్తి అయిన తాళ్లెక్కడానికి తాటి వనానికి వెళ్ళాడు. మొగిలయ్య భార్య లచ్చవ్వ 15 రోజుల బాలింత పొరటిబిడ్డతో మంచంపై ఉంది. మొగిలయ్య తల్లి చెన్నమ్మ, భార్య లచ్చవ్వ ఈ దాడిలో భయపడి పోయారు. శనిగరం పుల్లయ్య అనే ఆర్య సమాజ కార్యకర్త తాటి వనంలో ఉన్న మొగిలయ్యను కలిసి రజాకార్ల దాడి గురించి చెప్పాడు. దాడి గురించి విన్న మొగులయ్య ఒక్క క్షణం విచ్చేస్టుడై మరుక్షణం తన ఇంటి వైపు పరుగు తీశాడు. రజాకార్ల దాడి బీభత్సంగా దాగింది. రజాకార్ల దాడి బీభత్సంగా సాగుతుంది. ఏ క్షణం నైనా ఆ ఇంట్లో ఉన్న వాళ్లంతా వందల మంది రజాకార్ల చేతుల్లో చనిపోయేటట్టుగా ఉందని భావించి తన ఇంటి వెనక దర్వాజనుండే రజాకారుల కంటపడకుండా ఇంట్లోకి వెళ్లి మెరుపు వేగముతో ఇంటి సూర్యులోని తల్వార్ను సర్రున గుంజి మెరుపుల రజాకార్ల సమూహం మధ్య ప్రత్యక్షమయ్యాడు. కాకతీయ ప్రతాపానికి ప్రతీకగా నిలిచి కరవాలాల కత్తుల కవ్వత్తులలో మునిగి తేలిన యుద్ధభూమి పై నిలిచిన మొగిలయ్య అరుస్తూ రజాకార మూకపై పడి నరకడం మొదలుపెట్టాడు. ఈ దాడికి నాయకత్వం వహిస్తున్న కాసిం షరీఫ్తో సహా పచ్చినెత్తురు తాగే రజాకార్లంతా చీమల పుట్ట చెదిరినట్టుగా చెదిరిపోయారు. నెత్తురు రుచి మరిగిన మానవ మృగాల మధ్య మొగిలయ్య వీరవిహారం చేశాడు. దూరంగా చెదిరిపోయిన రజాకార్లు మొగిలయ్యపై ఒకేసారి మూకుమ్మడిగా దాడికి పాల్పడ్డారు. కాసిం షరీఫ్ బల్లెంతో మొగిలయ్య వైపు వస్తున్నప్పుడు మొగిలయ్య తన శత్రువును నరకడానికై తన కత్తిని పైకెత్తాడు. అది తన ఇంటి ముందు గల పందిరి గుంజల మధ్య చిక్కుకుంది. అదే అదునుగా భావించిన ఖాసీం షరీఫ్ తన బల్లెంతో మొగిలయ్య గుండెల మీద బళ్లెంతో పొడిచాడు. అదే మొదలు రజాకార్లు మూకుమ్మడిగా మొగిలయ్య మీద దారి చేయడంతో అతడు అమరుడైనాడు.

మొగిలయ్యను చంపిన కాసిం షరీఫ్ అతని గుండెల నుండి చిమ్మిన రక్తాన్ని అరుస్తూ ఆనందంగా తన ముఖమంతా పొలముకున్నాడు. షరీఫ్ ను రజాకారులు తమ భుజాలపై మోస్తూ ఈప్పటి వరంగల్ చౌరస్తాకు ఊరేగింపుగా తీసుకొచ్చారు. అప్పటి వరంగల్ తాలూకా దార్ అబ్దుల్ మోహిత్ మిల్ ఎదురేగి అంతకుడైన కాసిం షరీఫ్ కు పూలమాలవేసి ఆలింగనం చేసుకున్నాడు. మొగిలయ్యను చంపిన ఈ అంతకుడే మూడు రోజుల తర్వాత 14-08-1946 సాయంత్రం నాలుగు గంటలకు మండి బజారులో ఉన్న నారాయణరెడ్డి అనే డాక్టర్ను కూడా ఈ షరీఫ్ హత్య చేశాడు. అతను కూడా ఆర్య సమాజ కార్యకర్త. జండా ఎత్తిన నాయకులకు ప్రాణభిక్ష పెట్టి అమరుడైన నిష్కలంక దేశభక్తుడు బత్తిని మొగిలయ్య. బత్తిని మొగిలయ్య హత్యనాంతరం పరిణామాలతో కాంగ్రెస్లోని యువకులు అతివాద రాజకీయాల వైపు మళ్లారు. పీవీ నరసింహారావు మాజీ ప్రధాని అండర్ గ్రౌండ్ వెళ్లడానికి మొగిలయ్య అత్యానంతరం పరిణామాలే కారణం. అతని అమరత్వం చిరస్మరణంగా నిలిచి ఉండాలని వరంగల్ నడిబొడ్డున 1954లో మొగిలయ్య స్మారక మందిరాన్ని ఏర్పాటు చేశారు.

మనం కోల్పోయిన హక్కులేవీ పోరాటం చేయకుండా రావు కదా. ఈ క్రమంలోనే మొగిలయ్య లాంటి సాధారణ వ్యక్తి వీరుడిగా మారుతాడు. అతను జాతికి ఒక వెలుగు దివిటి అవుతాడు. ఆ వెలుగు క్లిష్ట పరిస్థితులలోఆయా సంక్షోభాల సమాజాల చైతన్యానికి చమరవుతుంది. ప్రాణాలకు తెగించి చేసే పోరాటం ఏదైనా సజీవమైందే. పోరాటాల వీరుల మరణించవచ్చు చంపిన శత్రువులు విజయగర్వంతో విర్రవీగవచ్చు. కానీ వాళ్ళ త్యాగం సమస్త ప్రజల ఆకాంక్షలతో వెల్లి విరుస్తుంది. భగత్ సింగ్, సుఖదేవ, రాజ్ గురుల నుండి దొడ్డి కొమరయ్య, చాకలి ఐలమ్మ, కొమరం భీముల నుండి బత్తిని మొగిలయ్య దాకా మనం మననం చేసుకునేది....ఈ మట్టిని మానవీయతను ప్రేమించిన అమరులను.... త్యాగ ధనులనే...

★

BHAVAVEENA
Vol. 19, Issue. 11(1), November 2022
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావ వీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

# బంజరాల వివాహ వ్యవస్థ - ఆచార సంప్రదాయాలు

- డా॥. కరంటోటి అరుణా బాయి, అసిస్టెంట్ ప్రొఫెసర్ ( తెలుగు), ప్రభుత్వ డిగ్రీ కాలేజ్, శాంతినగర్, జోగుళాంబ గద్వాల జిల్లా.

ఏ వివాహ వ్యవస్థలోనైన నిశ్చితార్థం ముఖ్యం. అలాగే బంజారాల వివాహాలలో మొట్ట మెదటి ఘట్టం సంబంధాల ఏర్పాటు. బంజారాలలో ప్రధానంగా నాల్గుగోత్ర నామాలు గలవు. వీరు పమార్, రాథోడ్, చౌహాన్, వడిత్యా అనేవి. తమ మాతృ గోత్రమైన వారు వేరే గోత్రం వారికి ఇచ్చు పుచ్చుకునే ఆచారం గలదు. బంజారాల తమ వంశ వృక్ష మైన గోత్రంలోని పిల్లలను కాకుండా వేరే గోత్రాల వారిని వివాహం చేసుకుంటారు. అనగా పమార్ వారు, పమార్ వారిని చేసుకుంటారు. అదే విధంగా చౌహాన్ వారు చౌహాన్ నేతరులను పమార్ రాథోడ్ వారిని, అదే విధంగా రాథోడ్ వడిత్యా వరు పమార్, వడిత్యా, చౌహాన్ వారిని అలాగే వడిత్యావారు పమార్, రాథోడ్, చౌహాన్ వారిని వివాహం చేసుకునే కట్టు దిట్టమైన సంప్రదాయం బంజారాలలో యిప్పటికి చెక్కు చెదరకుండా ఉన్నది. వీరు తమ బంధుమిత్రుల సహాయ సహకారాలతో వధూవరులను వెతుక్కొని అమ్మాయి తండ్రి తన బంధువులను వెంట పెట్టుకొని మంచి రోజునాడు బాలాజీ భగవాన్‌కు పూజ చేసుకొని సంబంధం ఏర్పాటుకు అబ్బాయి వారి ఇంటికి వెళ్ళుతారు. బంజారాల తమ యుక్త వయస్సు వచ్చిన పిల్లలకు వివాహం చేయాలని నిర్ణయించుకున్నప్పుడు వేరే గోత్రీకుల యింటికి అబ్బాయివారు గాని, అమ్మాయివారు గాని వెళ్ళి మంచి చెడులు, కట్నకానుకల గురించి మాట్లాడుకుంటారు. ఆ తాండా ఈ తాండా పెద్ద మనుషులు అందరు కలిసి ఊరికి బయట ఒక ప్రదేశంలో గుమిగూడి వివాహ సంబంధం ఏర్పర్చుకుంటారు. దీనినే సగాయి(పెండ్లి సంబంధం) అని అంటారు. దీనినే వీరు గోళ్ ఖయెరొ నొక్తొ అంటారు. ఈ లాంటి సమయంలో అమ్మాయి వారు అబ్బాయివారు తమాషాగా పసుపు కుంకుమను నూనెలో కలిపి రంగులు పూసుకుంటారు. వీరు వారు చలోక్తులతో మాట్లాడుకుంటారు.

అబ్బాయి వారింటికి వెళ్ళిన తర్వాత ఆ తాండా నాయకుని ఆధ్వర్యంలో కట్న కానుకలు మాట్లాడుకుని తాండా బయట తాండా జనం, బంధు మిత్రులందరు మర్రి చెట్టు క్రింద వలయాకారంగా కూర్చొని బెల్లం తెచ్చి కల్లు సారా అందరికి అందిస్తారు. ఈ శుభ సందర్భంలో అందరి నోళ్ళు తీపిగా ఉంచుటకు మొదటగా బాలాజీ భగవాన్ గురు పేరు మీదుగా కొబ్బరి కాయను తీసుకొని మంగలివాడు వలయాకారంగా కూర్చున్న పెద్దలందరికి 'నారళ్‌లో నారళ్' అని అందరి చేత ఆ కొబ్బరి కాయను తాకిస్తారు. ఆ కొబ్బరి కాయను చివరగా కొడుతారు. ఆ తర్వాత రూపాయి బిళ్ళను అబ్బాయివారికి ఒక్కటి, అమ్మాయి వారికి ఒక్కటి చెరొక బిళ్ళను అందిస్తారు. ఈ సంబంధానికి ఈ రూపాయి బిళ్ళయే సాక్షమని భావిస్తారు. ఆ తరువాత మంగలివాడు తన దగ్గర ఉన్న అద్దాని తీసుకొని అందరు ముఖం చూసుకొనే విధంగా చుట్టు తిప్పుతూ తాండా నాయకునికి అందిస్తాడు. బెల్లం పంచి అందరిని పలకరిస్తారు. అమ్మాయి, అబ్బాయి వారికి కొన్ని బంజారాల గత చరిత్రను గుర్తు చేస్తారు. ఈ విధంగా బెల్లం తీపి కార్యం అయిన తర్వాత అమ్మాయివారు అబ్బాయి తల్లికి బట్టలు సొమ్ములు ఇచ్చేది ఖరారు చేస్తారు. తర్వాత అబ్బాయి వారు అమ్మాయివారికి నాల్గు కోడెదూడలను ఇచ్చే సంప్రదాయం ఉన్నది. దీనిని "కరార్-ధరార్" అంటారు. అలా కోడెలు లేని పక్షంలో వాటి ఖరీదు కట్టిస్తారు.

ఏ కారణం చేత సంబధం నచ్చకపోతే అబ్బాయివారు, అమ్మాయి వారికిచ్చిన రూపాయి బిళ్ళ సాక్ష్యాన్ని మంగలి వానితో పంపిస్తారు. అలాగే అమ్మాయివారు అబ్బాయి

వారికి ఇచ్చి పంపిస్తారు. ఇలా ఇరువురికి జరిమానగా 'ఘుంటేర్ పచ్చీస్ అనగా' 25రూపాయాల జరిమాన గాను, సాక్యార్ సాట్ అనగా 60 రూపాయలను జరిమానగా యిరువురిలో ఎవరిది తప్పు అయితే వారు చెల్లించే ఆచారం బంజారాలలో కనబడుతుంది. బంజారాల వివాహ వ్యవస్థలో పెళ్ళి జరుపుటకు పురోహితుడు ఉండడు. వీరి వివాహ సందర్భాల్లోగాని, ఏదైనా దైవ పూజలలోగా వీరు ప్రత్యేకంగా హిందువుల్లాగా పురో హితుడిని పిలువరు. వీరిలోనే తాండాలోగాని ప్రక్క తాండాలలో గాని ఉన్న గోర్ పురోహితుడు ఉంటాడు. ఇతనినే భగత్ అని బావ(పూజారి) అని పిలుస్తారు. ఇతడు లేకపోతే తాండా నాయకుడే వివాహ కార్యక్రమాన్ని జరిపిస్తాడు. తెలంగాణ బంజారాలలో వివాహ తంతు విశేష ప్రాధాన్యాన్ని సంతరించుకుంది. అది వారి ఆర్థికస్థితిని బట్టి నెల లేదా రెండు మూడు నెలల పాటు జరపబడుతుంది. ఒక్కొక్కసారి ఈ సమయంలో కఠోర నియమాలు పాటించడం చేత వరుడు పారిపోయే సందర్భాలు కూడా ఉంటాయి. పూర్వకాలంలో బంజారాలు సాధారణంగా రెండు మూడు తండాలవారు కలిసినప్పుడు వివాహ సంబంధాలు కుదుర్చుకొనేవారు. లంబాడీలు ఒక చోటి నుండి మరో చోటికి ప్రయాణిస్తూ కొత్తవాళ్లతో పరిచయం చేసుకొనేవారు. అలాంటి సమయాల్లో వివాహ సంబంధాలు కుదుర్చుకొనేవారు. బహుశా ఆ కారణంగానే బాల్య వివాహాలు జరిగేవని ఊహించడానికి అవకాశం కలుగుతుంది. బంజారాలు స్థిరనివాసం ఏర్పరచుకొన్న తర్వాత వారి ముఖ్య వృత్తి వ్యవసాయం, పశుపోషణ వీరి ఈ స్థిరనివాసాలు తండాలు. తండాలో నివసించే ప్రముఖుని పేరుతోనే తండా పేరు వ్యవహరింపబడుతుంది. సాధారణంగా ఈ తండాల్లో పలు గోత్రాలకు చెందిన లంబాడీలు నివసిస్తారు.

**సగాయి** : బంజారాల వివాహ వ్యవస్థలో 'సగాయి'ని తెలుగువారి నిశ్చితార్థపు ఆచారంగా పేర్కొనవచ్చు. బంజారాల వివాహ నిశ్చయ ఆచారానికి 'సగాయి' అని పేరు. 'సగాయి'ని 'గ్వాళ్ ఖాయేరొ నొక్త' అని కూడా అంటారు. 'గ్వాళ్ ఖాయేరొ నొక్త' అనగా బెల్లం తినే తంతు అని అర్థం 'సగాయి' అనే పదం 'సగె' అనే హిందీ శబ్దం నుండి వచ్చింది. సగాయి రెండు వేర్వేరు గోత్రాల మధ్య జరిగే వివాహ సంబంధాన్ని తెలియజేస్తుంది. వరుని వైపు గల పెద్దలు కొందరు వధువు తండాకు వెళ్లి ముందుగా అక్కడి పెద్ద మనుషుల (నాయకుల)ను సంప్రదించి, ఆ తండాలోని 'ఢాడి' (అంతరంగికుడు) ద్వారా వధువు తల్లిదండ్రులకు తాము వచ్చిన సమాచారాన్ని తెలియ జేస్తారు.

**హచారా పచారా** : బంజారాలు సగాయి తంతు జరిపే టప్పుడు 'కరార్, ధరార్' అయిన తర్వాత 'హచారా, పచారా' జరపడం అనాదిగా వస్తున్న ఆచారం. అక్కడ సమావేశమైన బంధువులందరికీ ఒక ప్రముఖమైన వ్యక్తి లేదా తండా 'నాయక్' లేదా 'ఢాడీ' (తండా ఆంతరంగి కుడు) 'హచారా, పచారా'ను అందరికీ వినిపిస్తాడు. 'హచారా, పచారా' ఒక ప్రత్యేకమైన మాటల వ్యక్తీకరణగా చెప్పవచ్చు. 'హచారా, పచారా'ను లంబాడీలు ఒక ముఖ్య మైన వివాహసంబంధకార్యంగా భావించి వివిధ సందర్భాల్లో ఆచరించడం జరుగుతుంది. సగాయి నుండి పెళ్లి పూర్తయ్యే వరకు ముఖ్యంగా ఏడు సందర్భాల్లో 'హచారా పచారా'ను చెప్పడం జరుగుతుంది.

**సాడీ తాణేరో** : సగాయి తర్వాత జరిగే ముఖ్యమైన వివాహ సంబంధమైన ఆచారం సాడి తాణేరో. వరుడ్ని లంబాడీ భాషలో 'వ్యాత్డు' అంటారు. లంబాడీల్లో పెళ్లి కొడుకును అలంకరించే విధానాన్ని 'సాడీ తాణేరో' అని అంటారు. బంజారాలు వరుణ్ణి యోధుని (యుద్ధానికి వెళ్లేవాడు)గా అలంకరించే ఆచారం ఉంది. 'తుమాన్' అనే ఎర్ర లాగును తొడిగించి, తలకు అరవై మూరల రుమాలును చుడతారు. 'కమ్మర్ కాట' అనబడే జట్టిని నడుముకు బిగించి అందులో కటారి (కత్తి)ని వేలాడ దీస్తారు. పూసలు, అద్దాలతో కుట్టబడిన 'దాండియా'

అనబడే ఒక పరికరాన్ని చేతికిస్తారు. తెలుగువారి పెళ్లిలో వరునికి అడకత్తెరనివ్వడం ఇలాంటి ఆచారాన్నే సూచిస్తుంది. 'దాండియా' చేతిలో ఉంటే ఏ విధమైన దృష్టి దోషం ఉండదని వీరు భావిస్తారు. పూర్వం తురుష్కులు వీరిపై తరుచుగా దండెత్తేవారు. అందుకనే ముసుగు వేసుకొనే ఆచారం వచ్చింది.

బంజారాల పెళ్లిళ్లకు ఇతర శుభకార్యాలకు సాధారణంగా పురోహితులుండరు. తెగలోని పెద్దలుగానీ, 'బావా' లేదా 'భగత్' (బంజారాలు స్వాములుగా భావించే వారు)లు గానీ పెళ్లి కార్యాన్ని నిర్వహిస్తారు. లంబాడీలలో ఇప్పటికీ కన్యాశుల్కం ఉంది. పెళ్లి ఖరారు చేసేటప్పుడు అమ్మాయి తరపువారికి అబ్బాయి తరపు వారు ఒక రూపాయిని 'సాకేర్ రపియా' (కన్యాశుల్కం)గా ఇస్తారు. ఒకప్పుడు కన్యకు ఇచ్చే ఈ శుల్కమే ఈ రోజు ఈ రూపంలో మిగిలి ఉందని చెప్పవచ్చు. ఆధునిక ప్రభావం వల్ల లంబాడీ యువకులు కూడా వరకట్నం తీసుకుంటున్నది వాస్తవం. కాని లంబాడీలు అనాదిగా వస్తున్న ఆచారాన్ని మాత్రం ఇంకా వదులుకోలేదు. ఆడపిల్లలను అమ్ముకునే దుస్థితికి ఈనాడు బంజారాలు దిగుతున్నారంటే వారిలో మూఢనమ్మకాలు ఎంతగా పేరుకుపోయాయో గమనించవచ్చు. వీరి వివాహ పద్ధతిలో అబ్బాయి, అమ్మాయి వారిండ్లలో వివిధ కార్యక్రమాలు ఈ క్రింది విధంగా జరుగుతాయి.

**వైవాహిక పద్ధతి** : 1.సంబంధాల ఏర్పాటు (సగాయి), 2.పురోహితుడు లేకపోవడం, 3.కట్న కానుకలు (కరార్-ధరార్), 4. అలంకరణ (పెళ్లికొడుకును తయారు చేయడం), 5. పెళ్లికొడుకు దుప్పటి కప్పుకోవడం, 6. అబ్బాయివారి పెళ్లి విందు (వదాయి), 7. తోడి పెళ్లికొడుకు (లేరియా).

**అమ్మాయి వారింట్లో జరిగే కార్యక్రమాలు** : 1. బెల్లం పానక కార్యం (ఘోటార్ నొక్తా), 2. పెళ్లి కార్యం (వాయార్ నోక్తా), 3. మంగళ స్నానాలు (చొట్టిర్ హెంగోళీ), 4. విందు కార్యక్రమం (గోటేర్ నోక్తా), 5.హుక్కా వర్తమానం (హుక్కాదేరొ), 6. ఏడుపు పద్ధతి (మళేరో), 7. రెట్టగాజులు తొడిగించడం (చుండేరో నొక్తా), 8. అప్పగింతలు (నౌలేరిన ఏళాయేరో నొక్తా).

**అబ్బాయి వారింట్లో జరిగే కార్యక్రమాలు** : 1.అమ్మాయిని ఇంట్లోకి ఆహ్వానించే కార్యం (ఘరేమా లేరొ నొక్తా), 2.పళ్ళుపుల్లలు ఇప్పించడం (దంతణీయా దేరో), 3. పెళ్ళి కుమార్తె సామగ్రిని చూపించడం (తాంగడి భోళేరో నొక్తా), 4. శోభనం (భేళేరో), 5. ఇల్లరికం (ఘంర్ జమాయి), 6. అన్నభార్యను తమ్ముడు చేసుకోవడం (దేవర న్యాయం).

**ఇల్లరికం (ఘర్ జమాయి)** : బంజారాల్లో కూడా ఈ ఇల్లరికం పద్ధతి ఉంది. ఇది 3 రకాలుగా వుంటుంది. 1.కొడుకులు పుట్టకుండా ఆడ పిల్లలే జన్మిస్తే, ఆడ కూతురువారు తమ అల్లుడిని ఇల్లరికం తీసుకునే పద్ధతి, 2.కొడుకు, కూతురు ఇద్దరుంటే కొడుకుకు తొడు కోసం అల్లుడిని ఇల్లరికం తీసుకుంటారు, 3. సంతానం లేకపోతే తమ్ముడి కూతుర్ని పెంచి పెళ్ళి చేసి ఇల్లరికం తీసుకుంటారు. బంజారాల్లో ఈ పద్ధతి సులభంగా ఉండదు. ఇల్లరికం పోయే వ్యక్తి తల్లిదండ్రులు సమ్మతించాలి. పోయే వ్యక్తి కూడా కొన్ని షరతులు పాటించాలి. 1.తాండాలోని వ్యక్తులందరితోను, నాయకునితో కలసి మెలసి మెలగాలి, 2.ఇల్లరికం పోయినప్పటి నుండి అత్తమామల చాకిరి, ఇంటిపని, పొలంపనులు ఇంటి బాధ్యత తానే నిర్వర్తించాలి, 3. అందరితోను స్నేహంగా ఉండి, అత్త మామల ఆస్తిని కాపాడాలి. ఈ విధంగా ఇల్లరిక కార్యం బంజారాల్లో ఉంటుంది.

**అన్న భార్యను, తమ్ముడు చేసుకోవడం** : బంజారాల్లో వదినను, మరిది వివాహం చేసుకునే పద్ధతి వుంది. అంటే వితంతువు పునర్వివాహాలు అంగీకరిస్తారు. ప్రమాదంలో అన్న చనిపోతే వదినను పెళ్ళిచేసుకునే సంప్రదాయం వీరిలో కనిపిస్తుంది. ఒకవేళ అతనికి ఇంతకు ముందే పెళ్ళైవుంటే 2వ భార్యగా చేసుకుంటారు వయస్సులో వదిన పెద్దదైన సరే ఆమెను పెళ్ళి చేసుకుంటారు. దీనికి కారణం

ఆస్తి, పిల్లలు పాలనా కుటుంబ మర్యాదను కాపాడడమే. ఈ పద్ధతి ఇష్టంవున్నా లేకపోయినా అంగీకరించవలసిందే ఒక వేళ భార్య చనిపోతే ఆమె చెల్లెల్ని పెళ్ళి చేసు కుంటారు. మారుతున్న ప్రస్తుత తరుణంలో ఈ పద్ధతి లేదు.ఈ విధంగా బంజారా సమాజంలో వైవాహిక పద్ధతి ఇతరులకంటే భిన్నంగా ఉంటుంది. ఈ సంప్రదాయం నేడు లేదు. మారుతున్న కాలంలో వీరు గ్రామీణ నగర జీవితాలకులోనై తమ వేషం, భాషను, కట్టుబాట్లను మర్చిపోతున్నారు. విలక్షణమైన వీరి సంప్రదాయం గురించి అధ్యయనం చేయవలసిన అవసరం నేడు ఎంతైన ఉంది.పెండ్లి సందర్భంగా వధువుకు తండాలోని అమ్మలక్కలు ప్రతి రోజు రాత్రీ 'డావ్‌లో' అనే శోకగీతాన్ని నేర్పిస్తారు. దీని ద్వారా వధువు తన మనసులోని భావాన్ని ప్రకటిస్తుంది. ఉదాహరణకు ఒక శోక గీతం.

పూలైజే పాలేలీయ జీవడాన ఫగరేమ
మాతేఘాలో యాడియో అహియ్యా

**భావం :** ఓ అమ్మలారా పువ్వులాంటి పసి మనస్సునాది. అప్పుడే నన్ను పెండ్లి అనే ఆగాధంలో తోయకండని వేడుకుంటున్న సందర్భంలోనిది. మరొక విలక్షణమైన ఆచారం. వధువును అత్తవారింటికి సాగనంగే సందర్భంలో ఎద్దుపై నిలబెడతారు. ఈ ఆచారం ఏ జాతిలోనూ కనిపించదు. ఎద్దుపై నిలబడ్డ వధువు చేతులూపుతూ ఈ విధంగా విలపిస్తుంది.

మడేగీయే తారేమాయి సాతి సాయేబీన
బావి బాసియాయి కేది మాడగో ఆహియా

ఇంటిని ఆశీర్వదిస్తూం, నీతో గడిపిన క్షణాలు మరువ లేనివని విలపిస్తుంది. ఈ సందర్భంగా ఆ ప్రదేశమంతా కరుణరస భరితమైన వాతావరణంగా నెలకొంటుంది. చూసే వారంతా కంటతడి పెట్టకపోరు. వధువు వేదన అందరిని కదిలివేస్తుంది. ఈ వివాహ పద్ధతి నేడు చూద్దా మన్న ఎక్కడా కనిపిండు. ఎవరు మచ్చుకైనా ఆచరించడం లేదు. ఈ పద్ధతిలో మార్పు వావడం ఒకందుకు మంచిదే అని నా అభిప్రాయం.

**ఇల్లరికం - కట్నకానుకలు :** బంజారాల్లో ఒకప్పుడు కట్న కానుకులకు బదులుగా ఆడ పెళ్లివారు, మగపెళ్లి వారికి గుర్రాలు, ఏనుగులు ఇచ్చేవారట. కాని ఇప్పుడు వాటికి బదులు ఎద్దులు, ఆవులు, కట్న రూపంలో ఇస్తారు. అలా ఎద్దులు, ఆవులు లేనివారు వాటిని ఖరీదు(ధరను) కట్టిస్తారు. దీనినే కారర్, ధరార్ అని వ్యవహరిస్తారు. ఇది బంజారాల వివాహాల్లో చాలా ముఖ్యమైన ఘట్టం. కరార్ అనగా ఒప్పందం. ఈ ఒప్పందం ప్రకారం ఆడపెళ్ళి వారు తమ అమ్మాయికి నాలుగు ఆవులను లేదా ఎద్దులను ఇచ్చేందుకు అంగికరిస్తారు. దీనిని కరార్ (ఒప్పందం) అని అంటారు. ధరార్ అనగా ధర (విలువ, ఖరీదు) అని అంటారు. ఈ ఖరీదును డబ్బురూపంలో చెల్లిస్తారు. ఆడ పెళ్ళి వారి దగ్గర ఆవులు ఎద్దులు లేకుంటే వాటి ఖరీదును చెల్లిస్తారు.

**ఇల్లరికము (ఘర్ జమాయి) :** బంజారాల్లో కూడా ఇల్లరికం పద్ధతి ఉన్నది. ఈ ఇల్లరికం మూడు రకాలుగా ఉంటుంది. కొడుకులు పుట్టకుండా ఆడ పిల్లలే జన్మిస్తే, ఆడ కూతురు వారు తమకు ముసలితనంలో ఆలనా పాలనా చూసుకోవటానికి తమ ఆస్తినంతా అల్లుడి పేరు మీద రాసి ఇచ్చి ఇల్లరికం తెచ్చుకుంటారు. ఒక కొడుకు, కూతురు ఉన్నట్లైతే కొడుకుకు తోడుగా ఉండటానికి అల్లుడిని ఇల్లరికం తెచ్చుకుంటారు. ఆస్తిలో సగభాగం అల్లుడి పేరున రాయిస్తారు. సంతానం లేని వారు కూడా తమ తమ్ముడి కూతురిని దత్తత తీసుకొని ఆమెకు వివాహం జరిపించి, అల్లుడికి తమ ఇంటి వద్ద తీసుకొచ్చి తమ ఆస్తిని అతని పేరున రాయిస్తారు. బంజారాల్లో ఇల్లరికం అంత సులభంగా ఉండదు. ఇల్లరికం పోయే వ్యక్తి తల్లిదండ్రులు కూడా సమ్మతించాలి. ఇల్లరికం పోయే వ్యక్తికి కొన్ని షరతులు విధిస్తారు.తాండాలోని వ్యక్తులందరితోను నాయకునితో కలిసి మెలసి మెలగాలి.ఇల్లరికం పోయినప్పటి నుండి అత్తమామల చాకిరి వారి ఇంటి పని పొలం పనులు సంసార బాధ్యతను ఇతనే నిర్వర్తించాలి.అందరి చేత మెప్పు పొందాలి. అప్పుడే ఇల్లరికంగా వచ్చిన వాడికి ఆస్తిపాస్తులు లభిస్తాయి.

**అలంకరణలు :** పెళ్ళి కొడుకు దుప్పటి కప్పుకోవడం- దీనినే బంజారా భాషలో ఖ్వాళ్ ఓడేరొ నొక్తా అని అంటారు. అనగా దుప్పటి కప్పుకోవటం. ఈ కార్యక్రమం పెళ్ళి కొడుకు వారి ఇంట్లో వదాయి లేదా సాడి తాణేరొ అనే కార్యం ఉంటుంది. వదాయి రోజు అనగా మగ పెళ్ళి వారి ఇంట్లో విందు భోజనం రోజు దుప్పటి కప్పిస్తారు. ఈ దుప్పటి దాదాపు 12 మూరల వరకు పొడవుగా ఎర్రగా ఉంటుంది. దీనిని పెద్దలందరూ కలిపి మడత పెట్టి పెళ్ళి కొడుకుకు పై నుండి క్రింది వరకు తన శరీరాన్ని ఇతరులకు కనబడకుండ కప్పుతారు. తలకు ఎర్రటి తలపాగాను భుజం మీద ఖడ్గం, చంకలో సంచి దీనినే కొతలో అని అంటారు వీటిని ధరింపచేస్తారు. ఈ దుప్పటిని తాండా నుండి వేతడు (పెళ్ళి కొడకు) ఆడ పెళ్ళి వారింటికి పోయే ముందు కప్పిస్తారు. దీనిని తాండాలోని నాయకులు నలుగురు పట్టుకొని అందులో ఒక రూపాయి బిళ్ళను వేస్తారు. అది దొర్లుతూ పొర్లుతూ చివరగా బొమ్మ బొరుసు చూసి, అప్పుడు పెళ్ళి కొడుకును అమ్మాయి వారి ఇంటికి పంపిస్తారు.

పెళ్ళి కొడుకు తన తల్లిదండ్రులను బంధువులను కౌగిలించుకొని ఏడుస్తాడు. ఎందుకంటే ఆడ పిల్ల తల్లి దండ్రులు ఏలాంటి వారో తాండా వారు ఏలాంటి వారో, తాండా నాయకుడు ఏలాంటి వాడో తాండా ఎక్కడ వుందో అక్కడ ఎన్ని రోజులు గడపాలో ఇవన్ని తలచుకొని భయంతో ఏడుస్తాడు. మగపెళ్ళివారు అమ్మాయివారి తాండాకు సమీపంలో వచ్చి నిలబడతారు. అప్పుడు తాండా నాయకునికి కబురు పంపుతారు. తాండా నాయకుని అనుమతితో తాండాలో ప్రవేశించి, ముందుగా తాండా నాయకుని ఇంటికి వెళ్ళి తమ నమస్కారాన్ని రాం రాం అని శ్రీరాముని పేరు మీదగా పలకరిస్తారు. వారు కూడా రాం రాం అని చెప్పి క్షేమ సమాచారాన్ని అడిగి తెలుసుకుని కంచు చెంబులో మంచి నీళ్ళు ఇస్తారు. తర్వాత ఈతాకులతో అల్లిన చాపపై కూర్చో బెడతారు. తర్వాత తాండా నాయకుడు ఆడ పెళ్ళి వారికి కబురు పంపుతాడు. తాండా నాయకుని సమక్షంలో పెళ్ళి కొడుకుని పెళ్ళి కుమార్తె వారి ఇంటికి తీసుకుపోతారు. వరుడు ప్రతిరోజు పెళ్ళి ప్రారంభం నుండి పెళ్ళి చివరి వరకు తమ ఇంటికి చేరే వరకు దుప్పటిని ముసుగుగా (ఘుంటో) కప్పుకొని నిండుగా ఉండాలి. కొత్త పెళ్ళి కొడుకు(వేతడు) ప్రతి రోజు తాండా నాయకునికి ఉదయాన్నే ఆకు వక్కలతో హుక్కాను తన రెండు చేతులతో నమస్కరించిఅందించాలి. అప్పుడు నాయక్ సంతృప్తి చెందకపోతే తోడి పెళ్ళి కొడుకు(లేరియా)తో పెళ్ళి కొడుకుకు మంచి సంప్రదాయాన్ని పాటించమని చెప్పి పంపుతారు.

**పెళ్ళి విందు (వదాయి)** : వదాయి అనగా వడుగు అని అర్థం ఈ కార్యం బంజారాలలో పెళ్ళి కుమారుని ఇంట్లో చేసే కార్యమిది. ఇది పెళ్ళికి శుభ ముహూర్తంగా ఆదివారం రోజు అబ్బాయి వారి ఇంట్లో జరిగే కార్యం. ఈ కార్యం తాండా నాయకుని ఆధ్వర్యంలో జరుగు తుంది. బంధుమిత్రుల సమక్షంలో తాండా వారి సమక్షంలో గోసాయి బాబా సాక్షిగా ఈ కార్యాన్ని నిర్వ హిస్తారు. పెళ్ళి కుమారునికి, స్నానం చేయించి రాత్రి వేళలో ఒక సూదిని తీసుకొని మోదుగు కాడాకు గుచ్చి దీపం పెడుతారు. తర్వాత పెళ్ళి కుమారుని తమ్ముడికి కూడా ఈ వాత పెడుతారు. ఒక వేళ పెళ్ళి కుమారుడికి తమ్ముళ్ళు లేకుంటే ఒక ఓక్రా పెడుతారు. ఓక్రా అనగా గోనె సంచి అందులో ధాన్యాన్ని ఉంచి ఆ ధాన్యపు బస్తాకు వాత పెడతారు. వదాయి కార్యం ధేమా గురువు అయిన బంజారాల ధనవంతుని తలచుకొని, అతను నియ మించిన గోసాయి బాబాను (మంత్రి) స్మరించుకొని ఈ వాత పెడతారు. ఈ వాత పెట్టేటప్పుడు గోసాయి బాబా మంత్రాన్ని చదువుతారు. ఈ వాత పెట్టె ముందు తాండాలోని ప్రజలందరి సమక్షంలో గోసాయి బాబా మంత్రం క్రింది విధంగా ఏడుసార్లు చదివి వాత కార్యం నిర్వహిస్తారు.

నీ చేతిలో ఖడ్గం పెడుతున్నాం. ఇప్పుడు నీవు రాజువు. యుద్ధం వస్తే దానిని పెసర గింజగాను, నువ్వుల గింజలాగా భావించి, ఈ సూదితో వేసిన వాతకన్నా చురుకుగా ఉండాలి. నీ కర్తవ్యం నీవు నిర్వర్తించు, గోసాయిబాబా నిన్ను సదా రక్షించుకుంటాడు. అని మంత్రం చదువుతు వాతలు పెడతారు. ఇది బంజారాల్లో ధర్మదీక్ష కార్యం. ఈ కార్యక్రమం లేకుంటే మగాడు వివాహ యోగ్యుడు కాడు.తాండా నాయకుడు పెండ్లి కుమారునికి అతని తమ్మునికి వాతలు పెడతారు. ఒకవేళ పెండ్లి కుమారుడికి తమ్ముడు లేకపోతే గోనే సంచికి వాతలు పెడతారు. పెండ్లి కుమారుని తమ్ముడికి ఒక సారి వాత పెడితే తిరిగి అతని పెళ్ళికి వాత పెట్టరు. ఇలా పెట్టుటకు గల కారణం మోసగించి వేరే వివాహం చేసుకోకూడదని ఆ చారం ద్వారా తెలుస్తుంది. ఈ గోసాయి బాబా ఎవరు అనగా పూర్వం పమార్, రాఠోడ్, చౌహాన్, వడ్త్యియా అనే బంజారాల నాలుగు గోత్రాల వారందరికి ధన ధాన్యాన్ని యిచ్చే భూస్వామి. పమార్, రాఠోడ్, చౌహాన్ రాజుల దగ్గర నుండి కప్పం వసూలు చేయటానికి గోసాయి బాబాను దేమా గురువు నియమించాడు. ఈ గోసాయి బాబాను దేమా గురువు నియమించాడు. ఈ గోసాయిబాబా బంజారాల నుండి కప్పం వసూలు చేసే బాబాగా నియమింప బడ్డాడు. బంజారాలకు అన్ని విధాల చేదోడు వాదోడుగా సహాయ సహకారాలను అందించి, బంజారాల వ్యాపారానికి పరోక్షంగా ప్రోత్సహించిన గురువుగా భావిస్తారు. అతని నామధేయాన్నే పెళ్ళికి ముందు అతను రక్షిస్తాడని నమ్మి వారి పేరు మీదుగా వాతలు పెడతారు. దీనినే 'గోసాయి బాబార్ దాగేర్ గీద్' అని అంటారు.

బంజారాలు మంత్రం ఏడు సార్లు చదివి చివరిగా చురుకు అంటాస్తారు.పెళ్ళి కుమారునికి ఎర్రటి బట్టతో తయారు చేసిన 12 మూరల కల్గిన దుప్పటి శరీర భాగం మొత్తం కనబడకుండా దుప్పటి కప్పుతారు. ధోతి, రూమాలు, చొక్కా చంకకు కొతళో, ఖడ్గం, కటారి డాండీయా, కొనదరో అనే వెండి మొలత్రాడు చేతులకు వెండి కడియాలు, చెవులకు మర్కి అనే పోగులను, మెడలో వెండితో తయారు చేసిన చందర్‌హార్ అనే గొలుసును కంటెను ధరింప చేస్తారు. ఆ తర్వాత పెళ్ళి కుమారుని దుప్పటి వెనుక భాగాన స్వస్తిక్ అనే శుభ ముహూర్తపు బొమ్మను వేస్తారు. ఈ గుర్తును గంధము, పసుపు కుంకుమ ఆముదపు నూనెలో నాల్గింటిని కలిపి చాలమందంగా ఈ గుర్తును పెళ్ళి పెద్దలు దుప్పటి మధ్యలో భాగంలో వేస్తారు. దీనికి అర్థం ఏమిటంటే సాధారణంగా బంజారాల వివాహాలలో పురోహితుడు ఉండడు. కుల పెద్ద గాని బావ లేదా భగత్ అనే బాబా ద్వారా వివాహాలు జరిపిస్తారు. బంజారేతరులలో ఈ స్వస్తిక్ గుర్తును శుభ ముహూర్తంగా భావించిన విధంగానే బంజారాలు కూడా చ్వాకోపూరేరో నొక్తా అనగా శుభ ముహూర్తంగ భావిస్తారు. ఈ గుర్తును వేసినప్పటి నుండి పెళ్ళి కార్యక్రమాలు అన్ని శుభంగా జరుగతాయిని వీరి నమ్మకం. పెళ్ళి కుమారునికి అన్ని విధాల రంగుల బట్టలతో అలంకరిస్తారు. దీనినే సాడి కార్యం అని వ్యవహరిస్తారు. బంజరాల కుటుంబాల్లో ఈ నాటికి ఇవే సంప్రదాయ ఆచార వ్యవహారాలు కొనసాగించడం విశేషం.

★★★

# అంటరాని వసంతం నవల - దళిత జీవన చిత్రణ

- డా॥. లోపింటి గిరీష్ కుమార్, ఆంధ్రవిశ్వవిద్యాలయం, విశాఖపట్నం.

ఈ వసంతం అప్పుడూ నిషేధమే
ఇప్పుడు నిషేధమే
పుట్టిన కులం నిషిద్ధం
కోరుకొన్న పోరాటం నిషిద్ధం
అది నిన్న కావొచ్చు ఈ రోజు కావొచ్చు
ఈ వసంతం అప్పుడూ నిషేధమే
ఇప్పుడు నిషేధమే .......................... అంటరాని వసంతం ముందుమాట సాహిత్యం నిరంతరం కాలాన్ని బట్టి సామాజిక పరిస్థితులను బట్టి తన పంథాను మార్చు కొంటూ వస్తుంది. ఏదేమైనా అంతిమ లక్ష్యం సామాజిక ప్రయోజనం తెలుగు సాహిత్యంలో ఎన్నో రచనలు నాటకాలు నవలలు కథలు వివిధ రూపాలులో మనం చూస్తూనే ఉన్నాం అందులో అన్ని కాకపోయినా కొన్ని రచనలు మాత్రం మనల్ని రచయిత చూపించిన ఆ వాస్తవిక ప్రపంచంలోకి నాటి సామాజిక పరిస్థితులలోనికి నెట్టివేస్తాయి. తెలుగు సాహిత్యంలో ప్రక్రియలు పుట్టడం ఒక ఎత్తు అయితే వాటిని కాలానికి అనుగుణంగా కథ వస్తువును ఎన్నుకోవడం అనేది సాహిత్యంలో వచ్చిన ధోరణులుకు వాదాలకు చెందింది. అభ్యుదయ, భావ, దిగంబరం మొదలకొని బిసి, మైనారిటీ వాదం వరకు ఉన్న అన్నివాధాలలో అనేక నవలు కథలు వెలిసాయి. అలాంటి దళితులకు సంబందించినంత వరకు అస్పృశ్యత అంటరానితనం కోసమే రాసిన రచనలు కొన్ని ఉంటె వారి పుట్టుకను తెలియజేసిన పురాణ కథ మొదలు కొని దేశీయ సంస్కృతి ఆచారాలు అన్నింటిని జానపదుల మౌఖిక గేయ సాహిత్యాన్ని కూడా కళ్ళ ముందు ఉంచిన నవల అంటరాని వసంతం. సుప్రసిద్ధ చరిత్రకాలు డి.కోశాంబి, రొమిల్ల , థాపర్ లాంటి వాళ్ళు కొత్త కోణాలు ఆవిష్కరించి ముందు ఉంచినప్పటికీ అందులో కొన్ని అంశాలు లోపించాయనే దృక్పథంతో తన పూర్వీకుల చరిత్ర తానే రాయాలి అనుకొన్నానని చెబుతూ జి.కళ్యాణ రావు రాసిన నవల.

అంటరాని వసంతం పేరులోనే మనకి ఈ నవల ప్రత్యేకత చాటి చెప్పారు రచయిత ఈ భూమి మీద నివసించే ప్రతి ప్రాణికి కూడా ప్రకృతి సమానమైనది అలాగే వసంతం కూడా కాని ఆ వసంతాన్ని కూడా అందుకోలేని జీవితాలు వసంతానికి కూడా అంటరానితనం ఉందనే విషయం ఆ అంటరాని దృక్కోణమే తెలియజేయడమే ఈ నవల ఉద్దేశ్యం.

ఎలేక్స్ హెలీ రాసిన ఏడు తరాలు నవల కూడా ఒక రకంగా ఈ నవలకు మార్గాదర్సాకం అని అభిప్రాయపడితే దానికి కళ్యాణరావు గారు 'కొందరు నా నవలను అలెక్స్ హేలీ 'రూట్స్'తో పోల్చారు. నాది కుటుంబ మూలాల్ని వెతుక్కుంటూ పోయిన వెతుకులాట కాదు. ఒక పురాతన వెతుకులాట. నేను నా పూర్వికులు పోగొట్టుకున్న దాని కోసం వెతుకుతున్నాను. మా తాత చెప్పాడు. వాళ్ళ తాత దాని గురించే వెతికాడు అని. మా అమ్మమ్మ చెప్పింది. వాళ్ళ అమ్మమ్మ కూడా దాని గురించే వెతుకు లాడిందని. అట్లా వెతుకుతూనే వెళ్లిపోయారని. మా తాత, మా అమ్మమ్మ వెతికారు. మా అమ్మ, నాన్నా వెతికారు. ఇప్పుడు నేను వెతుకుతున్నాను. నా ప్రజ లందరితో కలసి వెతుకుతున్నాను. మేము వెతికాం. వెతికాం. వెతికాం. ఈ మూల నుండి ఆ మూల వరకు.ఈ భూమి పైన మేము కోల్పోయిన నేల ఇప్పుడు స్పష్టం. కేవలం నేలనే కాదు. ఈ దుర్మార్గమైన కులవ్యవస్థలో మేము కోల్పోయిన ఆత్మగౌరవం కూడా ఇప్పుడు స్పష్టం. ఎందుకు. ఎందుకు. ఈ నేలపై అందరికన్నా ముందు, మొట్టమొదట నివసించినవాళ్ళు. ఈ నేలకు నిజమైన

యజమానులు. ఈ నేల తల్లి పుత్రులు, పుత్రికలు ఎందుకు నిర్లక్ష్యం చేయబడ్డారు. ఎందుకు క్రూరంగా అణచివేయబడ్డారు? అని సమాధానమిచ్చారు.

ఈ నవలలో కథ విషయానికొస్తే రూతు తన జ్ఞాపకాన్ని నెమరు వేసుకోవడంతో మొదలు అవుతుంది అప్పటికి రూతుకి అరవై యేళ్ళు ఉంటాయి. అప్పటికే తన భర్త రూబేను మరణించి ఉంటాడు. రూతు జ్ఞాపకాలు తరాలను స్పృశిస్తూ వస్తుంది. అలాగే జీవితంలో తాను చూసిన కొన్ని పాత్రలు సిన సుబ్బడు, ఎల్లన్న, ఎర్రెంకడు, మరో ఎల్లన్న, శివయ్య, రూబేను, ఇమ్మానుయేలు, జెస్సీ... ఇలా ఎందరెందరి జీవితాలనో కలుపుకు పోయిన ప్రవాహం ఎన్ని గండాలను అధిగమిస్తూ వారి జీవితాలు ముందుకు సాగాయో మనకళ్ళ ముందు ఉంచుతుంది.

కూటి కొరకు కోటి విద్యలు అన్న సమేత మనం నిరంతరం విన్నదే తాము పొట్ట నింపుకోవడానికే అనేక అవస్థలు పడే దిగువ జాతులకు చెందిన ప్రజలు కళల పట్ల ఆసక్తి అనురాగాలకు చెంది వాటి పట్ల నిమగ్నులై ఉండుటకు తమ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా పోరాడే విధానం వారి జీవితాన్ని ఆవిష్కృతం చేయడం ఈ నవల ప్రధానోద్దేశం. ఈ ప్రయాణంలో వాళ్ళు ఎన్నో సుడిగుండాలు ఎదుర్కొంటారు పడుతుంటారు, లేస్తారు. అయిన పట్టు విడువకుండా అనుకొన్నది సాదించడానికి పయనం ముందుకు చేస్తారు. ఈ నవలలో ప్రధానంగా గంగ జాతర ఉరుముల నృత్యం పాటల అల్లిక మొద లగునవి కథతో పాటు వారి జీవన విధానంలో నిమగ్నమై ముందుకు సాగుతుంటాయి.

ఈ నవలలో తెలపబడిన ప్రాంతం ఎన్నెలదిన్నె రచయిత కల్పనా ప్రాంతం మాత్రమె కాదు దళితులంటే అర్థాలు వెతికితే దొరికే నలిపివేయబడ్డ, తొక్కివేయబడ్డ, విసిరివేయబడ్డ అనే దానిలో జనసమూహానికి దూరంగా విసిరివేయబడ్డ అంటరాని వారి ఒక మాలపల్లె. అది ఒక దిగువ ప్రాంతం కావడం వలన ఒకానొక పరిస్థితుల్లో వారు తమ ప్రాణాలను అర చేతితో పట్టుకొని నీటికి వరదకే కాదు అగ్రవర్ణాల అహంకార ఆధిపత్య ధోరణికి కూడా ఎదురెల్లి తమ ఆవాసాలను ఏర్పాటు చేసు కొంటారు. "ఈ వరదఘట్టం చదువుతుంటే నాకు స్టీన్‌బెక్ 'గ్రేప్స్ ఆఫ్ రాత్' నవలలోని ఎడతెరపిలేని మూడురోజుల వానలో తల్లీ, బిడ్డా, తండ్రీ చేసిన నిరంతర ప్రయాణం గుర్తుకొచ్చింది. నడచి, నడచి, నడచి కొండ ఎక్కి అలసి పడిపోయినా అలసిపోని మానవత్వం గుర్తుకొచ్చింది. అక్కడ వాళ్ళను సామ్రాజ్యవాదం తరిమింది. శిథిల ద్రాక్షలు తరిమినవి. ఇక్కడ బ్రాహ్మణీయ భూస్వామ్యం తరిమింది. వసంతాన్ని ఓర్వలేని అంటరానితనం తరిమింది." అంటారు వరవరరావు నేడు మనకు అసలు తెలియాని చేదు నిజాలను కూడా ఈ నవలలో తెలిపారు రచయిత ప్లేగు వ్యాధి వచ్చి అక్కడ ఉన్న ప్రజలంత వలసబాట పట్టడంతో చేసేందుకు పని వారికి అవసర మవుతుంది తినడానికి తిండి ఉండాలన్న వారు ఉన్న పరిస్థితులల్లో వారికి పని ఎంతో ముఖ్యమైంది నాటి కాలంలో అక్కడ వారు బకింగ్‌హాం కాలవ తవ్వకం జరుగు తోందని అక్కడ కూలిదొరుకుతుందని, బతుకొచ్చని ప్రాణాలు చేతిలో పట్టుకొని దారి అడుక్కుంటూ వెళ్తుంటారు. ఈ విషయం చరిత్ర దాచిన చేదు నిజం అని అక్కడ కూడా అంటరానితనం కారణంగా వారికీ పని లభించలేదని ఇది క్రైస్తవ మిషనరీ రికార్డులో తప్ప చరిత్రలో కనిపించదని తెలపడం అత్యంత హృద్యా కరమైన విషయంగా పరిగణించొచ్చు.

అలాగే ఈ నవలలో ఎందరో ప్రముఖ వ్యక్తుల ప్రస్తావన మనకు కనిపస్తుంది. రవివర్మ, బ్రౌన్, వేమన, కవి చౌడప్ప, పోతన, బసవడు, పోతులూరి వీరబ్రమ్హం, పెరియార్, పూలే, చాకలి అయిలమ్మ, దొడ్డి కొమరయ్య వెంపటాపు సత్యం, పాణి గ్రాహి, మొదలగు వారు. జానపద కాలరూపలుతో పాటు ఎంకి నాయుడు బావ, వీధి బాగోతం, బిగ్రగుంట తిరణాలు, బంగారక్క కేతు గాడు, చెంచులక్ష్మి మొదలగునవి నాటి కాలపు సాహిత్యాన్ని ప్రతిబింబిస్తుంటాయి.

"పెట్టి మాలకి, మాదిగకి కొలిచే చాటలు కాపులింట గొడ్ల కొట్టాం చూరుల్లో వేరుగా ఉండేవి. మామూలుగా వాడుకొనే చాటల్లో సగం ఉండేవి. ఆ అలవాటే కూలి గింజలు రోజులకి పిచ్చమాని కలయ్యాయి. యాడాదిలో అట్టా వచ్చిన గింజ ఎన్ని రోజుల గ్రాసం, మాలామాదిగలు ఇవన్నీ ఎప్పుడూ లెక్కలు కట్టుకోలేదు. మేడి కింద మెడపట్టిన ఎద్దు ఎన్ని ఎకరాలు దున్నింది లెక్కట్టుకుందా ఎప్పుడన్నా. ఎన్ని గంటలు దాని మెడ మీద కాడె అట్టాగే ఉంది గుర్తెట్టుకుండా! పొదుగు పొంగి పాలిచ్చిన గేదె ఈరోజు ఇన్ని చెంబుల పాలిచ్చానని లెక్కేసుకొన్న పాపాన పోయిందా ఏ రోజైనా. బిడ్డ పరిగెత్తుకొచ్చి పొదుగు తాకితే తాగేది తన బిడ్డ కదా అని పాలన్నీ పొదుగులోకి తెచ్చు కొంటే, రొమ్ము నీకే పాలవళ్ళకు బదులు చేతివేళ్ళు అతి లాఘవంగా పాలను లాగుతుంటే కోపమొచ్చి జాడిచ్చి కాలితో తన్నిందా ఎప్పుడన్నా. వాటెడు గడ్డీ, తొట్టెడు కుడితే చాలనే కదూ అనుకొంది.

ఈ నవల నాటి కాలంలో దళితుల దీన స్థితులనే వారి ఎదుర్కొన్న కారు కాటకాలను కూడా కళ్ళకు కట్టి నట్లు చూపడంలో సఫలం అయింది వారు ఎవరు చూడలేని నరకాన్ని చూసారు అంటరానితనం మాత్రమె కాదు కరువుంది, వలస, ఉంది తమ ముందో ప్రాణాలు కోల్పయిన ఎన్నో గుట్టల శవాలను చూశారు. అవి దాటుకొంటూ తమ జీవితాన్ని ముందుకు తీసుకొని పోయారు. అదే సందర్భంలో క్రైస్తవ మతం రాకను మనిషికి ఆ మతం ఎంత మేరకు అవసరమో అప్పటి కాలానికి ఈ నవల ద్వారా స్పరుస్ఫుటమయ్యింది. అలాగని దాని స్వార్థాని వాడుకొన్న వారి కోణాన్ని కూడా అవిష్కరించడం జరిగింది ఈ నవలలో.

నాటికీ నేటికి ఎంతో తేడ ఉంది కాని వారి పూర్వీకు లను అనుభవించ దరిద్రం ఎదుర్కొన్న వివక్షను మన ముందు ఉంచడం ద్వారా నాటి మన సంస్కృతి ఏ విధంగా చరిత్రలో మనకు తెలియని నిజాలు ఎన్నో దాగి ఉన్నాయి వాటిని ఈ నవల కొన్నింటిని వెలికి తీసిందని చెప్పవచ్చు గతించిన కాలంలో ఎన్నో జ్ఞాపకాలు వాటిని తరతరాలకు మోసుకొస్తున్న బరువైన గుండెలతో నడిచిన అంటరాని జీవితాలను అన్ని అంశాలను కూరుస్తూ ఇప్పటికి పిల్లలకు చెప్పే కథల్లో జ్ఞాపకాలు మాత్రమె లేవు నాటి తరం అనుభవించిన ఎన్నో కస్టాలు కన్ని గాథలు ఉన్నాయని ఈ నవల ద్వారా నిరూపించారు.

## ఆధార గ్రంథాలు :

1. అంటరాని వసంతం నవల - జి.కళ్యాణ్ రావు
2. భూమితో మాట్లాడిన నవల - వరవరరావు
3. నవలాహృదయం - వి.రాజరామోహన్ రావు
4. Story behind the story of Untouchable Spring -- G. Kalyanarao

★★★

BHAVAVEENA
Vol. 19, Issue. 11(1), November 2022
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావ వీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

# తెలుగు ప్రాంతాలలో జాతీయ చైతన్యంలో పత్రికల పాత్ర

– డా॥. జి. తిరుమల వాసుదేవరావు, ఉపన్యాసకుడు మరియు చరిత్ర శాఖ అధ్యక్షుడు, ప్రభుత్వ డిగ్రీ పీజీ కళాశాల, పుత్తూరు.

కంపెనీ పాలన ఏర్పాటైన తర్వాతే తెలుగు జర్నలిజం పెద్దఎత్తున వచ్చింది. 1858-1905 సంవత్సరాలలో తెలుగులో దాదాపు ఇరవై పత్రికలు ప్రచురించబడ్డాయి. అనుకూలమైన వాతావరణంలో తెలుగు మేధావులు సాంస్కృతిక పరమైన మతపరమైన చైతన్యం పొంది సంఘ సంస్కరణోద్యమానికి రాజకీయ సంస్కరణోద్యమానికి బాటలు వేశారు.

ముఖ్యాంశాలు : తెలుగు ప్రాంతాలు, తెలుగు పత్రిక, జాతీయ చైతన్యం, స్వాతంత్రోద్యమ.

రెండవ కర్ణాటక యుద్ధం కాలంలో ఆంధ్రా సర్కారు జిల్లాల ప్రాంతం ఫ్రెంచి వారికి ఆపై మూడవ కర్ణాటక యుద్ధం కాలంలో బ్రిటిషు వారికి సంక్రమించాయి. సైన్య సహకార ఒడంబడికపై హైదరాబాద్ నిజాము నవాబు సంతకాలు చేసి దత్త మండలాలు టరాయలసీమ ప్రాంతాలనుఊ బ్రిటిషు వారికి అప్పగించారు. దినీతో తెలుగు ప్రాంతాలు బ్రిటిషు వారి ఏలుబడి లోకి వచ్చాయి. దీనితో క్రమబద్ధమైన పాలన ఆరంభమై శాంతిభద్రతలు ఏర్పడ్డాయి. కొంతకాలంగా నిశబ్దంగా ఉన్న తెలుగు ప్రాంతాలు ప్పాశ్చాత్య సూర్యుని కిరణాల ధాటికి క్రియాశీలమైనాయి.

అంతవరకు ఈ ప్రాంతాలపై కప్పుకొన్న తిమిర మేఘాలు ఆవిరి అయ్యి, వెలుగురేఖల ప్రచురించి మేధావులను జాగృతి పరిచాయి. అనుకూలమైన వాతావరణంలో తెలుగు మేధావులు సాంస్కృతిక పరమైన మతపరమైన చైతన్యం పొంది సంఘ సంస్కరణోద్యమానికి రాజకీయ సంస్కరణోద్యమానికి బాటలు వేశారు. వలసపాలకుల పరిపాలనా విధానాలు దేశీయ శిష్ట జనులు ప్రయోజనాలను దెబ్బతీస్తున్నాయి అన్నవాస్తవానికి గ్రహించడానికి ఎంతో సమయం పట్టలేదు. అశాంతి మరియు అసంతృప్తి యొక్క కొత్త స్ఫూర్తి త్వరలో ఆంధ్రతో సహా దేశంలోని ఇతర ప్రాంతాలకు వ్యాపించింది.

మత ప్రచారం కొరకు తొలి తెలుగు పత్రిక బళ్లారి క్రిస్టియన్ అసోసియేషన్ నుండి ''సత్యదూత'' పేరుతో వెలువడింది. దీనికి పోటీగా మద్రాసు లోని వేద సమాజం వాళ్ళు 1864 లో ''తత్వబోధిని'' అనే తెలుగు పత్రికను నడిపారు. ''వృత్తాంతిని'' పేరుతో మరో పత్రిక కూడా ప్రచురించబడింది. కంపెనీ పాలన ఏర్పాటైన తర్వాతే తెలుగు జర్నలిజం పెద్దఎత్తున వచ్చింది. 1858-1905 సంవత్సరాలలో తెలుగులో దాదాపు ఇరవై పత్రికలు ప్రచురించబడ్డాయి. వాటిలో ''ఆంధ్ర ప్రకాశిక'', ''వివేకవర్ధిని'', ''దేశాభిమణి'', ''రసికోల్లసిని','' శశిలేఖ'' మరియు ''కృష్ణ పత్రికలు'' అత్యంత ప్రాచుర్యం పొందినవి.

1874లో కందుకూరి వీరేశలింగం గారు రాజమండ్రి నుండి ''వివేకవర్ధిని'' మరియు ''సతీహిత బోధిని'', ''హర్ష వర్ధిని'' అను పత్రికలను నడిపి సామాజిక చైతన్యం కొరకు కృషి చేశారు. వీరికి పోటీగా మహోపాధ్యాయ కొక్కొండ వెంకటరత్నం గారు మద్రాసు ''ఆంధ్ర భాషా సంజీవిని'' అను పత్రికను ప్రారంభించి సనాతన వాదంను సమర్ధించాడు. 1885లో ఏపీ పార్థసారధి నాయుడు సంపాద కత్వంలో తొలి తెలుగు రాజకీయ వార పత్రిక ''ఆంధ్ర ప్రకాశిక'' వెలువడింది. ప్రముఖ జాతీయ వాది అయిన ఇతను పత్రికను గొప్ప పట్టుదలతో 25 సంవత్సరాల కాలం నడిపాడు.

1858లో ''మద్రాస్ నేటియు అసోసియేషన్'' మద్రాసులో ఏర్పడింది. ఆ సమయంలో నే మరొక గొప్ప తెలుగు ప్రముఖుడు గాజుల లక్ష్మీ నరసు చెట్టి (1806-1869) చెన్నపట్నం స్వదేశీ సంస్థను స్థాపించాడు. హిందూ

వ్యతిరేక ప్రచారాన్ని ఎదుర్కోవడానికి "ది క్రెసెంట్" అనే ఆంగ్ల పత్రికకు సంపాదకత్వం వహించాడు. 1884 లో పి. రంగయ్య నాయుడు అధ్యక్షుడిగా, పనపాక్కం ఆనందాచార్యులు కార్యదర్శిగా మద్రాసు మహాజన సభ ఏర్పడింది. ఈ సమయంలోనే కొకనడా (కాకినాడ)లో "లిటరసీ అసోసియేషన్" ఏర్పడింది. ఇది ప్రజా వ్యవహారాలపై సజీవమైన ఆసక్తిని కనపరుస్తూ, ICS పరీక్షకు వయో పరిమితిని పెంచాలని అభ్యర్థిస్తూ భారతదేశ కార్యదర్శికి రెండు మెమోరాండంలను సమర్పించింది.

1874లో పురుషార్థ ప్రదాయి అనే పత్రిక కలకత్తా, మద్రాసు, బొంబాయి రాష్ట్రంలో క్రైస్తవ మత సంస్థలు జరుపుతున్న మత ప్రచారం నిశితంగా విమర్శించింది. అదేవిధంగా "లోక రంజని" అనే మరొక తెలుగు పత్రిక ఇంగ్లాండులో జరిగే ICS పరీక్షల ద్వారా మాత్రమే భారతీయులకు ఉన్నత ఉద్యోగాలు ఇవ్వాలి అనే ఆలోచనను తీవ్రంగా విమర్శించింది. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించి వారికి ఉద్యోగాలు చూపెట్టవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని వాదించింది. 1901 లో "గౌతమి" అను పత్రిక మత ప్రాతిపదికన ప్రభుత్వ ఉద్యోగ ప్రకటనల లోని అంతరార్థం ను ప్రశ్నించింది. అదేవిధంగా "శశికళ" అన్న మరొక పత్రిక బ్రిటిష్ చక్రవర్తి పట్టాభిషేకం సందర్భంగా భారత్ నుండి పెద్ద మొత్తంలో డబ్బు ఖర్చు పెట్టడం ను తప్పు పట్టింది. దేశభక్త కొండా వెంకటప్పయ్య గారు బందరు నుండి ప్రారంభించిన 'కృష్ణా పత్రిక" దక్షిణ ఆఫ్రికాలోని భారతీయులు పట్ల ప్రదర్శిస్తున్న వివక్షను ప్రశ్నించింది. "వివేకవర్ధిని" జనవరి 1881 సంచికలో "పావర్టీ ఆఫ్ ఇండియా"అనే శీర్షికతో ఒక కథనాన్ని ప్రచురించింది. భారతదేశం నుండి ఇంగ్లండుకు వివిధ మార్గాల్లో ప్రత్యక్షంగా మరియు పరోక్షంగా సంపద హరించడం వల్ల పేదరికం ఏర్పడిందని ఇది ఎత్తి చూపింది. మరొక పత్రిక "సుజనా మనోల్లసిని" తన జూలై సంచికలో భారతదేశానికి సంబంధించిన సంపదను భారతదేశానికి సంబంధంలేని యుద్ధాలతో ప్రభుత్వం దుబారా చేస్తుందని విమర్శించింది.

మరో పత్రిక "అమృత బోదిని" 1888 ఏప్రిల్ 19 నాటికే భారతదేశానికి పార్లమెంటరీ ప్రభుత్వం మరియు స్వయం పాలనను కోరింది. తొలి తరం తెలుగు పత్రికలు ప్రతిభావంతమైన పాత్రను పోషించి ఈ ప్రాంత ఆర్థిక సామాజిక సాంస్కృతిక అంశాలపై ఫలవంతమైన చర్చలు సాగించాయి.

వందేమాతరం ఉద్యమం సందర్భంగా రాజమండ్రి ప్రభుత్వ కళాశాలలో జరిగిన వివాదంలో విద్యార్థులను కళాశాల నుంచి బహిష్కరించడం పై దేశాభిమాని, కృష్ణాపత్రిక సంపాదకులు సంపాదకీయంలు సంపాదకీయాలు రాశారు.బహిష్కృత విద్యార్థులకు సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల నుంచి బహిష్కరించబడిన గాడిచర్ల హరిసర్వోత్తమ రావు, బోడి నారాయణ రావు గారితో కలిసి విజయవాడ నుండి "స్వరాజ్యం" వార పత్రికను ప్రారంభించారు. చిదంబరం ప్పిల్లే అరెస్టు సందర్భంగా జరిగిన కాల్పుల గురించి పత్రికలో రాసిన కారణంగా గాడిచర్ల హరిసర్వోత్తమ రావు గారిని ఆరు నెలలు కఠిన కారాగారశిక్ష విధించారు.

కోటప్పకొండ తిరుణాల సందర్భంగా జరిగిన కొట్లాటలో సమర్థవంతంగా భారతీయ ఉద్యోగులు వ్యవహరించలేదని "మద్రాసు టైమ్స్" పత్రిక విమర్శించ గా ప్రభుత్వం కొంత మంది భారతీయ ఉద్యోగులను డిస్మిస్ చేసింది. ఈ విషయంపై "హిందూ" పత్రిక స్పందిస్తూ ప్రభుత్వం మరింత సమన్వయంతో వ్యవహరించవలసి ఉండవలసిందే అని రాసింది. మాకు వద్దు ఈ తెల్లదొరతనము అమ్మ గీతాన్ని రాసినందుకు గరిమెళ్ల సత్యనారాయణ గారు జైలు శిక్షకు గురయ్యారు.

అనేకమంది తెలుగు రచయితలు స్వదేశీ వాదాన్ని బలపరుస్తూ రచనలు చేశారు వీరిలో అత్తిలి సూర్య నారాయణ గారి "హిందూ దారిద్యం", కూచిపూడి వెంకట శర్మ గారి "ఆంధ్ర మాతృ శతకం" ఆదిపూడి సోమ

నాథరావు ''జపాన్ చరిత్ర'', శ్రీరామ్ వీరబ్రహ్మం "జపనీయము" ముఖ్యమైనవిగా మనం గమనించవచ్చు.

కొమర్రాజు వెంకట లక్ష్మణరావు 1901 లో "శ్రీ కృష్ణదేవ రాయ ఆంధ్ర బాషా నిలయం'' ను, 1906 లో "విజ్ఞాన చంద్రికా మండలి'ని , 1912 లో 'విజ్ఞాన చంద్రికా పరిషత్' ను, 1915-1923లో ''తెలుగు ఎన్సైక్లోపీడియా''ను రూపొందించి తెలంగాణలో తెలుగు పునరుజ్జీవనానికి ప్రతీకగా నిలిచాడు. లక్ష్మణరావు గారి విజ్ఞాన చంద్రికా మండలి 1910లో ''ఆంధ్రుల చరిత్రను'' ప్రచురించింది.

1911లో గుంటూరు నుండి వెలువడే 'దేశాభిమాని పత్రిక'' తెలుగు ప్రాంతాల చైతన్యానికి సంఘటితం కావాల్సిన అవసరం అని పేర్కొన్నది. బొంబాయి నుండి వెలువడుతున్న "ఆంధ్రపత్రిక", బందరు నుండి వెలువడే ''కృష్ణ పత్రిక'' ఆంధ్రుల మధ్య ఉండవలసిన సమైక్యత యొక్క ఆవశ్యకతను ప్రచారం చేశాయి.

మద్రాసు రాష్ట్రంలో ఉంటూనే క్రమంగా అభివృద్ధి చెందాలని హిందూ పత్రికలో వ్యాసాలు వచ్చాయి. ఏప్రిల్ 1911లో 'ది హిందూ'లో 'తెలుగు ప్రజల ప్రస్తుత స్థితి'పై ఆరు వ్యాసాలు వచ్చాయి. గాంధీ గారి సహాయ నిరాకర ణోద్యమం సందర్భంగా ''దేశాభిమాని'' పత్రిక మహా భారతంలోని కృష్ణుడితో గాంధీని పోలుస్తూ భారత స్వాతంత్ర సంగ్రామానికి శంఖం పూరించాడు అని రాసింది. గోదావరి జిల్లా నుండి "వీర భారతి" అన్నరహస్య పత్రిక వెలువడింది.

సూర్యదేవర రాజ్యలక్ష్మీదేవి గారు ''తెలుగుదేశం'' అన్న వార పత్రికను నడిపారు. బ్రిటిష్ వాళ్లకు అను కూలంగా ''యదార్థవాది'' అన్నపత్రిక పనిచేసేది. ''జన్మభూమి'' ,''ప్రభ'', ''నవ శక్తి'' అతివాద పత్రికలుగా ఉండేవి. రైతు నాయకుడు రంగా గారు ''కానీ'' అన్న పత్రికను నడిపేవారు. ఉప్పు సత్యాగ్రహం సందర్భంగా తెనాలి వద్ద సత్యాగ్రహం లకు స్వాగతం పలుకుతూ త్రిపురనేని రామస్వామి చౌదరి గారు "వీరగంధము తెచ్చి నారము, వీరుడెవ్వడో తెల్పుడీ'' గీతాన్ని ఆలపించారు.

## ముగింపు :

సామాజిక చైతన్యంలో భాగంగా తెలుగు ప్రాంతాలలో జరిగిన స్వాతంత్రోద్యమ పోరాటానికి కావలసిన భూమికను తెలుగు పత్రికలు పరిచయం చేయడంతో పాటుగా ఏర్పరచడంతో పాటుగా అవసరమైన సమయా లలో దశ నిర్దేశం చేసి సామాజిక నాయకత్వం వహించి చారిత్రక పాత్రను పోషించాయి.

## ఆధార గ్రంధాలు :

1. తెలుగునాట స్వాతంత్ర సంగ్రామ చరిత్ర, - శ్రీ పరుచూరి కోటేశ్వరరావు - కృష్ణా జిల్లా స్వాతంత్ర సమరయోధుల సంఘం.
2. ఆధునిక ఆంధ్ర చరిత్ర.- తెలుగు అకాడమీ.
3. ఆంధ్ర ప్రాంతంలో స్వాతంత్రోద్యమ చరిత్ర.- తెలుగు అకాడమీ. గాంధీ గారి ఆంధ్ర పర్యటన. (కొడాలి ఆంజనేయులు)- తెలుగు అకాడమీ.
4. స్వాతంత్ర సమరం - బిపిన్ చంద్ర (తెలుగు అనువాదం : తిరుమలశెట్టి శ్రీరాములు) నేషనల్ బుక్ ట్రస్ట్. ఇండియా.
5. పి. రఘునాధ రావు: ఆధునిక ఆంధ్ర చరిత్ర.
6. సరోజిని రేగాని: ఆంధ్రప్రదేశ్లో స్వాతంత్ర్య ఉద్యమం యొక్క ముఖ్యాంశాలు.
7. ఎం. వెంకటరంగయ్య(ఇ): ఆంధ్ర ప్రదేశ్ (ఆంధ్ర)లో స్వాతంత్ర్య పోరాటం, సం. 3.

★★★

BHAVAVEENA
Vol. 19, Issue. 11(1), November 2022
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావ వీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

# రాళ్ళపల్లి వారి 'తారాదేవి' - రచనా శిల్పం

- కురుబ సంగాలు, పరిశోధక విద్యార్థి, తెలుగు & తులనాత్మక సాహిత్యశాఖ, శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం, అనంతపురము.

రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మగారు 18 సంవత్సరాల వయసులో తారాదేవి ఖండకావ్యం రాశారు. కాకినాడ నుంచి ప్రకటిస్తున్న "సరస్వతి" మాసపత్రికలో ప్రచురణ అయ్యింది. రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మ రచించిన రెండు ఖండ కావ్యాల్లో ఒకటి తారాదేవి, మరొకటి మీరాబాయి. వీటి గురించి కట్టమంచి రామలింగారెడ్డిగారు పలు సందర్భాల్లో ప్రస్తావించారు. రాళ్ళపల్లి రచనా మార్ధవాన్ని, శైలీ సౌకుమార్యాన్ని ప్రస్తావించిన వ్యక్తులలో కట్టమంచి వారొకరు. మరొకరు మైసూరు పరకాలమఠ యతీంద్రులు. రాళ్ళపల్లివారి ప్రతిభా పాటవాలను గుర్తించి ప్రోత్స హించిన వ్యక్తులు వీరు. అత్యంత చిన్న వయసులోనే పరకాలమఠంలో ప్రవేశించారు రాళ్ళపల్లి. యతీంద్రులు రాళ్ళపల్లిలోని అసాధారణ ప్రతిభను గుర్తించి సాహిత్యం వైపు నడిపించారు.

ఆ తర్వాత రాళ్ళపల్లిని విశేషంగా ప్రోత్సహించిన వ్యక్తి కట్టమంచి రామలింగారెడ్డి గారు. కట్టమంచి రాళ్ళపల్లిలోని విశేష ప్రతిభను గుర్తించి, మైసూరు మహారాజ కళాశాలలో చేరమని అడిగారు. ఆ సమయంలో ఆ కళాశాల అధ్యక్షులు కట్టమంచివారే!. కట్టమంచి ఆదేశాలను స్వీకరించి, 03.07.1912వ తేదిన కళాశాలలో తెలుగు పండితులుగా ప్రవేశించారు. 1949 వరకకు కూడా ఆ కళాశాలలో తెలుగుశాఖ అధ్యక్షులుగా కొనసాగారు.

కళాశాలలో తెలుగు పండితులుగా ప్రవేశించే నాటికే తారాదేవి (1911) ఖండకావ్యాన్ని రచించి వున్నారు. తారాదేవి కావ్యాన్ని అధ్యయనం చేసిన కట్టమంచి తన మిత్రుడు, కాకినాడ సంస్థానాధిపతి అయిన "కొచ్చెర్లకోట వెంకటకృష్ణారావు" గారికి "తారాదేవి" కావ్యాన్ని పంపించారు. కె.వి. కృష్ణారావుగారు తన ఆధ్వర్యంలో వెలువడుతున్న "సరస్వతి" మాసపత్రికలో ప్రచురించారు. తారాదేవి రచనను అధ్యయనం చేయడం వల్లనే రాళ్ళపల్లివారి ప్రతిభను గుర్తించిన కట్టమంచి మహారాజ కళాశాలలో తెలుగు పండితులుగా ఉద్యోగిగా నియమించారు. కట్టమంచి కళాశాల అధ్యక్షులు అయినప్పటికీ, వయసులో పెద్దవారైనప్పటికీ, రాళ్ళపల్లిని మిత్రునిగా పరిగణించేవారు. ఇలా రాళ్ళపల్లివారి జీవితాన్ని మలుపుతిప్పిన ఖండకావ్యం "తారాదేవి". అయితే సరస్వతీ పత్రికలో ప్రచురణ కావడం మినహాయిస్తే, నేటికీ తారాదేవి ప్రచురణ కాకపోవడం శోచనీయం.

స్త్రీని శృంగారవస్తువుగా కాకుండా గౌరవమైన వ్యక్తిగా, ప్రధాన పాత్రగా చిత్రించడం కూడా, భావకవితా కాలంలో జరిగిన ప్రధానమైన పరిణామం. ఆ స్ఫూర్తిని ఈ రెండు ఖండ కావ్యాలు కొనసాగించడం విశేషం. స్త్రీ ఆత్మ గౌరవానికి ఏమాత్రం భంగం కలుగకుండా ఆదర్శ వ్యక్తులుగా, వీరవనితలుగా ఉన్న కావ్యాలు భావకవితా ఉద్యమకాలంలో ఎక్కువగా వచ్చాయి. అందుకు భారతదేశ స్వాతంత్ర్యోద్యమ ప్రభావం కూడా ఒక కారణం. ఆనాటి స్వాతంత్ర్యోద్యమంలో ఎందరో మహిళామణులు కీలకపాత్ర పోషించారు. అటువంటి ఉద్యమకారిణిలను భావకవులు స్ఫూర్తిస్ఫోరకంగా నిలిపారనడంలో అతిశయోక్తి లేదు.

దేశీయతా ఇతివృత్తం, స్వాతంత్ర్యోద్య స్ఫూర్తి, బెంగాల్ కవితా ప్రభావం ఆధునిక భావ కవిత్యోద్యమం మీద ప్రభావం చూపాయి. నూతన వస్తువుకు శ్రీకారం, నవీన శిల్పరీతులు, విదేశీ కవితా స్ఫూర్తి యువకవులకు ఆదర్శమైనాయి. ఆధునిక విద్యావిధానం (ఆంగ్లం) కూడా దీనికి ప్రధాన కారణం. ఆంగ్ల సాహిత్య అధ్యయనం వల్ల కలిగిన చైతన్య భావనలు యువకవులను ఉర్రూత లూగించాయి. వర్డ్స్‌వర్త్, షెల్లీ, బైరన్ వంటి ఆంగ్ల కవుల

కవితారీతులు తీవ్రంగా ఆకర్షించాయి. ప్రకృతి రమణీయకత, మానసిక వస్తువు, సంఘర్షణ స్థితి విశేషంగా ఆనాటి కవులను ఆవహించాయి. కొత్త చిగురులు క్రొమ్మె రంగులు చిమ్మగా, ఆధునిక కవితా లక్ష్మి మొగ్గ తొడిగింది.

## ఖండకావ్య శిల్పం :

ఆధునిక కృతులు సహజంగానే నవ్యరీతిలోనే నిర్మాణమవుతాయనడంలో సందేహం లేదు. బహిరంగ పద్య రీతులు కనిపిస్తాయి. అంతరగంలో సరికొత్తగా వినిర్మితమవుతాయి. స్వయం సమగ్రతతో వస్త్వైక్యంగా సంవాద చాతుర్యంతో నిర్భరతగా నిర్మాణమవుతాయి. అందులోనూ ఖండకావ్యాలు సంక్షిప్తత ప్రధాన లక్షణంగా, అందునా వస్తు విస్తృతి లేకుండా, ఏకాంశ శ్రవ్యతతో కవి ఖండకావ్యాలు నిర్మిస్తాడు. క్లుప్తత, ఏకత, మౌళికత పాత్రల్లో క్రియాశీలత ఖండకావ్యాల్లో కని పించేలా అంశాలు సంభాషణ చాతుర్యం సావలుదీరి అతి వర్ణనలు లేకుండా, సూటిగా ఆధునిక పాఠకునికి ఆకర్షించడమే కాకుండా, ఆలోచింపచేయడమే ఖండ కావ్య స్వభావం. "ప్రాచీన సాహిత్యం అత్యంత నెమ్మదిగా పరిణామం చెందుతున్న సమాజాన్ని వ్యక్తీభవించడానికి ప్రయత్నిస్తుందని ఒక రష్యన్ విమర్శకుడంటాడు. ప్రతిపాదించే విషయాన్ని దృష్టిలో ఉంచుకొని, రచనా విస్తృతిని తయారు చేసుకోవడం ఆధునిక సాహిత్యవేత్త చేసే పని. ఆధునిక సమాజం అత్యంత వేగంగా పరిణామానికి లోనవుతుందని, సహజంగానే సమాజం తీవ్ర ఒత్తిడికి లోనవుతుంది. ఈ ఒత్తిడిలో పాఠకుడు రోజుల తరబడి ఒక రచనను అధ్యయనం చేయడం సాధ్యం కాదు. అత్యంత తక్కువ సమయంలోనే పఠనీయమైన రచనలు ఆదరణకు నోచుకున్నాయి. కవి ప్రయోగించే ప్రతిమాటకు విలువ ఉంటుంది. ఖండకావ్యంలో అనవసర వర్ణనలకు చోటు లేకపోవడానికి కారణమిదే. ఆధునిక సమాజ స్వభావానికి సుదీర్ఘమైన మహాకావ్యాలు పనికిరావు. రాళ్ళపల్లి చెప్పినట్లు అరకప్పుతో ఆకలి తీర్చుకొనువారి చేతిపనులు చిన్నవిగా ఉండుటకు అరుదు కాదు. కావ్యములెట్టెను కార్యములు అట్టివి అని స్పష్టమైన అభిప్రాయాన్ని వెలిబుచ్చి ఉన్నారు. ఇది ఖండకావ్యం పట్ల రాళ్ళపల్లిలో ఉన్న నిర్దిష్టమైన అభిప్రాయం. ఆధునిక పత్రికలు సాహిత్య ప్రచురణకు ఇస్తున్న ప్రాధాన్యత తక్కువ. పత్రికలకు ఇచ్చే కాస్త స్థలంలోనే కవి తన కృతిని ప్రకటించాలి. అందువల్ల కూడా ఆధునిక రచనల వైశాల్యంలో విస్తృతిలో కాక, సంక్షిప్తంగా నిర్మాణ మవుతుండటానికి కారణం ఖండకావ్యంలో పాత్రలు రెండు, మూడింటికన్నా ఎక్కువగా ఉండటానికి అవకాశం లేదు. కథ సంక్షిప్తమవుతున్నపుడు పాత్రలు ఎక్కువగా ఉండకూడదు. ఆ రెండు మూడు పాత్రల్లో కూడా సంఘర్షణ, సాంద్రత, పరిపుష్టిగా పండినప్పుడే ఖండ కావ్యం రాణించగలుగుతుంది. పాత్రల మధ్య మానసిక సంబంధం పట్టు కోల్పోకుండా ఉండి, పాఠకుని హృదయాన్ని పట్టుకోవాలి. అనవసర పాత్ర ఏ ఒక్కటీ కావ్య రంగస్థలం మీదకి ప్రవేశించిన ఖండకావ్య నిర్మాణ శిల్పంలో బీటలు పారుతుంది.

ఖండకావ్యాల్లో సంఘర్షణతో పాటు, సంభాషణా చాతుర్యం కూడా చాలా ప్రధానమైనది. ఖండకావ్యాల్లో ఏకపాత్ర ఉన్న సందర్భాల్లో సంఘర్షణ ప్రధానమైతే, రెండు మూడు పాత్రలున్నచోట సంభాషణ శిల్పమే కావ్యాన్ని నడిపించాలి. ప్రతి మాటకు విలువుండాలి. ప్రతి సందర్భానికి అర్థముండాలి. సన్నివేశ పరికల్పనలు, సంభాషణ నిర్మాణం ప్రధాన పాత్ర పోషిస్తుంది. ఒక రకంగా చెప్పాలంటే రెండు మూడు పాత్రలున్న ఖండ కావ్యాల్లో సంభాషణే శిల్పంగా పరిణమిస్తుంది.

## తారాదేవి - కథా శిల్పం :

ఈ ఖండకావ్యం 'తార' అనే రాజపుత్ర స్త్రీ గురించిన రచన. ఆ పేదపల్లెపడుచు హరసింగు అనే యువరాజును పరిచయం చేసుకోవడాన్ని తెలియజేస్తుంది. చిలకమర్తి రాజస్థాన కథావళిలో కేవలం ఒక పేజీలో ఉన్నటువంటి తార చారిత్రక కథనాన్ని, 175 పద్య, గద్యాలలో

రచించారు రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మ. మైసూరు పరకాల మఠంలో విద్యార్థిగా ఉన్న సమయంలో కేవలం 18 ఏళ్ళ ప్రాయాన, నూనూగు మీసాల నూత్న యవ్వనంలో రచించాడు.

కథ చాలా చిన్నది. మేవాడ్ రాజ్యానికి చెందిన ఐతిహ్యం. మేవాడ్ రాకుమారుడు హరిసింగ్ వేటతో కావ్యం ప్రారంభమవుతుంది. అడవిలో ఒక అడవిపంది హరిసింగ్ పరివారం నుంచి తప్పించుకొని పొలాలవెంబడి పరిగెత్తి, పరిగెత్తి ఒక జొన్న చేనులో దూరి దాక్కొంటుంది. జొన్నచేనులోకి ప్రవేశించిన ఆ అడవి పందిని తార అనే యువతి దానిని ఎదిరించి కేవలం జొన్నదంట్లుతోనే కొట్టి పందిని మూర్ఛపోగొడుతుంది. అడవిపంది వల్ల తమ పంట పొలాలు నాశనమవుతాయని ఆమె భయం. కానీ ఆమె ఒక అడవి మృగంతో పోరాడటం చూసి, హరిసింగ్ ఆశ్చర్యపోతాడు. ఆమె ధైర్య సాహసాలకు ముచ్చట పడిపోతాడు. ఆ వీర వనిత భద్రసింగ్ అనే రాజపుత్రుని కూతురని తెలిసి, ప్రేమిస్తాడు. భద్రసింగ్ చాలా పేదవాడు. అయినప్పటకీ తారను ప్రేమించి పెళ్ళి చేసుకోవడమే ఇందులోని ఇతివృత్తం.

ఇందులో కేవలం మూడు పాత్రలు. కథానాయకుడు హరిసింగ్, కథానాయిక తండ్రి భద్రసింగ్, కథానాయిక తార!. ఈ మూడు పాత్రల మధ్య ముప్పిరిగొన్న కథ. ఎక్కడ బిగి సడలకుండా, చిక్కని ప్రౌఢత్వంతో ఉన్న వస్తువు.

శ్రీకారంతో కావ్యం ప్రారంభించడం సాంప్రదాయ పద్ధతి. కానీ హరిసింగు వేటతో ఇలా మొదలవుతుంది.

చ॥ అదియదె సూకరంబు ఘనమల్లదె! వెల్పడె
నీనికుంజమం
దిదె పరువెత్తె! యింతటనె యిక్కడ నెక్కడనో
యడంగెరా!
యది బెదిరింపరా! కటుతరాద్భుటుల మరిలేచి
పారెదా!
యిదె! పురికొల్పు కుక్కల నదె! విడుమా!
తడవేల? బాణముల్

(తారాదేవి, ఖండకావ్యం, పుట -1, పద్యం-1)

ఈ ప్రారంభమే వినూత్నతత్త్వంతో నిండి వుంది. కేవలం నాలుగు పాదాలలో ఏకంగా ఎనిమిది వాక్యాలతో తొలి పద్యం ప్రత్యక్షమవుతుంది. చిన్న చిన్న వాక్యాలు ప్రాచీన తిక్కన పద్య శిల్పాన్ని తలపుకు తెస్తుంది. ఆ రోజులలో కట్టమంచిగారిది నన్నయ శైలి. రాళ్ళపల్లి వారిది తిక్కన శైలి అనేవారని తిరుపతిలో ఉన్న కొండమాచార్యులవారు అన్న మాటలు వాస్తవమేనని తోస్తుంది. వేటగాండ్రు ఒక అడవి మృగాన్ని వేటాడటంలో సంబంధమంతా పద్యంలో ఉంది. ప్రాచీన కావ్యాల్లోని వేట వర్ణన స్ఫురణకు వస్తాయి. మొదటి పద్యం శ్రీకారంతో కాకుండా ప్రారంభం కావడం నవ్యకథారంబ విధానం. ప్రాచీన రీతికి భరత వాక్యం, నవీన రీతికి నాందీ వాక్యంమని తెలుగు కవితా లక్ష్మి పలుకుతున్న కాలమిది. ఆ ప్రభావంతోనే శ్రీకారంతో కాకుండా ఇలా వేట వర్ణనతో ప్రారంభించడానికి కారణం.

పద్యనిర్మాణ వైచిత్రితోపాటు కథా వైచిత్రి కూడా పొటమరించింది. ఆ అడవి సూకరముతో ప్రాణభయంతో పారిపోయే తీరు కూడా ముచ్చటగొలుపుతుంది.

ఘుర్ఘుర ధ్వనులచే ఘ్రాణరంధ్రంబులు
గ్రిందుమిందుగ జేరి కేరియాడ
గాఱుముండ్లకు బోలు కెఱుకు వెంట్రుకలెల్ల
నొడలంతయును నిక్కబొడిచి లేవ
బడి జారుటకు జూడ, బెడదింపు మేనొక్క
యుక్కు దూలము చూడ్కి నొప్పుచుండ
బొదరిండ్ల బడుటచే ముండ్లతీవియలెల్ల,
దన వెంట్రుకల దపుల్కొనుచునుండ
జోదులందఱు దను జంప జూచి వెంట
బఱవ నాపందియును భీతి బారిపారి
'దక్కితిర! దేవుడా?' యంచు దలచి దూరె
జేరువనియున్న యొక జొన్న చేనిలోన"

(తారాదేవి, ఖండకావ్యం, పుట -1, పద్యం-4)

ప్రాచీన శైలీవర్ణన! పద్యనడక ఆసాంతమూ కావ్యశైలిలో నిర్మాణమైంది.

అడవిపంది ప్రాణ భయంతో వేట పరివారం నుండి వచ్చే ఆయుధాల నుండి తప్పించుకుంటూ సరాసరి ఒక జొన్నచేనులోకి వెళ్ళి దాక్కుంటుంది. ఆ జొన్న చేనులోకి వెళ్ళి ఆ అడవిపందిని చంపడానికి బయటకు తోలడానికి ఏ సైనికునికి ధైర్యం చాలడం లేదు. ఎవరూ చేనులోకి ప్రవేశించి ఆ సూకరాన్ని ఎదిరించే ప్రయత్నం చేయకుండా పొలంచుట్టూ చేరి మంతనాలు చేస్తున్నారు. పులి, సింహం, ఏనుగు వంటి అడవి జంతువులను ఎదిరించడం చాలా సులభం. కందకాలు తవ్వి, వలలు పన్ని, ఉచ్చులు వేసి ఏదో విధంగా మిగిలిన జంతువులను అదుపు చేయ వచ్చు. కానీ, అడవిపంది అలా కాదు. అది సరాసరి మనిషి మీదనే దాడి చేస్తుంది. కోరలతో చీల్చి చెండాడుతుంది. ప్రాణ భయంతో సైనికులు దాని సమీపంలోకి కూడా వెళ్ళలేకపోవడం చూసిన హరిసింగ్ పరిస్థితి ఏవిధంగా ఉందో రాళ్ళపల్లివారు చాలా చక్కగా అక్షరీకరించారు.

కానీ, ఆమె నేను జొన్నచేనులోకి వెళ్ళి పందిని బయటకు తోలుతాను అని చెబుతుంది. వేటగాళ్ళకు ఆమె మాటలు నవ్వులాటగా తోచాయి. ఆమెతో వెటకారాలాడుతూ, ఆమెను ఇంతమంది మగాళ్ళకు సాధ్యం కానిది ఒక ఆడది అడవిపందిని తరుముతుంది అంట! చోద్యంగా వుంది. మమ్మల్ని అందర్నీ హాస్యం చేస్తోందని, ఎకసెక్కాలు చేశారు. అయితే హరసింగ్ ఆమె సౌందర్యానికి ఆకర్షితుడయ్యాడు. ఆమె మాటలకు ఆశ్చర్యచకితుడయ్యాడు. "అమ్మాయి అది సాధారణ పంది కాదు. నీవు జొన్న చేనులోకి ఒంటరిగా వెళ్ళి ప్రమాదం కొని తెచ్చుకోవడం ఎందుకు? ఈ పొలంలో కేవలం దారి మాత్రమే చూపించమన్నాడు.

చ॥ అదివిని రాజపుత్రుగని యాతరుణీమణి యిట్లు పల్కె! మా
కిది యొక క్రొత్తగాదు మనుజేశ్వరా! పందులు వచ్చు నిత్యమున్
మదమున జేనినంతయు నాశము జేయగ, మాకు వీనికిన్
బెదిరిన కార్యమౌనె? యొక వేరయునన్ దుర జేల నిల్చునే

(తారాదేవి, ఖండకావ్యం, పుట -4, పద్యం-27)

ఉ॥ పందులు దున్నలొక్కటిగ బారగ దోలదు మింకి జేనిలో
నెందు భయంబులేక చరించుట మా కలవాటు మీరలా
పందిని దోలబోవ శ్రమవాటిలు నించుక గాన నేసెదా
నిక దరుమంగ బోదు నిట నిల్చుకయుండుడ టంచు బల్కినన్

(తారాదేవి, ఖండకావ్యం, పుట -4, పద్యం-28)

అని అతనికి సమాధానమిచ్చింది.

హరిసింగ్ ఆశ్చర్యపోయి అలాగే కానివ్వమన్నాడు. ఆమె ఒక జొన్నచేను దంటును వ్రేళ్ళతో సహా ఊడబెరికి ఆ దంటుతో ఆ జొన్న చేనులోకి వెళ్ళిపోయింది. ఆమెకు ఏమవుతుందోనని భయపడి పోయారు. ఆ జొన్న దంటుతో దానిని కొడుతూ, దాన్ని బాగా అలసిపోగొట్టింది. యూరంజు బల్లెంతో పొడవడంతో అది చనిపోయింది. తన సైన్యం చేయలేని పనిని ఒక సాధారణ యువతి చేయడంతో హరిసింగ్ అబ్బురపోయాడు. ఆమె తన పనిమీద తాను వెళ్ళిపోయింది. యువరాజు ఆశ్చర్యంతో మునిగిపోయాడు.

**ఆధార గ్రంథాలు :**

1. తారాదేవి ఖండకావ్యం - రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మ (కాకినాడ సరస్వతి మాసపత్రిక-1911)
2. అనంతరాగం - (సం) ఘట్టమరాజు అశ్వర్థనారాయణ, ఆర్వీఎస్ సుందరం
3. ఆధునికాంధ్ర కవిత్వం - సంప్రదయాలు - ప్రయోగాలు - డా॥ సి. నారాయణరెడ్డి
4. రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మ జీవితం - రచనలు - సమగ్ర పరిశీలన - బడిగె ఉమేష్ (పీహెచ్.డి. సిద్ధాంత గ్రంథం, హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం, హైదరాబాద్)

★

# నిత్య సాహిత్య కృషీవలుడు ఆచార్య సిమ్మన్న

- పొదిలాపు గోపాలనాయుడు, ఆంధ్రోపన్యాసకుడు, ప్రభుత్వ కళాశాల, సబ్బవరం.

ప్రతిభ, వ్యుత్పత్తి, అభ్యాసం కావ్య హేతువులుగా ఆలంకారికుల నిర్ణయం. నైసర్గికమైన ప్రతిభతో పాటు విస్తృత గ్రంథ అధ్యయనం, నిరంతర అభ్యాసం గలవారు సాహిత్య లోకంలో ఉన్నత శిఖరాలను అధిరోహించ గలరన్నది వాస్తవం. ఈ కోవకు చెందిన వారే ఆచార్య వెలమల సిమ్మన్న. శ్రీకాకుళం జిల్లాలో వంశధార నదీతీరంలో కుగ్రామంలో వ్యవసాయ కుటుంబంలో జన్మించి స్వయం కృషితో తెలుగు సాహిత్యంలో స్నాత కోత్తర, డాక్టరేట్ పట్టాలు సాధించి, అంధ్ర విశ్వ కళాపరిషత్ దూర విద్యా కేంద్రంలో తెలుగు ఆచార్యులుగా సేవ లందించారు. సిమ్మన్న విద్యార్థి దశ నుండి నిత్య చదువరి. మూడు దశాబ్దాలకు పైగా భోదనానుభవంతో వందలాది గ్రంథాల అధ్యయన విజ్ఞానంతో నిత్యం రచనా వ్యాసంగంలో మునిగి తేలుతూ పుష్కలమైన పట్టుదలతో రాణించిన సారస్వత జీవి వెలమల సిమ్మన్న. అధ్యయనం, అధ్యాపనం ఆయనకు ఉచ్ఛ్వాసనిశ్వాసాలు.

నిత్యం దినపత్రికల సాహిత్య పుటల్లో పాఠకులకు ఆయన పేరు దర్శనమిస్తుంది. అచార్య సిమ్మన్న 82 గ్రంథాలు రచించారు. 350 కి పైగా వారి వ్యాసాలు వివిధ సాహిత్య పత్రికలు, దిన పత్రికల్లో ప్రచురిత మయ్యాయి. అది గురజాడ 150వ జయంతి అయినా, తెలుగు భాషా దినోత్సవమైనా, కందుకూరి వర్ధంతి అయినా, బోయి భీమన్న జయంతి అయినా, రావి శాస్త్రి శత జయంతి అయినా, ఏ ప్రముఖ సాహిత్య సందర్భ మైనా సిమ్మన్న వ్యాసాలు పత్రికల్లో పాఠకులను పలక రిస్తుంటాయి. వారి రచనల్లో 7 గ్రంథాలు అముద్రితంగా ఉన్నాయని, త్వరలో ముద్రణ పొందగలవని తెలుస్తోంది.

సిమ్మన్న గారి రచనల్లో 4 బృహత్ గ్రంథాలు. అవి 1) తెలుగు భాషా చరిత్ర, 2) తెలుగు సాహిత్య విమర్శ - సిద్ధాంతాలు, 3) తెలుగు సాహిత్య చరిత్ర, 4)ఆధునిక భాషా శాస్త్రం. ఈ 4 గ్రంథాలు సిమ్మన్న గారికి ఎనలేని పేరు ప్రఖ్యాతులు సంపాదించి పెట్టాయి. ఈ పుస్తకాలు అత్యంత ప్రామాణికమైన రచనలు. తెలుగు స్నాతకోత్తర విద్యార్థుల పాఠ్యప్రణాళిక అనుసరించిన సమగ్ర రచనలు. బి.ఎ.లో తెలుగు ఐచ్ఛికాంశంగా స్వీకరించిన వారికి కూడా ఉపయుక్తం. వీరు డా॥ గుమ్మా సాంబశివరావు గారితో కలిసి రచించిన బాల వ్యాకరణ శాస్త్రీయ వ్యాఖ్యానం కూడా విద్యార్థులకు బాగా ఉపకరించే గ్రంథం. విద్యార్థులు, పరిశోధకులే గాక అధ్యాపకులు కూడా ఈ గ్రంథాలను ప్రామాణికంగా గుర్తించి అనుసరిస్తున్నారు. వివిధ పోటీ పరీక్షలకు వెళ్ళే విద్యార్థులు ఈ పుస్తకాలను విశేషంగా ఆదరిస్తున్నారు. తెలుగునాట పుస్తక ప్రచురణ, విక్రయ రంగంలో ప్రసిద్ధ సంస్థ విశాలాంధ్ర పబ్లికేషన్స్ వారు ఈ పుస్తకాలను క్రొత్తగా ముద్రించడం వాటి ప్రయోజనాన్ని తెలియజేస్తుంది.

సిమ్మన్న గారి తెలుగు భాషా చరిత్రలో 60 అధ్యాయాలు ఉన్నాయి. వివిధ అంశాల వర్గీకరణను ఆయన శాస్త్రీయంగా పట్టికల్లో పొందుపరిచారు. ఈ పుస్తకం తెలుగు భాషా చరిత్రకు రూపొందించిన విజ్ఞాన సర్వసంగా డా॥ సి. నారాయణ రెడ్డి పేర్కొనడం విశేషం. ఈ పుస్తకం భాషాభిమానులకు కరదీపిక. విద్యార్థులకు వెలుగు బాట. పరిశోధకులకు ప్రామాణికం. ఇప్పటికి 7 ముద్రణలు పొందింది. ఈ గ్రంథాన్ని ఆంధ్ర ప్రదేశ్ హిందీ అకాడమీ 2012లో హిందీ భాషలోనికి అనువదింప జేసింది.

తెలుగు సాహిత్య విమర్శ - సిద్ధాంతాలు గ్రంథం 2005లో వెలువడి ఆ తరువాత మరి 3 ముద్రణలు పొందింది. సిమ్మన్న విద్యార్థుల ప్రయోజనాలను దృష్టిలో

ఉంచుకొని వారి పాఠ్యప్రణాళికకు అనుగణంగా సరళమైన శైలిలో వ్యవహారిక భాషలో ఈ గ్రంథాన్ని రూపొందించారు. సాహిత్య విమర్శకు సంబంధించి అప్పటికే కొన్ని పుస్తకాలు వెలువడినా, ఆచార్య సిమ్మన్న విమర్శ రంగంలో వెలువడుతున్న నూతన ధోరణులను, క్రొత్త ప్రక్రియలను నిశితంగా పరిశీలించి ఎక్కువ సమాచారంతో సమగ్రమైన పుస్తకం రూపొందించారు. 51 అధ్యాయాలు వివిధ ప్రత్యేకమైన అంశాలకు సంబంధించినవి అయితే మిగిలిన 15 అధ్యాయాలు 15 మంది సాహిత్య విమర్శకుల కృషికి సంబంధించినవి.

సిమ్మన్న గారి సాహిత్య కృషిలో ఒక విలక్షణమైన దోహదం తెలుగు సాహిత్య చరిత్ర. ఈ గ్రంథంలో 36 అధ్యాయాలు ఉన్నాయి. ఇందులో ప్రాచీన, ఆధునిక సాహిత్యాలకు సంబంధించిన ప్రక్రియలు, కవులు, రచనలు గురించిన విమర్శనాత్మకమైన వివరణ ఉంది. సిమ్మన్న గారి ప్రణాళిక చాలా విస్తృతమైనది. ఆయన వివిధ సాహిత్య ఉద్యమాల చారిత్రక సామాజిక నేపథ్యాలను వివరించారు. ఇతర సాహిత్య చరిత్రల్లో చోటు చేసుకోని లేఖాసాహిత్యం, అనువాదం, నానీలు, హైకూలు, గజల్, రుబాయి, రెక్కలు వంటి ప్రక్రియలను కూడా వివరించారు. ఈ పుస్తకంలో వీరి శ్రమ విశేషంగా కనిపిస్తుంది.

ఆచార్య సిమ్మన్న గారి అధునిక భాషా శాస్త్రం కూడా విశేషంగా ఆదరణ పొందింది. తెలుగులో భాషా శాస్త్రం గురించి రచనలు పరిమితంగా ఉంటే వాటి కన్నా విపులమైన సమాచారంతో శాస్త్రీయంగా, సరళంగా సిమ్మన్న ఈ గ్రంథాన్ని రచించారు. ఈ గ్రంథంలో పాశ్చాత్య శాస్త్రవేత్తల కృషిని సమగ్రంగా వివరించారు. ఆచార్య వెలమల సిమ్మన్న గారి ఈ 4 గ్రంథాలు పటిష్టమైన ప్రణాళికతో, స్పష్టమైన విశ్లేషణతో, సులభ గ్రాహ్యమైన వివరణతో ప్రయోజనకరంగా ఉంటున్నాయి. విశ్వ విద్యాలయాల్లో పాఠ్య గ్రంథాల స్థాయిని సంపాదించాయి.

సిమ్మన్న సాహితీ వ్యక్తిత్వంలో ఆయన సామాజిక దృష్టి, సంఘ సంస్కరణ దృక్పథం ప్రముఖంగా గోచరిస్తాయి. అభ్యుదయ దృక్పథంతో రచనలు వెలువడడం సమాజా నికి, సాహిత్యానికి ప్రయోజనకరమని సిమ్మన్న భావన. ''బహుజన హితాయ బహుజన సుఖాయ'' అనే సూక్తి పట్ల వారికి ప్రబలమైన విశ్వాసం ఉన్నట్లుగా వారి రచనల వల్ల వెల్లడి అవుతున్నది. కందుకూరి, గిడుగు, గురజాడ లపై పుస్తకాలు వెలువరించారు. సంఘ సంస్కరణ దృష్టిగల కాళ్లకూరి నారాయణరావు గారి నాటకాలనైనా విమర్శనాత్మక గ్రంథం వెలువరించారు. హేతువాద, స్త్రీవాద, దళితవాద, ముస్లింవాద, ప్రాంతీయవాద, బి.సి.వాద రచనలను ఉచితంగా పరిశీలించి వాటి నిగ్గు తేల్చారు. అడివి బాపిరాజు కథలు, కవిత్వంపై పరిశోధన చేసిన సిమ్మన్న జాషువా రచనలు, ఆత్రేయ నాటకాలు, శ్రీశ్రీ మహాప్రస్థానం, విశ్వనాథ అంధ్ర ప్రశస్తి, ఆచార్య యస్వీ. జోగారావు సాహిత్యం మొదలైన అనేక అంశాలపై విశ్లేషణాత్మకమైన రచనలు చేశారు. భాషా శాస్త్రవేత్తల, సాహిత్య విమర్శకుల, పత్రికా సంపాదకుల జీవిత విశేషాలపై విలువైన వ్యాసాలు వ్రాసారు. ఇటీవల రాచకొండ విశ్వనాథ శాస్త్రి శత జయంతి సందర్భంగా వారి ఆరు సారా కథలు, బుక్కులు కథా సంపుటి, నిజం నాటకంపై ప్రామాణికమైన వ్యాసాలు రాసారు. తెలుగు సాహిత్యానికి సంబంధించిన ఏ అంశాన్ని, ఏ దృక్పథాన్ని, ఏ కోణాన్నీ విస్మరించకుండా అన్నిటినీ ఆపోసన పట్టిన సాహితీ అగస్త్యుడు ఆచార్య సిమ్మన్న.

సిమ్మన్న 50కు పైగా రేడియో ప్రసంగాలు చేశారు. విశాఖ నగరంలోనూ, ఇతర ప్రాంతాల్లోనూ సాహిత్య సంస్థలతో అనుబంధం కలిగి ఆయా సంస్థల్లో పలు ప్రసంగాలు చేశారు. అమెరికా, సింగపూర్ దేశాల్లోనూ అక్కడి తెలుగు సంస్థల ఆహ్వానం పై సాహిత్య ప్రసంగాలు చేశారు. ఆచార్య సిమ్మన్న మంచి పరిశోధకుడే గాక ఉత్తమ పర్యవేక్షకుడు గానూ మన్ననలందారు. వారి పర్య

వేక్షణలో 12 మంది పరిశోధకులు డాక్టరేట్ పట్టాలు, 28 మంది ఎం.ఫిల్. డిగ్రీలు పొందారు. సిమ్మన్న గారి మార్గదర్శనంలో ప్రముఖ జానపద గాయకుడు గద్దర్, ప్రతిష్ట నవలా కథా రచయిత ద్విభాష్యం రాజేశ్వర రావు, ప్రముఖ నటుడు, నాటక కర్త మిశ్రోల రచనలపై పరిశోధన జరిగింది. వర్తమాన తెలుగు సాహితీ లోకానికి ఆచార్య వెలమల సిమ్మన్న ఒక స్ఫూర్తి కేంద్రం. దారి దీపం.

**ఆధారాలు :**

1) ఆచార్య సిమ్మన్న గారితో ముఖాముఖి.
2) సిమ్మన్న గారి వివిధ రచనలు.

★★★

# రావిశాస్త్రి ఇంటర్వ్యూలు - అంతరంగ చిత్రణ

- ఆచార్య ఏటూరు జ్యోతి, తెలుగు విభాగం, కాకతీయ విశ్వవిద్యాలయం

'కథలు ఆకాశంలో పుట్టవు. మనిషి జీవితంలోంచి పుడుతాయి. అందుచేతనే రచయితలు జీవితానికి దగ్గరగా ఉండాలి. జీవితానికి దగ్గరగా ఉండగలిగినవాడే మంచి రచయితగా మిగులుతాడు అనేది రాచకొండ విశ్వనాథ శాస్త్రి గారి సిద్ధాంతం.

రచయిత సాహిత్యపరంగా, జీవితంపరంగా సాహిత్యంలో చెప్పిన విషయాలు, సాహిత్యంలో చెప్పలేక, మిగిలిపోయిన విషయాలును, జీవితపు మలుపులను, మొత్తంగా రచయిత అభిప్రాయాలను ఇంటర్వ్యూలలో వాస్తవంగా తెలియజెప్పే అవకాశం ఉంటుంది. జీవిత అనుభవాలు, జీవిత పరిజ్ఞానం, వైవిధ్యం, అనుభూతులు, హృదయస్పందనలు, ఆవేదనలు, ఆందోళనలు, ఉద్వేగాలు, కష్టాలు, కన్నీళ్ళు, సుఖ, దు:ఖాలు, మంచి, చెడు ఇలా వ్యక్తి జీవితంలోని ఒడుదుడుకులను, అంతరంగంలోని అనేక లోతు, పాతులను ఇంటర్వ్యూలలో వ్యక్తీకరించే అవకాశం ఉంది. వ్యక్తిగత విషయాలు, అతని స్వభావం, సాహిత్య దృక్పథం, జీవన విధానం, విశేషాలను సమగ్రంగా అధ్యయనం చేయవచ్చు. ప్రత్యేకంగా రావిశాస్త్రి గారి ఇంటర్వ్యూల్లో సాహిత్య ప్రయోజనం, రచయితల కర్తవ్యం గురించి వస్తు రూపాలకు ఉండే సంబంధాన్ని గురించిన అభిప్రాయాలు కనిపిస్తాయి. వీటి ద్వారా రావిశాస్త్రిగారి సాహిత్య దృక్పథాన్ని అంతరంగ ఆవిష్కరణను అంచనా వేయవచ్చు.

వాళ్ళగుండెల్ని వాళ్ళ మాటల్లోనే పలికించిన అతి సామాన్య రచయిత. స్నేహితులంటే రావిశాస్త్రి గారికి ఎనలేని అభిమానం ప్రేమ. 'నేను తెలుగు చదివి నేర్చుకోలేదు. వినినేర్చుకున్నాను అంటారు. 'సాహిత్యం శిష్టులకోసమేకాదు. శిష్టులకన్నా జనమే ఎంతో విశిష్టులు' అని వీరి నమ్మకం. "రచయితలు ప్రజల పక్షం వహించాలి. వారిని సమర్థిస్తూ రాయాలి" అన్నది వీరి నినాదం.

ఇంటర్వ్యూల ద్వారా సాహిత్య ప్రయోజనం, రచయితల కర్తవ్యం, వస్తురూపాలకు ఉండే సంబంధం. వీరి సాహిత్యజీవితం, సామాజిక జీవితాన్ని అర్థం చేసుకోవచ్చు.

స్వాతంత్రోద్యమ ప్రభావంతో కథలు రాయాడానికి కారణం చెప్తూ జాతీయోద్యమ ప్రభావంతో రాయడం కాంగ్రెస్, మహాత్మగాంధి, భగతసింగ్, నెహ్రు, తర్వాత అల్లూరి సీతారామరాజు అంటే అభిమానం జాతీయోద్యమ ప్రభావంతో కథలు కాని ఆ సందర్భంలో ప్రజలు పడుతున్న ఇబ్బందులను రాశాను. ఉద్యోగం దొరక్కపోతే అందర్నిని గ్రామాల్లోకి వెళ్ళమన్నారు గాంధీజీ ఆ సందర్భంలో "ఉద్యోగం దొరక్కపోతే" కథ రాశారు అది ఎక్కడ అచ్చయిందో తెలియదు కాని, ఆర్నెల్లకు గిడుగు రామ్మూర్తిగారు ఉద్యోగం దొరక్కపోతే" పేరుతో కథరాశారని తెలిసి, మన టైటిలే పెట్టారని గొప్పగా ఫీలయిపోయానని తెలుపుతాడు.

మార్కిస్ట్ దృక్పథం గురించి అడిగినపుడు రావిశాస్త్రి గారు, ఆ దృక్పథంతో కథలు రాశానని చెప్పలేను కాని నాకు పేదవాళ్ళంటే ఇష్టం. ఎందుకంటే నేను పేదరికాన్ని అనుభవించాను కాబట్టి అంటారు.

మంచి రచనలు చేయాలంటే కమిట్మెంట్ ఉండాలా? అనే ప్రశ్నకు రావిశాస్త్రిగారు కమిట్మెంట్ లేకుండా ఎవరూ రచన చేయరు. చిన్నపుడు తెలియకపోవచ్చు.కాని ఒక స్టేజ్కి వచ్చాక మాత్రం ప్రతి రచయిత తాను ఎందుకు రాస్తున్నాడో తప్పని సరిగా తెలుస్తుంది. అలా తెలియదు అనే వాళ్ళు వట్టిదొంగలు. సరదాకోసం, కాలక్షేపం కోసం రాయడం కాదు. తనికి తెలిసి కూడా జనాలకు వ్యతి

రేకంగా రాసే రచయితలకంటే దుర్మార్గుడు ఉండడు ఈ భూప్రపంచంలో అంటాడు. అల్పజీవి రాయక ముందు నేనేదో సరదాకోసం రాసేవాణ్ణి. అల్పజీవి రాశాక అందరూ నోటీస్ చేసారు. అప్పుడూ ఏమిట్రా బాబూ, మనమేం రాస్తున్నాం అని ఆలోచించాను కరెక్ట్‌గా ఏమిరాసినా ఒళ్ళు దగ్గర పెట్టుకుని రాయాలి అని "అదే నా జీవితంలో మలుపుతిప్పిన సందర్భం అంటారు. ఇక్కడ రచయితలు అందరికి కూడా హెచ్చరిక చేసినట్లు అర్థం చేసుకోవాలి.

సంప్రదాయం ప్రభావం మీపైన ఉందా అని అడిగితే తెలుగు నేర్చుకోలేదు, సంస్కృతం నేర్చుకోలేదు. కాని చిన్నప్పటి నుండి సంస్కృతం అంటే మంచి భాష అనే భావం ఉండేది. కాళిదాసు ఇష్టం. రఘువంశం ఇష్టం. చిన్నప్పుడు కథలు రాస్తుంటే విరాటపర్వం, రఘువంశం క్రిందపెట్టిరాస్తే మంచి కథలు వస్తాయని నమ్మకం ఉండేది. శ్రీకృష్ణ కర్ణామృతం చాలా యిష్టం. ఒక విధంగా చాలా శ్రావ్యంగా చదవచ్చు. తెలుగు పద్యాలు క్లాసికల్ అంటే నాకు ఇష్టం. Essayగా గుర్తుపెట్టుకోవచ్చు శ్రీశ్రీ గేయాల్లాగ అంటారు.

కోర్టులు, న్యాయశాస్త్రాల గురించి విమర్శిస్తారు. మరి న్యాయ వ్యవస్థ ఎలా ఉండాలని ఆశిస్తున్నారు అనే ప్రశ్నకు రావిశాస్త్రి గారి సమాధానం. ఇప్పటికంటే బెటర్‌గా ఉండాలనుకుంటాను ఎందుచేతనంటే జడ్జీలు చాలా మంది దొంగలైపోయింద్రు. వ్యాల్యూస్ ఏమి లేవు. జస్టిస్ శబ్దం కూడా తెలియకుండా పోయింది. లాయర్స్ చాలా మంది దొంగలు. అందరూ దొంగలంటే ఏడుస్తారు. నన్ను ×అషశ్రీబఐవ చేసుకుంటాను. కేసు ఎలా నెగ్గడం? ఎలా అబద్ధాలాడడం? ఎలాగ అబద్ధాలు ఆడించడం, అబద్ధాలు ఆడే వాడిచేత నిజం ఎలా చెప్పించడం. డబ్బు లిచ్చి కొనుక్కోవడం, అవసరమైతే వాళ్ళని బతిమాలు కోవడం వంటి వెధవపనులన్నీ చేస్తారు. చాలా మంది లాయర్స్ దొంగకాగితాలు సృష్టిస్తారు పరమ ధూర్తులు అంటారు. అందుకే బార్ అసోసియేషన్‌కు వెళ్ళను. కోర్టులో చెట్టు క్రింద కూర్చోని సిగరెట్ కాల్చడం చేస్తుంటాను అంటారు.

ఈ నాటి యువతకు ఇచ్చే సందేశం. సందేహాలను వదులుకుని, సామాన్య ప్రజల కోసం పాటుపడమని, ఏ విధంగానైనా సరే, రాజకీయంగా, ఆర్థికంగానైనా సరే సాంఘికంగానైనా సరే, తర్వాత నిజానిజాలు తెలుసు కొమ్మని అంటారు. వీరు రచనలు చేసే సమయం 10,11 గం॥ తర్వాత రాత్రి సమయంలో రాసేవారు. ఎందుకంటే నిశ్శబ్ధంగా ఉంటుంది. కాబట్టి రాత్రి సమయంలో రాస్తాను అంటారు.

ప్రతివారి మీద చిన్నప్పటి ప్రభావాలు ఉంటాయి. కదా మీపై మీ మిత్రుల ప్రభావం ఉందా అంటే చిన్నప్పటి మిత్రుడు అబ్బూరి వరద రాజేశ్వర్‌రావు ప్రభావం ఉంది. జీవితం గురించి వాడు తెలిపేవాడు కాని రచనా వ్యాసంగం గురించి తెలిపేవాడు కాదు. వాడు రచనలు చేసేవాడని నాకు తెలుసుకాని నేను రచనలు చేస్తానని వాడికి తెలియదు. నేను రహస్యంగా రాసే వాడిని. దొంగ రచయితని అంటారు.

వీరి రచనల్లో వీరికి నచ్చినది. 'ఆరుసారా కథలు' పాత్రలల్లో జరీ అంచు తెల్లచీరలో విశాలాక్షి' చాలా యిష్టం. చిన్నపిల్ల అమాయకురాలు. కష్టాలు పడింది. రత్తాలు రాంబాబులో ముత్యాలు పాత్ర బాగా నచ్చింది. హృదయా నికి హత్తుకునే పాత్రగా చిత్రించాను అంటాడు చిన్నప్పుడు కథలు రాసేపుడు ఏదో మనిష్టం సరదాకోసం రాద్దాం అనుకునేవాణ్ణికాని, ఎవరు చదివినా పరవాలేదు అన్నట్లుం డేది. కానీ అల్పజీవి రాసాక మహాకవి శ్రీశ్రీ గూడా నన్ను గుర్తించాడని తెలిపి భయమేసి ఒళ్ళు దగ్గర పెట్టుకుని రచయిత బాధ్యతలేమిటి అని తెలుసుకుని రాయడం ప్రారంభించాను. నేను రాసే కథ చదివి కారా మాష్టారు ఏమనుకుంటారు? శ్రీశ్రీగారు ఏమనుకుంటారు? కొడవటిగంటి కుటుంబరావు గారు ఏమనుకుంటారు. అని వాళ్ళని పాఠకులుగా అనుకుని రాసాను.

కథల్లో ఎక్కువగా దుష్టులు, దుర్మార్గులు కనిపిస్తారు. లోకంలోని చెడును చూపించడం ప్రధానం అను కుంటారా? ప్రధానం అని ఏమి అనుకోలేదు కాని, లోకంలో దుష్టులే ఎక్కువగా కనిపిస్తారు. లోకంలో మంచివాళ్ళు తక్కువగా ఉన్నారు. అందుకే వాళ్ళే ఎక్కువగా కనిపిస్తారు. మంచికి హాని, చెడ్డకి సాయం చేయగూడదు ప్రతి రచనా దీన్ని దృష్టిలో పెట్టుకుని రాసిందే.

రచనలు చేద్దామనుకునేవారికి సూచనలు ఇచ్చారు రావిశాస్త్రిగారు.

మంచిగ రాయాలి, మంచిగా ఉండాలి. మంచిగ ఉన్నా, ఉండకపోయినా, వ్యక్తి తనమంచి తనం కోసం రాయాలి. రాసిందయినా పాఠకుడికి సులభంగా బోధపడే లాగా రాయాలి. కళ్ళకు కట్టినట్లు రాయడం నాకు సరదా. ఏదైనా జరిగితే ఆదృశ్యం కళ్ళకి కట్టనట్టుగా, కనిపించే టట్లుగా రాయాలి అంటారు.

సమాజం ఎలా ఉండాలనే విషయంపై చెప్తూ సమాజం బాగుండాలని అనుకుంటాం. సోషలిస్టు సమాజమైతే బాగుంటుందని నా నమ్మకం సమతా సమాజం సమాన అవకాశాలుండే సమాజం ఉండాలి.

రచయితగా మారడం గురించి 5వ తరగతి నుంచి డిటెక్టివ్ నవలలు చదివేవాడిని, అప్పట్లో కథలు, రాయాలనిపించి, కథలు రాసి పత్రికలకు పంపిన తిరిగొచ్చేవి. చివరకు 1941లో 'దేవుడే చేశాడు అనే కథ వినోదిని' పత్రికలో ప్రచురితం అయ్యింది. అచ్చయిన నా మొదటి కథ అదే కానీ అది అచ్చయినట్లు నాకు తెలియదు. ఒక మిత్రుడు ఆ కథను 'వినోదిని'లో చదివి నన్ను వెక్కిరించాడు. ఆ రకంగానే, నా కథ అచ్చయిన విషయం తెలిసింది. ఆ తర్వాత 8 సం॥ వరకు ఏ కథ అచ్చుకాలేదు. ఆ తర్వాత 'చిత్రగుప్త' పత్రికలో చాలా కథలు అచ్చయ్యాయి. భారతిలో కూడా కొన్ని కథలు అచ్చయ్యాయి. భారతి సంపాదకుడు మీ కథలను చాలా కాలంగా గమనిస్తున్నాం. 'అల్పజీవి' ప్రచురించబోతున్నాం అని తెలిపారు. ఇక ఆ రాత్రంతా ఉద్వేగంతో నిద్రపట్ట లేదు. అల్పజీవి ప్రచురితమయ్యాక రీడింగ్‌రూమ్‌లో నేను చదరంగం ఆడున్నాను. శ్రీశ్రీగారు వచ్చి నన్ను అభినందిం చారు. అది మా తొలిపరిచయం. కారా గారితో 1955 నుంచీ స్నేహం. ఇలా వీరి అనుభవాలు సాహితీ పరిచయ అనుభవాలను కళపోసుకున్నారు. జయ (యం.ఏ తెలుగు విద్యార్థి) చేసిన ఇంటర్వ్యూలో లేడీస్‌హాస్టల్‌కి దగ్గరగా ఉన్న రావిశాస్త్రిగారి ఇంటికి విద్యార్థి మాస్టారు అత్తలూరి నరసింహారావు గారితో పాటు వెళ్ళి అవీ, ఇవీ అడిగింది. ఆ సందర్భంలో మీరు పత్రికలకు ఇచ్చే జవాబులతో పాఠకులు శాటిన్‌పై కాలేకపోతున్నారు అని అడిగితే, అసలు నాకు ఇలాంటివి నచ్చవు. మొహమాటంతోనే ఇంటర్వ్యూలు ఇస్తున్న అంటారు. 70 ఏళ్ళు వచ్చాయి. ఏప్పుడోపోతాం చనిపోతే చదివినదంతా మర్చిపోతాం గదా. మళ్ళీ జన్మంటూ ఉంటే ఆకాశంలో ఎగిరేపక్షిలా, నీటిలో ఈదే చేపలా పుట్టాలని లేదు. కాని మళ్ళీ భూమి మీదే జన్మించాలనీ అది చీమగా పుట్టి చలసాని ప్రసాద్‌ని కుట్టాలని ఉంది. నేను అభిమానంతో కుట్టినా అతనికి నేను అని తెలియక చంపేస్తాడేమో!! అంటాడు.

కథలు రాసేపుడు వీళ్ళలాగా వాళ్ళలాగా రాయాలని అనుకోలేదు. సింపుల్‌గా రాస్తే బాగుంటుందనిపించింది. చాలాకాలం రాయలేననిపించింది. 'పాల్-డి-క్రూయిఫ్' రాసిన 'మైక్రోబ్‌హంటర్స్' పుస్తకం చదివినాకా సింపుల్ ఇంగ్లీష్‌లో రాసాడు. మనం కూడా కథలు రాయెచ్చు. చదివే వాళ్ల చదువుతారు. లేనివాళ్ళు లేదు.అని రాయటం మొదలు పెట్టాను అంటారు.

చెహోవ్, డికెన్స్‌ల ప్రభావం, విక్టర్‌హ్యూగో, ఓహెన్రీ మొపాస, టాల్‌స్టాయ్, గురజాడ, శ్రీశ్రీల ప్రభావం కూడా నాపై ఉంది. ఆ ప్రభావం నుండి తప్పించుకోవడం కష్టం.

నవలా, కథా ప్రక్రియలో ఏదితృప్తిని ఇవ్వలేదు. జాను తెలుగులో కథలు మల్లాది రామకృష్ణశాస్త్రి, శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి లాంటి వారు రాసారు. ఇపుడు ఎవరూ రాయడం లేదు. మధ్యతరగతి వాళ్ళలో తెలుగు భాష

లేదు. అందుకే తెలుగురాయలేదు. అందమైన జానుతెలుగు పల్లెటూళ్ళల్లో మిడిల్‌క్లాస్ క్రింది వర్గంలో ఉంది. నా జనరేషన్ ఆడవాళ్ళలో ఇంకా జానుతెనుగు ఉంది. ఇప్పటి మిడిల్ క్లాస్ ఆడవాళ్ళలోనూ తెలుగు లేదు. అంతదాకా ఎందుకు మా అమ్మగారికి వచ్చిన తెలుగు మా చెల్లెలికి రాదు. జాను తెనుగు ఎక్స్‌ప్రెషన్స్‌లో గొప్ప నేటివిటి ఉంటుంది.

ఫెమినిజం గూర్చి చెపుతూ సోకాల్డు మధ్యతరగతి స్త్రీలకు వేరే పనీపాటా లేక చేసే అల్లర్లు స్త్రీయా, పురుషుడా అని ఆలోచించకూడదు. మనిషిగా ఆలోచించమనండి. వీళ్ళకన్నా యింట్లో ఉండే గయ్యాళి తనాన్ని భరించగలం అంటారు.

వయోభారంలో సహజంగా మనిషికి ఏమనిపిస్తుంది. అంటే "అనాయాస మరణం వినాదైన్యేన జీవితం" ఎవరైనా సుఖప్రదమైన మరణాన్ని కోరుకుంటారు. అని వీరి అభిప్రాయం.

తన రచనల్లో వర్ణనలు ఎక్కువగా ఉంటాయి. అనే విషయానికి చెప్తూ విషయ పరిపుష్టికి, భావతీవ్రతా సూచికంగా, సమర్థంగా వర్ణనలు చేస్తే తప్పులేదు. చుట్టూ ఉన్న వాతావరణాన్ని పరిచయం చేయటానికి కూడా వర్ణనలు అవసరమే. ఆ వాతావరణ అనుభూతికి పాఠకుడికి అందించటానికి కూడా వర్ణనలు అవసరం. కాని అది అదుపు తప్పొద్దు అంటారు.

## వస్తు రూపాలపై అభిప్రాయం :

చెప్పే విధానంలో ఒక ఆకర్షణ ఉండాలి. అయస్కాంత ఆకర్షణలాగా హృదయానికి హత్తుకుపోయే ప్రత్యేకత ఉండాలి. అయితే రచయిత ఎలా చెప్తున్నాడు అనే దానికంటే ఏమి చెప్తునాడు. అనే దానికి ప్రాముఖ్యత ఇవ్వాలి. కాబట్టి ముందు సబ్జెక్ట్‌ని నిర్ణయించుకోవాలి. దానిని ఎలా అందించాలి? ఏ విధంగా చెప్పాలనేది తరువాత విషయం. కనుక వస్తువు ముఖ్యం. రచనా విధానం. రచయిత సామర్థ్యాన్ని బట్టి ఉంటుంది. నాది ప్రత్యేకమైన రచనా విధానంలో రూపుదిద్దుకోవటానికి న్యాయవాదిగా నా ప్రాక్టీసు, కోర్టు వాతావరణం, వివిధ ప్రాంతాలు నా క్లయింట్, లోకపరిశీలన, నా జీవిత అనుభవం వీటన్నిటిని నాకు తెలిసిన భాషలో వ్యక్తం చేసిన అంటారు.

## రచయిత నిబద్ధత గురించి :

రచయితకు ఫలానా కమిట్‌మెంట్ అనవసరం. అయితే లేబిల్స్ తగిలించుకోకుండా రచయిత మంచికి నిబద్ధుడైతే చాలు. మరి ఏది మంచి అనేది వివాదాస్పద అంశం. రచయిత జీవితాన్ని బట్టి, అతని జీవితదృక్పథాన్ని బట్టి మంచి అనేది ఉంటుంది. దేనికైనా పునాది సమాజం. జీవితం వీటిని బట్టే యితివృత్తంగాని, పాత్రలు గాని ఉంటాయి.

ఫెమినిస్ట్ సాహిత్యం, మహిళోద్యమాలపై. . . . స్త్రీ విముక్తి అని, పురుషాహంకారం అని, ఫెమినిజం అని రకరకాల వాళ్ళు రచనలు చేస్తున్నారు. స్త్రీ విముక్తి కాదు. సామాజిక బానిసత్వం నుండి ప్రజలందరికి విముక్తి లభించాలి అంటారు.

సాహిత్య ప్రయోజం గురించి రచనలో గొప్పతనం గురించి.

ప్రతి రచయిత తాను వ్రాసేదానికి ఏదో ఒక ప్రయోజనం ఉంటుందనే వ్రాస్తాడు. ఒక ప్రయోజనం to instruct other man or to reform other man. రచనల్లో గొప్పతనం, ప్రయోజనం బట్టి దాని గొప్పతనం ఉంటుంది. దాని ప్రయోజనం సంఘంలోని జన సామాన్యపు ప్రయోజనాలతో కలిసిపోతే దానితో కళా నైపుణ్యం చేరిపోతే అది కలకాలం నిలిచిపోతుంది. వేమన్న కవిత్వం శ్రీశ్రీ కవిత్వంలా నా కథను గూర్చి కాలం చెప్పాల్సి ఉంది. రావిశాస్త్రి గురించి కొడవటిగంటి కుటుంబరావు ఇలా అంటారు.

'రావిశాస్త్రి ఈ దేశపు, ఈ కాలపు మేధావి వర్గం చేత బ్రహ్మరథం పట్టించుకోగల రచయిత ఆయన కథలు

చదివాక, చదవక ముందున్న స్థితిలోనే ఉండగలవాడు జడుడై ఉండాలి. ఆయనలో ప్రచారగుణం ఉన్నది. పాఠకుణ్ణి కాలర్ పట్టుకుని నిలదీసే లక్షణం ఉన్నది. శిల్పవైవిధ్యం ఉంది. నూతన ప్రయోగాలు చేసే సమర్థత ఉన్నది. వీరిది విశిష్టమైన శైలి. విమర్శలు నేనేవి చదవలేదు. నాకు విమర్శ గురించి స్పష్టమైన అభిప్రాయాలు ఏం లేవు. ఏదో కథ రాస్తాం. అది బాగుంటే జనం ఒప్పుకుంటే ఒప్పుకుంటారు. ఒప్పుకోకపోతే పోతుంది. అది నిలబడదు. ఇక్కడ ఉదాసీనత కనిపిస్తుంది. రచన నిలబడడం, నిలబడకపోవడం అనేది రచన బలం మీదనే ఆధారపడి ఉంటుందనే మాట నిజమే కాని, విమర్శ ఒక రచన నిలబడడానికి, నిలబడలేకపోవడానికి కారణాలను, సూత్రాలను వివరించడం ద్వారా సాహిత్య పురోగతికి తోడ్పడుతుందన్న విషయాన్ని గూడ గుర్తించవలసి వుంటుంది.

రచన మంచి చెడుల విచక్షణా జ్ఞానాన్ని పెంచడానికి ఉపయోగించాలన్నది అలాంటి రచనలు చేయడం రచయితల కర్తవ్యం అని చెప్పాడు. 'ఉడుకు నెత్తురు ఉన్నవాడు దుష్టశిక్షణ కోసం కత్తులైనా పట్టాలి. కత్తుల్లాంటి కలాలైనా పట్టాలి' అని రచయితలకి కర్తవ్యబోధ చేస్తాడు.

తాను ఎందుకోసం రచన చేస్తున్నాను? అనే విషయాన్ని సూటిగా, సరళంగా వివరిస్తాడు రావిశాస్త్రి తన రచనలకు సామాజిక ప్రయోజనంతో పాటు, స్వీయ సంస్కరణ అన్న ప్రయోజనం కూడా ఉంది. 'నా కోపం, తాపం నా దు:ఖం, సంతోషం నా సరదా, నా క్యూరియాసిటీ మొదలగునవి ఇతరులకు తెలియజేయడానికి నేను కథలు రాసాను అనుకుంటున్నా' అంటాడు రావిశాస్త్రి

కథకు ముగింపు విప్లవాత్మకంగానే ఉండాలా అనే ప్రశ్నకు రావిశాస్త్రి గారు,

ఒక వస్తువును ఎలా చెబితే బాగుంటుందనుకుంటే అలా చెపుతారు. వెటకారంగా చెప్పాలంటే జాలిగానో, కోపంగానో చెప్పాలంటే మరోవిధంగా పాఠకున్ని ఎలా ఆకర్షించాలి అనే విషయం గురించి మాత్రం ఆలోచించే వాడిని. మన కథను పాఠకులతో ఆకర్షింపచేయాలి. కాబట్టి ఏవిధంగా రాస్తే బావుటుంది అని నాకు తోస్తే, నా అనుభవం మీద, నాకున్న లిమిటేషన్స్ బట్టి, నాకున్న జ్ఞానం బట్టి అలా రాస్తాను. ఒకరు రాయకూడదు అన్నారు కాబట్టి ఆవిధంగా రాయడం మానను. అలాగే జీవితాన్ని ఉన్నదున్నట్లుగా సాహిత్యంలో చిత్రించడం ఎపుడు జరగదు. ఇలా రావిశాస్త్రిగారి దాదాపు 15 ఇంటర్వ్యూలను పరిశీలించి వీరి అతరంగాన్ని ఆవిష్కరింపజేసిన ప్రయత్నం ఇది. తాను చూసిన జీవితం నుండే వస్తువును తీసుకున్నాడు. న్యాయవాదిగా రావిశాస్త్రి అనుభవాలు సమజా స్వభావాన్ని అర్థం చేసుకోవడానికి తోడ్పడ్డాయి. సాహిత్యంలో నిజ జీవితంలో వృత్తిజీవితంలో కూడా పేద ప్రజల పక్షాన నిలబడ్డాడు. ఎందుకంటే తను పేదరికాన్ని అనుభవించాను కనుక అని చెప్తాడు.

విమర్శలు 'నేనం చదవలేదు. నాకు విమర్శల గురించి స్పష్టమైన అభిప్రాయాలేం లేవు. ఏదో కథ రాస్తాం. అది బాగుంటే బాగుంటుంది. జనం ఒప్పుకుంటే ఒప్పుకుంటారు. ఒప్పుకోకపోతే పోతుంది. అది నిలబడదు. అని ఒక ఉదాసీనత కనిపిస్తుంది. రావిశాస్త్రి గారి 'రత్తాలు - రాంబాబు' సీరియల్‌గా వస్తున్నపుడు వచ్చిన విమర్శలు ప్రతి విమర్శల మీద తన అభిప్రాయాన్ని చెప్తూ విమర్శ విడిచిపెట్టి, విమర్శకుల మీద వ్యక్తిగతంగా విసుర్లు విసరడం మంచిది కాదని అంటారు. దీన్ని బట్టి రావిశాస్త్రి గారికి విమర్శ పరిధి, విమర్శ ప్రయోజనాన్ని గురించి రావిశాస్త్రి ఒక స్పష్టమైన అభిప్రాయం ఉంది అని తెలుసుకోవచ్చు.

## రచయిత :

మంచి, చెడుల విచక్షణా జ్ఞానాన్ని పెంచడానికి రచన ఉపయోగపడాలని కోరుకుంటాడు. అదే రచయితల కర్తవ్యం అవ్వాలని అంటాడు.

సమాజంలోని వ్యక్తులు మాట్లాడిన మాటలు ఏమైనా ఉన్నది ఉన్నట్లుగా రచనల్లో తీసుకున్నారా?

అంటే మా జిల్లాలో పాటక జనం తెలుగు బాగా మాట్లాడుతారు. బహుశా బాధలవల్లకావచ్చు. ఏం మాట్లాడినా పవర్‌ఫుల్‌గా ఉంటుంది. మా ఊరు అనకాపల్లి దగ్గర తుమ్మపాల అంతకుముందు దానిపేరు స్థూపాల, బౌద్ధ స్థూపాలుండేవి. చివరికి తుమ్మపాల అయ్యింది. ధాన్యం నూర్పిడిరోజుల్లో చిన్నపుడు ఓసారి మాఊరెళ్ళాను. అర్థరాత్రి అయ్యింది. జనవరి కాబట్టి బాగా చలిగా ఉంది. వెన్నెల కూడా ఉంది. మాటూరితాత అనే మా పాలికాపు ఉండేవాడు. ఇద్దరం వడిగడ్డితో చలి కాచుకుంటున్నాం. అపుడు ఆ తాత 'ఆహా ఎన్నెలా! కన్న తల్లీ పేదోడి దీపమా" అన్నాడు. ఈ మాటను కథలో ఉపయోగించుకున్నాడు. ఒక పేదరాలు ఒకసారి మా మేనమామ ఇంట్లో తన కష్టాలు చెప్పుకుంటుంది. ఆ సందర్భంలో నేను, నీకు ఈ ఊళ్లో దిక్కెవరు లేరా? అని అడిగాను. 'దిక్కెవరన్నారు బాబూ. ధరణి భూదేవి ఆపైన దేముడు. ఆ ఎనక తమరిలాంటి మారాజులు' అని పోయెటిక్‌గా అన్నది. దాన్ని కథలో ఉపయోగించుకున్నాం అంటారు.

కోర్టులో ఆర్గ్యుమెంట్ జరిగేటపుడు అవతి వాడిని గట్టిగా దబాయిస్తేగాని, మన క్లయింట్‌కి తృప్తిఉండదు. కేసు ఓడినా మాలాయరు గట్టిగా మాట్లాడాడని క్లయింట్ తృప్తిపడుతాడు. ఒకసారి ఒక ఎస్.ఐ.ని క్రాస్ ఎగ్జామిన్ చేస్తున్నా అతని రికార్డ్‌కి వ్యతిరేకంగా సాక్ష్యం చెపుతున్నాడు. అలాంటపుడు నేను గట్టిగా వాదించేందుకు ఏముంటుంది. తప్పుడు సాక్ష్యం చెప్తున్నాడని చెప్పి కూర్చున్నా. బైటికొచ్చాక మా క్లయింట్ నన్ను తగులుకుని' ఆ ఎస్.ఐ.ని అలా ఒగ్గేసేవేటి బాబూ, ఏమడగలేదే? నువ్వడగనందుకు సంద్రంలో కెరటాలు లెగుస్తాయే, అలా నా కడుపులో కోపం కుతలకుతలాడుతూ లేసింది అన్నాడు. దీన్ని కూడా ఒక చోట వాడుకున్నాను అని చెప్తాడు. బాధలు పడ్డవారు ఏం చెప్పినా పవర్‌ఫుల్‌గా చెప్తారు. వాళ్ళలోని artistic urge ఆ రూపంలో వ్యక్తమవుతుందనుకుంటా. హరిజనులు బాగా పాట పాడుతారు. బాగా డాన్సు చేస్తారు. బాధలు పడతారు గనుక వాళ్ళలో artistic urge ఎక్కువ ఉంటుంది. Powerful expression కూడా ఉంటుంది అంటారు. దీన్ని బట్టి రచయితగా రావిశాస్త్రి గారి పరిశీలనా దృష్టిని అర్థం చేసుకోవాలి. కవి సమాజాన్ని పరిశీలిస్తాడు. రచయితకున్న ప్రాపంచిక దృక్పథంగా చూడాలి. ఏ సమాజం తమను రచయితలుగా మార్చిందో ఆ సమాజం పట్ల బాధ్యతతో ఉండడం రచయితల కనీస బాధ్యత.

★★★

# పల్లె బతుకుల నిలువెత్తు సంతకం కె.వి. నరేందర్ 'ఊరు' కథలు

- **తౌడూరి రవీందర్,** పరిశోధక విద్యార్థి, కాకతీయ విశ్వవిద్యాలయం, వరంగల్.

ఆధునిక సాహిత్యంలో "కథ" అనే సాహితీ ప్రక్రియ ప్రపంచవ్యాప్తంగా ఎందరినో పఠనాసక్తుల వైపు మళ్ళించి, నేటికీ అజరామరంగా వెలుగొందుతున్నది. అవ్యక్త సమాజాన్ని, మానవ సంబంధాల్ని ఎంతో గొప్పగా చిత్రించి వాస్తవంలా మన ముందుంచుతుంది కథ. మన దృక్పథాన్ని బట్టి, మన జ్ఞాన స్థాయిని బట్టి, మన అనుభవాలను బట్టి, సామాజిక నేపథ్యం, మానవ సంబంధాల తీరు కథల్లో ప్రతిఫలిస్తుంది. అలాంటి కథా సాహిత్య ప్రక్రియకు మధ్య తరగతి మానవ సంబంధాలను, తెలంగాణ వృత్తి జీవన వైవిధ్యాన్ని అద్ది అద్భుతమైన కథలందించిన నరేందర్ గారి "ఊరు" కథల సంపుటిలోని కథలు పల్లె గుండెల వ్యథల్ని మన కళ్ళకు కట్టినట్లు చూపిస్తాయి. "మనిషి తాను ఏదేని సంఘటన వల్లనో, సందర్భంలోనో పొందిన ఆనందానుభూతులు, సంఘర్షణలు, మానసిక వైఖరులు తోటి వాళ్ళకు చెప్పుకొని ఊరట పొందుతాడు. ఇట్లా చెప్పే క్రమంలో శ్రోతల ఆసక్తిననుసరించి ఆవిర్భవించే కథన పద్ధతిలో రూపొందినదే కథ" అని ఆచార్య బన్న అయిలయ్య గారన్నట్లు, తాననుభవించిన, చూసిన తెలంగాణ పల్లె బతుకులను ఈ ఊరు కథల్లో పొందుపరిచారు కె.వి. నరేందర్ గారు.

కె.వి. నరేందర్ జగిత్యాల జిల్లా, గొల్లపల్లి మండలం, చిల్వకోడూర్ గ్రామంలో జన్మించాడు. ప్రస్తుతం జగిత్యాల ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయునిగా పని చేస్తున్నారు. చిన్నప్పటి నుండే యండమూరి వీరేంద్రనాథ్ రచనలు, సినారె గారి రచనలు ఎక్కువగా చదువుతుండేవారు. ప్రముఖ కవి అలిశెట్టి ప్రభాకర్ ప్రభావంతో మొదట్లో కవిత్వం రాశారు. ఆ తరువాత 1989లో "ఏడడుగుల కింద" అనే కథతో నరేందర్ గారు తెలుగు కథా సాహిత్యంలోకి అడుగుపెట్టారు. ఇప్పటి వరకు 150కి పైగా కథలు ఆయన కలం నుండి ప్రాణం పోసుకున్నాయి. మనో గీతం, యుద్ధం, అమ్మ, బురదలో జాబిల్లి, కాలుతున్న పూలతోట, నాతి చరామి, ఊరు, సిటీ, విభిన్న, పోరు, చీపురు, నాన్న, కథమానం భవతి అనేవి వీరి కథా సంపుటాలు. బేబీ ఓ బేబీ, శిథిల స్వర్గం, నల్ల సముద్రం, అత్తారింటికి దారేది అనే నవలలు రాశారు. నేను నాయకురాలు నాగమ్మను, నేను రుద్రవీణని, జగిత్యాలని.... అనే దీర్ఘ కవితలు, తెలంగాణ గడీలు అనే చారిత్రక పరిశోధన గ్రంథం వీరు రచించారు.

కె.వి. నరేందర్ తన కథలన్నింటిని ఏకాంశ కథలుగా సంపుటీకరించారు. అతను మొదట్లో పలు టీ.వీ. కార్యక్రమాలకు, ధారా వాహికలకు, స్క్రిప్టు రైటర్‌గా పని చేయడం వలన వారి కథలన్నీ విజువలైజ్డ్‌గా ఆ దృశ్యం మన కళ్ళ ముందు కదలాడుతున్నట్లుగా ఉంటాయి. వీరి నాటక రచనకు గాను నంది బహుమతి పొందడం జరిగింది. 2016లో ముఖ్యమంత్రి గారి చేతుల మీదుగా ఉత్తమ కథా రచయిత పురస్కారాన్ని అందుకున్నారు.

"జీవిత సత్యాల్ని పిండకుండానే జీవన ఫలాన్ని పాఠకుల చేతుల్లో పెట్టడం కథకులు చేస్తుంటారు. అపుడది జీవితంలాగే కనపడుతుంది. పిండ గలిగే వారికి అందులో జీవిత సత్యాలు కనపడుతుంటాయి" అని తన కథలబడిలో బి.ఎస్. రాములు గారన్నట్లు నరేందర్ గారు రాసిన కథలన్నీ మన చుట్టూ, మనలోనే జరిగినట్లు అనిపిస్తాయి. ఈ ఊరు కథల్ని చదివాక ఊరు అనేది ఒక మౌనవికల స్వప్నమై మన ముందు ఉంటుంది. ముఖ్యంగా యంత్రాలు సమాజ పరిస్థితిని నిర్ణయిస్తున్న తీరుని, ఆ తీరులో పల్లె తనాన్ని పోగొట్టుకొని ఊరు ఉనికినే కోల్పోతున్న దృశ్యాలు ఈ కథల్లో గుండెని తడి చేస్తాయి.

ఊరు కథా పంపుటి 2005లో ప్రచురింపబడింది. ఇందులో మొత్తం 14 కథలున్నాయి. ఈ కథల ఇతి వృత్తాలను పరిశీలిస్తే మొదటి కథ "బర్రె" లో తరతరాలుగా మానవజాతికి, ముఖ్యంగా గ్రామీణ భారతంలో సమృద్ధిగా పాడిని కురిపిస్తూ పాల ఉత్పత్తిలో ఈ దేశం అగ్రగామిగా ఉండడంలో అద్వితీయమైన పాత్ర పోషిస్తున్న గేదెల మనోవేదనను, వ్యధను చిత్రీకరించారు రచయిత. తమ గేదె జాతితో పాలు, పెరుగు వంటి ఉత్పత్తులను పొందుతూ, లాభాలను ఆర్జిస్తూ, ఆరోగ్యాన్ని పొందుతున్న మనిషి, ఆవును పరమ పవిత్రంగా భావించడాన్ని, దైవంగా కొలవడాన్ని జీర్ణించుకోలేక పోతుంది ఆ ఇంటి గేదె. ఆవును పూజించడం కాదు, తమను ఈ దేశపు జాతీయ జంతువుగా ప్రకటించాలని గేదెలన్నీ తీర్మానించుకోవడం, వాటి ఆత్మగౌరవ పోరాటాన్ని తెలియజేస్తుంది. గృహ ప్రవేశానికి ఆవును గౌరవంగా తీసుకెళ్తూ, ఆ ఇంటి బర్రె ముసలిదైందని "అల్‌కబీర్"కి కోతకు పంపడంతో ఈ కథ ముగిసినా, పాఠకుడి మనసును బాధతో మెలిపెడుతుంది.

"ఉసుళ్ళు" కథలో ఊర్లోని కులవృత్తులవారైన అంటు, ముట్టు పని చేసే చాకలి, మంగళి వాళ్ళ పట్ల దొరల, దొరసానుల వివక్షా పూరిత ప్రవర్తన కళ్ళకు కట్టినట్లు కనబడుతుంది. పద్నాలుగేళ్ళ రాజవ్వ, తన తల్లి లింగవ్వతో కలిసి దొరసాని ఇంటికి బట్టల మోపు తీసుకెళ్ళడం జరుగుతుంది. అక్కడ ఉన్న మంగళి అంజవ్వ, లింగవ్వలను దొరసాని చాలా దారుణ పదజాలంతో అవమానకరంగా మాట్లాడుతుంది. ఇది వింటున్న రాజవ్వ సహించలేక పోతుంది. అట్లాగే దొరసాని తమకు "ఉసుళ్లు" అనే పురుగులను పెట్టి తినండి అనడాన్ని కూడా రాజవ్వ భరించలేకపోతుంది. "ఉసుల్లకు ఇనుపరెక్కలు రావాలె, పెత్త రీగలకు రెక్కలూసిపోవాలె" అని అనుకుంటంది. ఒక అయిదేండ్ల తర్వాత కాలం తిరగబడుతుంది. అన్నల భయానికి పల్లె నిడిసి, పట్నం బోయిన దొరలు, దొరసానులు, డ్రైక్లీనింగ్ షాపులు, బ్యూటీ పార్లర్‌లు పెట్టుకుంటారు. చాకలి రాజవ్వ, మంగలి అంజవ్వ కోడలు వారి షాపులకెళ్ళి దొరసానులతో సేవలు పొందుతారు. రాజవ్వ విజయగర్వంతో పొంగిపోతుంది.

